మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph:9440032006

రాజన్న సిరిసిల్ల | బుధవారం | 12.08.2026 | సంపుటి : 01 | సంచిక : 221 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | WEDNESDAY | 12.08.2026 | Volume : 01 | Issue :221 | Pages : 12 | Cost : 2/-

## సగర్వంగా హర్ ఘర్ తిరంగా

- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ పోస్ట్




# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

● పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి ● మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు ● అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు 11 : హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో మిగతా2లో...



## విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

- 132కు చేరిన మృతుల సంఖ్య
- శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు
- సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం




## జేపీసీ పరిశీలనకు ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు

న్యూఢిల్లీ,ఆగస్టు 11 : వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి చర్చలు లేకుండానే పలు బిల్లు లపై మోడీ ప్రభుత్వం ఆమోద ముద్ర వేయించుకుంటుంది. సోమవారం లోక్ సభలో విదేశీ విరాళాల మిగతా2లో...



## రేవంత్ షెల్ కంపెనీల బాగోతం త్వరలోనే బండారం బయటపెడతాం

- సిఎం సోదరులంతా పెద్దపెద్ద కంపెనీ ఓనర్లు: కెటిఆర్



హైదరాబాద్,ఆగస్టు 11 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానులవుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు.సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని మిగతా2లో...



## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' పరిశోధన కేంద్రం

మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఎంఓయూ

హైదరాబాద్,ఆగస్టు 11 : గ్లోబల్ దిగ్గజ బయోటెక్నాలజీ సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి మిగతా2లో...

## నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

- కారిడార్ కింద బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాల్సిందే
- ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ సమీక్షలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్టు 11 : రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కావాల్సిందేనని, నిర్లక్ష్యాన్ని,పనుల్లో ఆలస్యాన్ని అస్సలు సహించేది లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.
సమీక్షలో ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి, పలువురు అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. అటు వైపు నిత్యం ప్రయాణించే వారికి ఏళ్ల తరబడి నరకప్రాయంగా మారిందని,అందుకోసమే 2026 దసరా నాటికి పూర్తి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చాం...మాట ప్రకారం చేసి తీరాల్సిందేనని మిగతా2లో...

## 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత



- ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు
- 1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్దిదారుడికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం
- 2025 జనవరి 26 నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు
- ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏర్పాట్లలో ఎక్కడా లోటు ఉండొద్దు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు 11 : పంద్రాగస్టు రోజు సంగారెడ్డి పట్టణంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనసమీకరణ, భద్రత, వేదిక తదితరాంశాలపై ఫోకస్ పెట్టింది. ఇదే అంశంపై మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు మిగతా2లో...

# ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

● యంగ్ ఇండియా స్కూల్స్ లక్ష్యం ● ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్టు 11 : తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నాయని సీఎం వెల్లడించారు. 'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా మిగతా2లో...




## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

● చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం ● యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి ● నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి ● ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు ● సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్ ● ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# విషాదాన్ని మిగిల్చిన కొలంబియా భూకంపం

**న్యూఢిల్లీ, 11:** కొలంబియాలో భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. సోమవారం పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో ఏర్పడిన భూకంపం ధాటికి మరణించిన వారి సంఖ్య 132కు చేరింది. మరో 570 మంది గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. భూకంప కేంద్రం చోకో ప్రాంతంలోని శాన్ జోసె డెల్ పాల్మార్ సమీపంలో ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. భూకంపం సుమారు 107 కిలోమీటర్ల లోతులో సంభవించింది. దీని ప్రకంపనలు కొలంబియాలోని కాలీ, పెరీరా, మానిజాలెస్, బొగోటా తదితర ప్రాంతాలతోపాటు పొరుగు దేశాల్లోనూ నమోదయ్యాయి. భూకంప ధాటికి అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలాయి. కాలీలోని ఓ ఆసుపత్రిలో పీడియాట్రిక్, నియోనేటల్ విభాగాలు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న పలువురిని రక్షణ సిబ్బంది వెలికితీశారు. ఆసుపత్రుల్లోని కొంతమంది రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలీలోనే 30 శాతం వరకు ఆసుపత్రి నిర్మాణం దెబ్బతిన్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. పెరీరా, కాలీ నగరాల్లో భవనాల కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మానిజాలెస్‌లోని చారిత్రక కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. పలు ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు కూడా దెబ్బతిన్నాయి. భూకంప తీవ్రత దృష్ట్యా కొలంబియా ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించింది. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు సైనిక బలగాలను రంగంలోకి దించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని సజీవంగా బయటకు తీసుకురావడమే తమ తొలి ప్రాధాన్యమని అధ్యక్షుడు అబెలార్డో డి లా ఎస్ప్రియెల్లా తెలిపారు. సైన్యం ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ సిబ్బంది, శిథిలాల్లో చిక్కుకున్న వారిని గుర్తించే పరికరాలు, శునక దళాలను రంగంలోకి దించింది. రిమోట్ ప్రాంతాల్లో రహదారులు, సమాచార వ్యవస్థలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పెరీరా, మానిజాలెస్, ఆర్మేనియా, కార్టాగో, బ్యూనవెంచురా తదితర విమానాశ్రయాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల వైద్య, ప్రభుత్వ విమానాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. మరోవైపు కొలంబియాకు సాయం చేసేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. ఈక్వెడార్ 47 మంది రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పొందిన శునకాలు, ప్రత్యేక పరికరాలను పంపేందుకు సిద్ధమైంది.

# నిర్ణీత గడువులోగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో మంత్రి పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పూర్తి జవాబుదారిగా వ్యవహరిస్తుందనీ,ఏళ్ల తరబడి అవస్థ పడుతున్న ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సురక్షిత ప్రయాణం అందించేలా చేద్దామని,అందుకు అనుగుణంగా అధికారులు మనసుపెట్టాలని ప్రత్యేకంగా కోరారు. మ్యాన్ పవర్ పెంచి..మూడు షిఫ్టుల్లో పనులు చేయాలనీ,రాత్రి వేళల్లో 11 నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా పనులు జరగాలనీ మంత్రి ఆదేశించారు.కారిడార్ కింద 6.25కి.మీ బిటి రోడ్డు పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని తేల్చి చెప్పారు. ప్రతి పది రోజులకు ఒకసారి తాను స్వయంగా క్షేత్రస్థాయి పనుల పురోగతి సమీక్షిస్తానని.. అందుకు తగ్గట్టుగా రోజువారీ వర్క్ ప్రోగ్రెస్ అధికారులు సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ÷-రస్తుతం క్షేత్ర స్థాయిలో నడుస్తున్న పనులపై మంత్రి కూలంకషంగా చర్చించారు.. సైట్ లోని కచ్చితమైన వాస్తవ పరిస్థితులు చెప్పాలని మంత్రి అధికారులు,వర్క్ ఏజెన్సీని అడిగారు. ప్రస్తుతం ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ 60? మేర పనులు పూర్తయ్యాయని మరో 40శాతం పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు,వర్క్ ఏజెన్సీ ప్రతినిధులు వివరించారు.

ఇరువైపుల లాంచింగ్ గడ్డర్లతో పనుల్లో వేగం పెంచాలనీ మంత్రి సూచించారు. ఉప్పల్ వైపు నుండి జరుగుతున్న పనుల పురోగతిని మంత్రి ఆరా తీశారు..ఇప్పటికే ఒక స్లాబ్ పూర్తయిందని,రెండో స్లాబ్ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాత్రిపూట పనుల వల్ల,వర్షాల వల్ల నిర్మాణం పూర్తికి మరింత సమయం పట్టే అవకాశం ఉన్నదనీ నిర్మాణ సంస్థ సమీక్ష సందర్భంగా విజ్ఞప్తి చేసింది. 2026 అక్టోబర్ 31 నాటికి అందుబాటులోకి తెస్తామని ఇప్పటికే డెడ్ లైన్ పెట్టుకున్నాం..ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులు గురించి ఆలోచించాలని మంత్రి అన్నారు. వర్క్ ఏజెన్సీ విజ్ఞప్తి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నుల్లో మరింత వేగం పెంచాలని,మ్యాన్ పవర్ పెంచి మూడు షిఫ్టుల్లో పనిచేయాలని తెగేసి చెప్పారు. నెలకు ఆరు స్లాబుల చొప్పున పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థ మంత్రికి తెలిపింది. అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. 2026 సంవత్సరంలో ఎట్టి పరిస్థితుల్లో ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిందేనని ఆర్ అండ్ బి అధికారులు,వర్క్ ఏజెన్సీ ఆ దిశగా పనిచేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

**హైదరాబాద్,ఆగస్టు 11 :** భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో 22ఏ అంశంపై హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్- మలాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్ రిజిస్ట్రార్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిషేధిత ఆస్తుల(22ఏ) జాబితాకు సంబంధించి అపోహలను తొలగించేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఇందులో పొందుపరచాలని ఆదేశించారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి
- మరో ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

**సంగారెడ్డి,ఆగస్టు 11 :** సంగారెడ్డి జిల్లాలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో మొత్తం 9మంది దుర్మరణం చెందారు. ఈ రెండు వేర్వేరు ప్రమాదాలు జిల్లాలో జరగడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. జహీరాబాద్ మండలం సత్వార్ వద్ద ఆటోను ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలవగా.. మరో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరంతా కర్ణాటకలోని బీదర్ జిల్లా రాజగిరికి చెందిన వ్యవసాయ కూలీలుగా గుర్తించారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనే జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం వెంకటాపూర్ కూడలి సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై ఓ కారు రోడ్డు డివైడర్ పైనుంచి అవతల వైపు ఎగిరి పడింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. నాలుగు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

(మొదటి పేజీ తరువాయి)

రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.

## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' పరిశోధన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది. అంతకు ముందు శ్రీధర్ బాబుతో భేటీ అయిన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. సమావేశానంతరం యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, తెలంగాణా ప్రభుత్వ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జెనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశోధన కేంద్రంలో స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. యామ్జెన్ ఇటీవల 3 వేల మంది ఉద్యోగులతో అతి పెద్ద జిసిసిని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఔషధ రంగ దిగ్గజ కంపెనీలు తెలంగాణా పట్ల అపార విశ్వాసం కనబర్చడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌవరమని ఆయన అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం ఒక ముఖ్యమైన వేదికగా మారడం పట్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు. ఉద్యోగ అవకాశాల్లో ఇక్కడి యువతకు ప్రాధాన్యతనిచ్చి నియామకాలు జరపాలని యామ్జెన్ యాజమాన్యానికి ఆయన సూచించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి చెందిన ఎకోసిస్టమ్ కారణంగా తెలంగాణ ప్రపంచ లైఫ్ సైన్సెస్ సంస్థలకు కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన అన్నారు. దాదాపు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, ఇన్‌ఫ్లమేషన్, శ్వాసకోశ వ్యాధులు, అరుదైన వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు వినూత్న చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. ఎంఓయు కార్యక్రమంలో పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్ పాల్గొన్నారు.

# జేపీసీ పరిశీలనకు ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

క్రమబద్ధీకరణ (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లు-2026పై విపక్షాలు పలు సందేహాలు లేవనెత్తిన పట్టించుకోకుండా హడవిడిగా ఆమోదించారు. దీంతో సదురు బిల్లుపై పలు రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఎఫ్‌సీఆర్ఏ బిల్లును వెనక్కి తీసుకోవాలని తమిళనాడు శాసనసభ మంగళవారం ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది. రాష్ట్రాలు, సంబంధిత వర్గాలతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలని సూచించింది. మిజోరంలో వివిధ క్రైస్తవ మత విభాగాలకు చెందిన వేలాది మంది ఐజ్వాల్‌లో ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. మిజోరం కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. ఈ విమర్శల నేపథ్యంలో ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై మోడీ సర్కార్ వెనక్కి తగ్గింది.విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లు-2026ను సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపనున్నట్లు సమాచారం. కాగా, ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లును 2026 మార్చి 25న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎఫ్‌సీఆర్ఏ నమోదు రద్దైన, స్వచ్ఛందంగా వదులుకున్న లేదా పునరుద్ధరణ పొందని సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల పర్యవేక్షణ, నిర్వహణ, వాటి భవిష్యత్ వినియోగానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం దీని లక్ష్యం. చట్టంలోని జరిమానా విధానంలో మార్పులు కూడా ఇందులో ప్రతిపాదించారు. ఎఫ్ఫ్‌సీఆర్ఏ నమోదు రద్దు అయినప్పుడు లేదా పునరుద్ధరణ జరగనప్పుడు చర్చిలు, స్వచ్ఛంద సంస్థల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం లేదా విక్రయించే పరిస్థితులు ఏర్పడతాయని నిరసనకారులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# సగర్వంగా హర్ ఘర్ తిరంగా

**న్యూఢిల్లీ,ఆగస్టు 11 :** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీమంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం త్వరలోనే బండారం బయటపెడతాం

(మొదటి పేజీ తరువాయి)

బయటపెడతామని హెచ్చరించారు.మంగళవారంతెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట్ సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయియీ కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు. శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా.? లేక సీఎం వత్తిడికి తలొగ్గరా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మూడెఎకరాలు కేటాయించడంపై కేసు నమోదైందని తెలిపారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అనుముల కొండల రెడ్డి టెస్రాక్ట్ సంస్థ కి చైర్మన్‌గా ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌నీ కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. 74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆర్ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా లేదా స్పష్టం చేయాలన్నారు. జలసౌదాలో జరిగే జీఆర్ఎంబీ అజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం చేయాల్సిన పని చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లతోనూ మంత్రి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంగారెడ్డి బహిరంగ సభను జయప్రదం చేసేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్నట్టు తెలిపారు.అదే రోజు ఏకకాలంలో అన్ని జిల్లాల్లో కార్డులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుంచి మొత్తం పది మంది లబ్దిదారులకు సీఎం స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని తెలిపారు. ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను ఆదేశించారు. స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల రాష్ట్రంలోని 3.42 కోట్ల మంది అర్హులైన లబ్దిదారులు ప్రయోజనం పొందనున్నారని చెప్పారు. ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ప్రతి అర్హుడికి ప్రతి నెలా ఆరు కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని తెలిపారు. సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఇందుకోసం సరఫరా చేస్తోందని చెప్పారు. స్మార్ట్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి ఆహార భద్రతను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మేమున్నాంఅండగా నిలుస్తాం 20 ఏళ్లుగా ఆపదలో ఉన్న తోటి మిత్రులకు ఆపన్నహస్తం



**ప్రజావాణి శాయంపేట :**మండలం లోనిపెద్దకొడపాక గ్రామంలోతోటి మిత్రులకు ఆపద వచ్చినప్పుడు 'మేమున్నాం' అంటూ అండగా నిలుస్తున్నారు పెద్దకొడపాక పాఠశాలలో 1996--97లో చదువుకున్న విద్యార్థులు. గత 20 ఏళ్లుగా తమతో చదువుకున్న మిత్రులు ఎవరైనా ఆపదలో ఉంటే తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు.ఇందులో భాగంగా తమ తోటి మిత్రురాలు ఏదుల శ్రీలత తండ్రి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆమె కుటుంబాన్ని మిత్రులంతా పరామర్శించారు. శ్రీలతను ఓదార్చి, కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. పాఠశాలలో కలిసి చదువుకున్న తమ మిత్రులందరికీ ఆపద సమయంలో అండగా నిలుస్తూ, ఒకరికి ఒకరం సహాయ సహకారాలు అందించుకుంటున్నామని తెలిపారు. మిత్రుల ఐక్యతను, సేవా భావాన్ని గ్రామస్తులుఅభినందించారు.

## మరిపెడ పోలీస్ స్టేషన్లో ప్రమాదం...

- సీలింగ్ పెచ్చులు ఊడిపడి ఏఎస్ఐ కి గాయాలు...






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 11(ప్రజా వాణి)** మహబూబాబాద్ జిల్లా,మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ప్రమాదం జరిగింది.శిథిలావస్థకు చేరిన భవనంలో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్సై శ్రీనివాసరావుపై సీలింగ్ పెచ్చులు ఊడిపడి గాయాలయ్యాయి.గాయపడిన ఆయన భుజానికి దెబ్బతగలడంతో వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

## ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

- గరిడేపల్లి లో మరుగుదొడ్డి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్



**గరిడేపల్లి ఆగస్టు 11 (ప్రజావాణి):** గ్రామాలలో ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య కోరారు మంగళవారశీ గరిడేపల్లిలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద మంజూరైన మరుగుదొడ్డి నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్డి నిర్మాణానికి స్వచ్ఛభారత మిషన్ కింద 12 వేల రూపాయల నిధులను అందిస్తున్న అన్నారు ప్రతి ఇంటిలో అర్హులైన వారు మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు గ్రామాలలో పరిశుభ్రత ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిగూగులోతు నాగేశ్వరరావు ఉప సర్పంచ్ మాతంగి సంజీవ వార్డు నెంబర్ కర్నెఅరుణ ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత మామిడి కాశయ్య కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న విప్పు ఆది శ్రీనివాస్...!

**//వేములవాడ// ఆగస్టు - 11 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ,: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి, పూర్ణకుంభంతో ఆహ్వానించారు. అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆది శ్రీనివాస్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు, సీనియర్ నాయకురాలు పాత సత్యలక్ష్మి, మాజీ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఏఎస్ఐ బిక్షపతి భౌతికకాయానికి నివాళులర్పించిన విప్ ఆది శ్రీనివాస్

- గుండెపోటుతో బిక్షపతి మృతి.. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి పరామర్శ



**ప్రజావాణి వేములవాడ టౌన్ 11 ఆగస్ట్ 2026** వేములవాడ అర్బన్ కాలనీకి చెందిన విశ్రాంత ఏఎస్ఐ సగ్గు బిక్షపతి ఆకస్మికంగా కన్నుమూసిన విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆయన నివాసానికి వెళ్ళి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సంతాపం తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో బిక్షపతి అంకితభావంతో పనిచేసి విశేష సేవలందించారని కొనియాడారు. ఈ కష్టసమయంలో భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.పోలీస్ శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన బిక్షపతి, సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. పదవీ విరమణ అనంతరం కుటుంబంతో గడుపుతున్న ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

బిక్షపతి మరణవార్త తెలుసుకున్న పలువురు పోలీస్ అధికారులు, విశ్రాంత సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

# కేసముద్రం కాంగ్రెస్‌లో 'సమన్వయ' శకం.. సీనియర్ల ఆశీస్సులతో సమ్మయ్య గౌడ్ సరికొత్త అడుగులు!

- పదవి రాగానే అహంకారం కాదు.. పెద్దల వద్దకు వెళ్లి వినయం చాటుకున్న నూతన అధ్యక్షుడు.
- గ్రూపు రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుపోయే వ్యూహం.
- మండలంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా యాక్షన్ ప్లాన్.







**కేసముద్రం, ఆగస్టు 11, ప్రజావాణి :**రాజకీయాల్లో పదవులు రాగానే కొందరిలో అహంకారం కనిపిస్తుంది.. కానీ కేసముద్రం మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన చిలువేరు సమ్మయ్య గౌడ్ మాత్రం అందుకు భిన్నంగా తన వినయాన్ని, సంస్కారాన్ని చాటుకున్నారు. పదవి దక్కిన వెంటనే సంబరాల్లో మునిగిపోకుండా.. మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ ప్రజాప్రతినిధుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి ఆశీస్సులు తీసుకోవడం స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. సమ్మయ్య గౌడ్ తీసుకున్న ఈ 'సమన్వయ' నిర్ణయం కేసముద్రం కాంగ్రెస్ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపింది.

సీనియర్ల ఇళ్లకు క్యూ.. శాలువాలతో ఘన సత్కారం.

మండలంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న సమ్మయ్య గౌడ్, మంగళవారం నియోజకవర్గ, మండల స్థాయి అగ్రనేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్మన్ రామా నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత వెంకన్నలను కలిసి సన్మానించారు. అలాగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు గూగులోతు దస్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకురాలు బండారు సుజాత దయాకర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ బండారు పద్మ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం సుహాసిని-దుర్గేష్ తదితరులను కలిసి శాలువాలతో సత్కరించి ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడిన మాటలు ఆయన రాజకీయ పరిణతిని తెలియజేస్తున్నాయి. "నాపై నమ్మకంతో పార్టీ అధిష్ఠానం ఇచ్చిన ఈ బాధ్యతను ఒక అధికారంగా భావించట్లేదు.. అదొక సేవగా చూస్తున్నాను. సీనియర్ నాయకుల అనుభవం, సూచనలే నాకు దిక్సూచి. గ్రూపుల రాజకీయాలకు తావులేకుండా ప్రతి ఒక్కరినీ కలుపుకుని, సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటాం" అని సమ్మయ్య గౌడ్ స్పష్టం చేశారు. కేసముద్రం మున్సిపాలిటీలోని ప్రతి వార్డులోనూ, మండలంలోని ప్రతి గ్రామంలోనూ పార్టీ జెండాను రెపరెపలాడించడమే తన ఏకైక లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు.సమ్మయ్య గౌడ్ చూపిన వినయపూర్వక వైఖరికి సీనియర్ నాయకులు సైతం ఫిదా అయ్యారు. యువతను, సీనియర్లను సమన్వయం చేయగల సమర్థత సమ్మయ్యకు ఉందని, మండలంలో పార్టీ విజయకేతనం ఎగురవేయడానికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు బహిరంగంగానే మద్దతు ప్రకటించారు. సమ్మయ్య గౌడ్ రాకతో కేసముద్రం కాంగ్రెస్‌లో కొత్త అధ్యాయం మొదలైందని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలమైన శక్తిగా ఎదగడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గాడితప్పిన దానవాయిపేట గ్రామ పంచాయతీ పాలన: పట్టించుకోని అధికారులు!

- రోడ్లపైనే చెత్త కుప్పలు.. తిరగని ట్రాక్టర్.. ఇష్టారాజ్యంగా సర్పంచ్ వైఖరి

**వెంకటాపురం (నూగూరు), ఆగస్టు 11 (ప్రజావాణి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని దానవాయిపేట గ్రామ పంచాయతీలో పాలన ముమ్మాటికీ గాడితప్పింది. గ్రామంలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం తీవ్రంగా విఫలమయ్యాయి. రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోతున్నా,పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేపట్టకపోవడంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కనీస వసతులు కరువు -- సర్పంచ్ ఇష్టారాజ్యం:



గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా మూలనపడటంతో వీధులన్నీ దుర్గంధభరితంగా మారాయి. చెత్త ఎత్తడానికి ప్రత్యేకంగా ట్రాక్టర్ ఉన్నప్పటికీ, దానిని సక్రమంగా ఉపయోగించకుండా మూలన పడేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, గ్రామాభివృద్ధిని మరియు ప్రజల ఆరోగ్య సమస్యలను పూర్తిగా పక్కనబెట్టారని దానవాయిపేట వాసులు మండిపడుతున్నారు.

వ్యాధుల భయంలో ప్రజలు -- ఉన్నతాధికారులు స్పందించాలి:

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో నిలిచిపోయిన చెత్త వల్ల దోమలు విస్తరించి, విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ నిధులను, వసతులను దుర్వినియోగం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ పాలకవర్గం మరియు అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, దానవాయిపేట గ్రామంలో పారిశుధ్య పనులను పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జాతీయ రహదారిపై చీకటి కూపం

- పసర చౌరస్తా ప్రమాదాలకు అడ్డా.
- ఫైడ్లైట్లు మొరాయించడంతో, రాత్రిపూట వాహనదారుల ప్రాణాలు గాలిలో.
- పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించాలి - గ్రామస్తుల ఆగ్రహం.





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-**గోవిందరావుపేట మండలం పసర చౌరస్తాలోని జాతీయ రహదారి 163 పై నెలలుగా వీధి దీపాలు పనిచేయడం లేదు. నాలుగు వైపులా రహదారులు కలిసే ఈ చౌరస్తా రాత్రి సమయంలో చీకటి కూపంగా, ప్రమాదాలకు అడ్డాగా మారింది.ఫైడ్లైట్లు వెలుగకపోవడంతో రోడ్డు మొత్తం చీకటిమయంగా ఉంటోంది. దీంతో రాత్రివేళ రహదారిపై గేదెలు పడుకోవడం సర్వసాధారణమైంది. వెలుతురు లేక గుర్తించలేక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే ఇక్కడ పలు ప్రమాదాలు జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు.

మంత్రులు, అధికారులు చూసినా చూడనట్లే...?

ఈ రహదారి వెంట అధికారులు, మంత్రులు రోజూ వెళ్తూనే ఉంటారు. వస్తూనే చూస్తున్నారు. కానీ వెలుగులు లేని రహదారిని మాత్రం పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదాలు జరిగిన తర్వాతనైనా స్పందించే నాథుడు కరువయ్యాడని వారు ఆవేదన చెందుతున్నారు.

పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించాలి

వెంటనే పసర గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి చౌరస్తాలోని ఫైడ్లైట్లను మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.రోజూ వేలాది లారీ వాహనాలు, స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించే ఈ జాతీయ రహదారిపై వెంటనే వెలుగులు నింపి, ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పసర గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# గండుగులపల్లి EMRS లో "ఎమ్మెల్యే విద్యాయాత్ర - మన ఎమ్మెల్యే మన బడి" ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**గండుగులపల్లి, ప్రజావాణి న్యూస్ ఆగష్టు 11:**గండుగులపల్లిలోని తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను (EMRS) అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ సందర్శించారు ఈ సందర్భంగా 'నేను సైతం చేయూత విద్యా అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విద్యాయాత్ర - మన ఎమ్మెల్యే మన బడి అనే నూతన కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు.పాఠశాలలో పోలీస్ మరియు అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాల అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలమని, డ్రగ్స్ రహిత అశ్వారావుపేట నిర్మాణానికి ప్రతీ విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం చీకటిమయం అవుతుందని హెచ్చరిస్తూ, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి లక్ష్యాలు, చదువు,క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు వ్యాసరచన, చిత్రలేఖన



పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని, విద్యా ప్రమాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే తరగతి గదులు, హాస్టల్, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నిరంతరం నాణ్యమైన విద్య, సౌకర్యాలు అందేలా చూడాలని అధికారులకు, ఉపాధ్యాయులకు ఆదేశించారు.అనంతరం విద్యార్థులతో కలిసి ఆత్మీయంగా టిఫిన్ చేస్తూ వారి సమస్యలు,



చదువు విశేషాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇదప్పు,దమ్మపేట మండలం ట్రైనింగ్ కలెక్టరు యం మురళి ,ఎంపీడీఓ రవీంద్ర రెడ్డి ,ఎంఈఓ జగపతి రావు,సిఐ నాగరాజు, యస్.ఐ రాజేష్,మాజీ సర్పంచ్ మడకం రాజేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాక రమేష్,స్థానిక పి.హెచ్ డాక్టర్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలివాగు నీటిని విడుదల చేయాలి, పంటలను ఆదుకోవాలి, రైతులను కాపాడుకోవాలి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

**ప్రజావాణి శాయంపేట** మండలం, జోగంపల్లి గ్రామంలోని చలివాగు ప్రాజెక్ట్ మరియు పంపుహౌస్ లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచలివాగు ప్రాజెక్ట్ తూములు లేపి నీళ్లు వదిలి, ఆయకట్టు ప్రాంత పంట పొలాలకు నీళ్లు ఇయ్యాలని చెప్పి, దాదాపుగా మేము 15, 20 రోజుల నుంచిఅడుగుతున్న ఈ ప్రభుత్వానికి చలనం లేదు. చీమ కుట్టినట్టు కూడా అయితలేదు. ఇక్కడి నుంచి మోటార్ల వేసి పైకి నీళ్లు తీసుకుపోతున్నారు, మా పంట పొలాలకు నీళ్ల ఇస్తలేరు కాబట్టి మా రైతులందరూ కూడా ఈరోజు తీవ్రమైనట్టువంటి మనోవేదనలో ఉన్నారు.రైతన్నలు నార్లు పోసి 45 రోజులు అయ్యింది, నార్లు పెరిగి ఉన్నాయి.నీళ్లు ఇస్తే నాటేసుకోవాలి. కానీ ఈ ప్రభుత్వం నీళ్లు ఇవ్వకుండా కాలయపన చేస్తున్నారని మండిపడ్డారు చివరిగా ప్రభుత్వానికి హెచ్చరిక చేయడం కొరకు రోడ్డుపై రాస్తారోకో చేశాం.ఇది ఇంతటితో ఆగదు. తక్షణమే గనక స్థానిక శాసన సభ్యుడు 24 గంటల లోపు నీళ్లు గనక వదలకపోతే, ఎమ్మెల్యే గ్రామాలకు వస్తే నిలదీస్తాం, ఎక్కడికక్కడ నడవకుండా చేస్తాం అని రైతులు హెచ్చరిక చేస్తున్నారు కాబట్టి, వాళ్ళ డిమాండ్ ప్రకారం తక్షణమే నీళ్లు ఇయ్యాలి, పంట పొలాలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే,ఖచ్చితంగా 9 పంపులను ఆన్ చేయాలి,9 పంపులు



నడిపియ్యాలి,పంట పొలాలకు నీళ్లు ఇయ్యాలి,అందరికీ నీళ్లు ఇయ్యాలి అని కోరుకుంటున్నాం.మేము రైతులం మా పంట పొలాలు పండాలే,పక్కోలది కూడా పండాలని కోరుకుంట్టాం.కానీ ప్రస్తుతం 5 లేదా 6 పంపులు మాత్రమే నడుస్తున్నాయి, ఎందుకు అంటే రిపేర్ అని ఒకసారి, ఎలక్ట్రిసిటీ ప్రాబ్లం అని కారణాలు చెప్తున్నారు.9 పంపులు నడిస్తే నెలకు 6 టీఎంసిల నీళ్లు పంపింగ్ అవుతాయి అంటే 6 నెలలకు 36 టీఎంసిలు నీళ్ళు పంపింగు జరిగితే గనక ఎక్కడ కూడా పంట పొలం ఎండదు, తాగునీటి సమస్య రాదు.కాబట్టి ఇవన్నీ కూడా చేయాలని చెప్పి ఈ



సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.చేయకపోతే ఇయ్యాల ఈ ఒక్క రాస్తారోకో తో ఆగదు. ఈ కార్యక్రమం రేపు ఉంటది, ఎల్లుండి ఉంటది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం దిగి వచ్చే వరకు మా కార్యక్రమం ఉంటది. రైతులను ఏడిపించిన పాలకులు కాలగర్భంలో కలిసిపోయారు. రైతు ఏడిచిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ముందు పడదు. ఇప్పటికే రైతులు ఏడుస్తున్నారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు, రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని ఏద్దేవా చేశారు అని చెప్పి రైతులు గగ్గోలు పెడుతున్నారు. సరియైనటువంటి విధానాలు అవలంబించి, పంపులు ఆన్ చేయాలి అని డిమాండ్ చేశారు.

# హిందువుల ఐక్యతతోనే ధర్మ రక్షణ సాధ్యం

- వికాస తరంగిణి బాధ్యులు జవ్వాజి శ్రీనివాస్ గౌడ్

**రాయికల్! ఆగస్టు 11(ప్రజావాణి)** శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో శ్రీరామ హృదయ కలశ యాత్ర ఘనంగా నిర్వహించారు.దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, లోకకల్యాణం, ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణ జరగాలని, విద్రోహుల, తీవ్రవాదుల బారి నుండి దేశం సంరక్షించబడాలని, భక్తుల కోరికలు నెరవేరాలనే సత్సంకల్పంతో ఈ పాదయాత్ర చేపట్టారు.వికాస తరంగిణి ఆధ్వర్యంలో భగవద్గీత ధర్మ ప్రచారకులు జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో గ్రామ పంచాయతీ నుండి శ్రీ హనుమాన్ దేవాలయం వరకు "జై శ్రీరామ్" నినాదాలతో భక్తులు పాదయాత్ర చేశారు.ఆలయ అర్చకులు చెరుకు మధు శర్మ, వికాస తరంగిణి బాధ్యులు చిలుకమర్రి శ్యామసుందరాచారి, వేల్పుల స్వామి యాదవ్, గన్నవరం గంగాధర్ లు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి



చిత్రపటాన్ని సర్పంచ్ డిండిగాల గంగు రామస్వామిగౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నీలి మహేందర్, ఉపసర్పంచ్ దంపల నర్సారెడ్డి లకు అందజేశారు.ఈ సందర్భంగా జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "హిందువులు కులాల పేరుతో, రాజకీయాల పేరుతో విడిపోవడం వల్లనే దేవాలయాలపై, సనాతన ధర్మంపై విద్రోహులు దాడులు చేస్తున్నారు.'లోకా సమస్తా సుఖినోభవంతు' అనే గొప్ప భావన కేవలం సనాతన ధర్మంలోనే ఉంది. హిందువుల ఐక్యతతోనే దేవాలయాలను,ధర్మాన్ని కాపాడుకోగలం. ఇకనైనా అందరం ఐక్యంగా ఉందాం అని పిలుపునిచ్చారు.ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ్ కొంగరి సాయికృష్ణ మాట్లాడుతూ శ్రీరాముడిని



ఆదర్శంగా తీసుకుని నిత్యజీవితంలో ఆచరించాలని కోరారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు, తీర్థప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో కవి కనికరపు స్వామి, జవ్వాజి రాములు, మోతె ప్రదీప్ తో పాటు 200 మంది భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి మండలం పై బిజెపి ఫోకస్..

- నాయకులు కార్యకర్తలతో నిరంతరం సమాలోచనలు
- బలోపేతానికి అవసరమైన వ్యూహాల రూపకల్పన
- అభివృద్ధి, చేరికలపై హుస్సేన్ నాయక్ దృష్టి..

**ప్రజావాణి,ఇనుగుర్తి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు శరవేగంగా కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లో బిజెపి పలోపేతం కోసం రాష్ట్ర నేత, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు మండల కేంద్రం ఇనుగుర్తి తో పాటు మండలంలోని 13 గ్రామాలపై దృష్టి సారించారు. వివిధ గ్రామాల నాయకులతో ఎప్పటికప్పుడు సమాలోచనలు చేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు బూతు అధ్యక్షుల సమావేశం తో పాటు మండల స్థాయిలో పార్టీపై నాయకులు క్రియాశీల కార్యకర్తలతో విస్తృతంగా చర్చలు జరుపుతూ అందుకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మభ్యపెడుతున్న తీరును బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు రూపొందించుకొని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తున్నారు. అదే సమయంలో ప్రధాని మోదీ



ఆధ్వర్యంలో కేంద్రంలో,ఇతర రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అందిస్తున్న అవినీతి రహిత పాలన పైరవీ రహిత సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో వివరిస్తూ బిజెపిలోకి చేరికలను ప్రోత్సహిస్తూ ఆహ్వానిస్తున్నారు.

సంక్షేమం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి..

మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా సంక్షేమం అభివృద్ధి పై హుస్సేన్ నాయక్ ప్రత్యేక దృష్టి సారించారు. అందుకే వివిధ బ్యాంకులు సంస్థల నుంచి సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రజలకు ఉపయోగపడే ఉపకారణాలను అందించేందుకు తగిన ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల మండలంలోని అన్ని గ్రామాలు తండాలలో ఇప్పటికే పలువురికి స్ప్రేయర్ పంపులు అందజేశారు.ఇంకా రైతులకు అందించే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. ఉన్నత విద్యావంతులకు ల్యాప్ టాప్ లు సైతం ఉచితంగా ఇచ్చారు.ఇంకా చాలామందికి అందించే దిశగా అడుగులు వేస్తున్నారు. మహిళలకు కుట్టు మిషన్లు అందించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రజారోగ్యం కోసం మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నారు.మండల కేంద్రం ఇనుగుర్తి లోని చారిత్రక శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో సిఎస్ఆర్ నిధుల ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.ఈ మేరకు నాయకులు ఆలయ అభివృద్ధి కమిటీతో సుమాలోచనలు సైతం చేశారు.

క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్న జిల్లా నేత..

ఇనుగుర్తి మండలం లో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం హుస్సేన్ నాయక్ సలహాలను సూచనలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అమలు చేయడం నిర్వహించేందుకు ఇనుగుర్తి మండలం మీత్య తండాకు చెందిన బిజెపి జిల్లా యువ నేత గుగులోతు నవీన్ నాయక్ కీలక పాత్ర పోషిస్తున్నారు.పార్టీ బలోపేతానికి జై జై గ్రామంలో ఏ విధమైన వ్యూహాలతో ముందుకు పోవాలో ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రకటిస్తూ హుస్సేన్ నాయక్ కు సమాచారాన్ని అందిస్తూ బిజెపి గ్రామస్థాయిలో అభివృద్ధికి నవీన్ నాయక్ విశేష కృషి చేస్తున్నారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల నాటికి మండలంలో బిజెపి బలంగా ఎదిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# ప్రతి కుటుంబం ఒక మొక్క నాటాలి

- పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా వన మహోత్సవం
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ కుమార్ రెడ్డి

**ఆర్మూర్ టౌన్ ఆగస్టు 11( మన సమగ్ర ప్రజావాణి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువు సమీపంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సురేఖ అక్క ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో వన మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనాలని, ఆర్మూర్ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం తమ కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటి పచ్చదనాన్ని



పెంపొందించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 16 కోట్ల మొక్కలు నాటేలా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోందని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని రక్షించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ ద్వారా గుర్తించి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్మూర్ పట్టణంలో ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణలో కనీసం ఒక మొక్కను నాటేలా మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని వినయ్ కుమార్ రెడ్డి కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ గోనె లహరి రఘు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ముఖ్య నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజావాణి వేములవాడ టౌన్ 11 ఆగస్ట్ 2026** అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ముందుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ నిర్వాహకులు మహంకాళి శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.వారి వెంట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు, సీనియర్ నాయకురాలు పాత సత్యలక్ష్మి, మాజీ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ ఉన్నారు.

# ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

- వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు బీజేపీ నేతల డిమాండ్

**ప్రజావాణి వేములవాడ టౌన్ 11 ఆగస్ట్ 2026**భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించు కుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని వేములవాడ




పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ.. భారత ప్రధానమంత్రిని ఉద్దేశించి 'మీ ప్రధానమంత్రి' అని వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ అంశంపై అసెంబ్లీలో తమ పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో స్పీకర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.అలాగే కేంద్ర మంత్రి హోదాలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు వేములవాడ ప్రాంత అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చారని శ్రీధర్ పేర్కొన్నారు. ఇటీవల రూ.25 కోట్లతో చేపట్టనున్న హనుమాజీపేట--సిడికొండ రహదారి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే ఉపసంహరించుకుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు ఇప్పటికైనా జ్ఞానోదయం కలగాలని వారు అన్నారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని అసెంబ్లీ వేదికగా ప్రస్తావించి తగిన చర్యలు తీసుకునేలా పోరాడతామని స్పష్టం చేశారు.

# బోనాల పండుగ సందర్భంగా ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 11(మన సమగ్ర ప్రజావాణి):-**నల్లగండ్ల గ్రామంలో బాలరాజ్ ముదిరాజ్ నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్లపు సురేందర్,రాజు నాయక్ పాల్గొన్నారు.అలాగే నల్లగండ్ల గ్రామానికి చెందిన రాజు,కిషోర్,సాయి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని,ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్నారు.అదేవిధంగా నల్లగండ్ల గ్రామానికి చెందిన యువత చింటూ,శ్రీనాథ్,విలాస్,పండు,వంశీ, మనయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అమ్మవారి ఆశీస్సులతో నల్లగండ్ల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఆనందంగా ఉండాలి.

# మిషన్ భగీరథ కార్మికులకు 5 నెలలుగా జీతాలు చెల్లించకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్న GVPR కంపెనీపై చర్యలు తీసుకోవాలి

**గరిడేపల్లి ఆగస్టు 11 (ప్రజావాణి)**మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు గత 5 నెలలుగా జీతాలు చెల్లించకుండా GVPR కంపెనీ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. నెలల తరబడి జీతాలు అందకపోయినా కార్మికులతో మాత్రం నిరంతరం విధులు



నిర్వహిస్తూ వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.జీతాలు ఎప్పుడు చెల్లిస్తారని కార్మికులు ప్రశ్నిస్తే, "మేము ఇచ్చినప్పుడే జీతాలు తీసుకోవాలి.. లేకపోతే డ్యూటీ నుంచి తొలగిస్తాం" అంటూ కంపెనీ ప్రతినిధులు బెదిరింపులకు పాల్పడుతున్నారని కార్మికులు ఆరోపించారు. దీంతో తమ కుటుంబాలను పోషించుకోవడం కూడా తీవ్ర ఇబ్బందిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.జీతాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ డిపార్ట్మెంట్ అధికారులు, కంపెనీ అధికారులకు అనేకసార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించకుండా, కనీసం సమాధానం కూడా ఇవ్వడం లేదని కార్మికులు తెలిపారు.దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన మిషన్ భగీరథ కార్మికులు ఈరోజు అవంతిపురం మిషన్ భగీరథ కార్యాలయానికి వెళ్లి ధర్నా నిర్వహించారు. తమకు రావాల్సిన 5 నెలల పెండింగ్ జీతాలను వెంటన

# మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి



- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రామంతాపూర్ డివిజన్‌పై జోనల్ కమిషనర్ రాధిక గుప్తతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి రామంతాపూర్ డివిజన్‌లో ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులు ప్రారంభం కాకుండా పెండింగ్‌లో ఉండటంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తను కలిసి రామంతాపూర్ డివిజన్‌లో మంజూరైన పనుల వివరాలను ఎమ్మెల్యే చర్చించారు నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.మంజూరైన పనులను ఇకపై ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన నూతన అభివృద్ధి పనులకు కూడా అవసరమైన నిధులు కేటాయించాలని జోనల్ కమిషనర్‌ను కోరారు రామంతాపూర్ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులు తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని బండారి లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ మెకానిక్ సోదరులకు అండగా ఉంటా

● మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 11:పెద్దపల్లి పట్టణంలోని బైక్ మెకానిక్ సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటానని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో టూ వీలర్ మెకానిక్‌లకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ.. బైక్ మెకానిక్‌ల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఎలాంటి ఆపద వచ్చినా వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారంతో బైక్ మెకానిక్ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.గత 25 సంవత్సరాలుగా బైక్ మెకానిక్ సంఘం అధ్యక్షుడిగా తనను అభిమానిస్తూ, ఆదరిస్తున్న మెకానిక్ సోదరులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బైక్ మెకానిక్ సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్ సంఘం ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థి ఎంపిక




ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 11ఈ నెల 4వ తేదీన సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ముబస్సిర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ నెల 12వ తేదీన సికింద్రాబాద్‌లోని జీఎస్ఎం టేబుల్ టెన్నిస్ అకాడమీలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ముబస్సిర్ పాల్గొననున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ముబస్సిర్‌ను పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీమ్ ఖాన్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

# చిన్నారుల చిరునవ్వుల కోసం రూ.40 వేలతో పాఠశాలకు అందమైన వాల్ పెయింటింగ్

● గుండారం ప్రాథమిక పాఠశాలకు ఆకర్షణీయ రూపం.. దాతలకు అభినందనలు




బెజ్జంకి, ఆగస్టు11(ప్రజావాణి) వయస్సులో చిన్నవారైనప్పటికీ చిన్నారుల కోసం ఎంతో ఇష్టంతో ముందుకొచ్చి సుమారుగా రూ.40 వేల వ్యయంతో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పాఠశాల గోడలకు అందమైన వాల్ పెయింటింగ్ వేయించి చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు.ఈ వాల్ పెయింటింగ్‌కు వాసంపెల్లి రాజిరెడ్డి, వడ్లకొండ నరేష్, సంబు శ్రీనివాస్, రాపర్తి రాజు, పెద్ది నరేష్, వాసంపల్లి అనిల్ రెడ్డి, గుంటి శ్రీనివాస్ ఆర్థిక సహకారం అందించారు."చిన్నారుల చిరునవ్వుల కోసం మా వంతుగా చిన్న సహకారం అందించాం" అని వారు తెలిపారు. పాఠశాలను అందంగా తీర్చిదిద్దేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ గ్రామస్తులు, పాఠశాల వర్గాలు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు సాతూరి వెంకన్న మాదిగకు ఘన సన్మానం.



ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సాతూరి వెంకన్న మాదిగను మంగళవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తూముల రాజ్ కుమార్ ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండలాల ఇంచార్జ్ పెండ్యాల ఆనంద్ పాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాతూరి వెంకన్న మాదిగ జాతీయ స్థాయిలో బాధ్యతలు చేపట్టడం మాదిగ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు.ఎమ్మార్పీఎస్ బలోపేతానికి ఆయన కృషి మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పై కలెక్టర్ తో చర్చించిన ఎమ్ ఎల్ ఏ

● ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) ఇందిరమ్మ ఇళ్లపై కలెక్టర్‌తో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం నాడు చర్చించారు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు తదితర అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ని కలిశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల మంజూరు ప్రక్రియ, పెండింగ్‌లో ఉన్న అంశాలపై కలెక్టర్ తో ఎమ్మెల్యే చర్చించారు.అనంతరం సచివాలయంలో సంబంధిత అధికారులతో కూడా ఇందిరమ్మ ఇళ్ల అంశంపై చర్చించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే రద్దు చేయాలి

● జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన
● బెజ్జంకి అఖిలపక్ష నాయకులు



బెజ్జంకి, ఆగస్టు 11 (ప్రజావాణి)బెజ్జంకి మండలం గుగ్గిల్ల, పోతారం గ్రామాల శివార్లలో ఏర్పాటు చేసిన రెండు ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే రద్దు చేయాలని బెజ్జంకి అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ.. ఇథనాల్ ఫ్యాక్టరీల నుంచి తీవ్రమైన దుర్వాసనలు వెలువడుతున్నాయని, వ్యర్థాలను సాగునీటి కాలువల్లోకి వదులుతున్నారని ఆరోపించారు. దుర్వాసన కారణంగా పరిసరాల్లోని సుమారు 15 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు దుర్వాసన భరించలేక బయట నిలబడలేని పరిస్థితి నెలకొందన్నారు.ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసినప్పటి నుంచి స్థానిక ప్రజలు అనేకసార్లు నిరసనలు తెలిపినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఫ్యాక్టరీల్లో ఉత్పత్తి ప్రారంభం కావడంతో దుర్వాసన మరింత తీవ్రంగా మారిందని, దీనివల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే సమస్య పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని వందలాది మందితో ముట్టడించామని, బెజ్జంకి మండల బంద్‌ను కూడా విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో అఖిలపక్షం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా గుగ్గిల్ల, పోతారం గ్రామాల శివార్ల లోని రెండు ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే రద్దు చేసి, ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, డీఎస్పీ తదితర పార్టీల అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# దేశంలో బీజేపీని గద్దె దింపే వరకు సిపిఐ పోరు

■ ఢిల్లీ విద్యార్థుల పోరాట స్పూర్తితో ఉద్యమించాలి
■ సిపిఐ జాతీయ కా ర్యదర్శి,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి.
■ హనుమకొండలో సిపిఐ ప్రదర్శన, పాదయాత్ర ముగింపు.



ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-దేశంలోని ప్రజా వ్యతిరేక బీజేపీ పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించేందుకే సిపిఐ పోరాటం కొనసాగిస్తున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.స్థానిక వెయ్యి స్థంబాల దేవాలయం నుండి ఈ ప్రదర్శన హనుమకొండ చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ వరకు కొనసాగింది. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు దేశంలో మార్పు కోసం ఆగష్టు 6న జిల్లాలో ప్రారంభమైన పాదయాత్ర వారం రోజులుగా జిల్లాలో కొనసాగిన మంగళవారం ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఐ ప్రచార జాత పాదయాత్ర నిర్వహిస్తుందని,బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలే దాని పతనానికి దారి తీస్తాయని అన్నారు. దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం సాగిస్తోందని అన్నారు. బీజేపీ 12 ఏళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగకరమైన ఒక మంచి పని చేయలేక పోయిందని,ధరలను అరికట్టడంలో,ఉద్యోగాల కల్పనలో విఫలమైందని అన్నారు. మహిళా రిజర్వేషన్ విషయంలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినా దానికి నియోజకవర్గాల పునర్విభజన బిల్లును జోడించి ఆమోదిం పజేసుకోవడానికి కుట్ర పన్నారని అన్నారు.దేశ వ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలు అనేక మార్లు లీక్ అయి లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని, చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందని అన్నారు.బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్పూర్తిని క్రమబద్ధంగా దెబ్బతీస్తుందని అన్నారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని,సాధారణ పౌరులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని,రైతాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యము చేసి కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వడంలో విఫలమయ్యారని,రైతు సంక్షేమాన్ని దెబ్బతీశారని, ఉపాధి హామీని నిర్వీర్యం చేశారని అన్నారు.సహజ వనరులను కార్పొరేట్ మిత్రులు అదానీ,అంబానీ లకు కట్టబెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ దేశంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని,విద్య,ఆరోగ్యం ప్రజలకు అందుబాటులోకి తేవాలని,పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని,ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని,మహిళా రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలని, కార్మికుల హక్కులను పరిరక్షిస్తూ కొత్తగా తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఢిల్లీ విద్యార్థుల పోరాట స్పూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై,మహిళలపై అకృత్యాలు,దాడులు పెరిగాయని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంకై ఆగస్టు 6 నుండి దేశవ్యాప్తంగా సిపిఐ పాదయాత్రలు వివిధ జిల్లాలు,గ్రామీణ ప్రాంతాలు,పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై సెప్టెంబర్ 1వ తేదీన ఢిల్లీలో దేశంలో మార్పు కోసం మహా ర్యాలీతో ముగుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి,సీనియర్ రాష్ట్ర నాయకులు టి.వెంకట్రాములు,రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్,ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, ఎన్ఎ స్టాలిన్,కర్రె లక్ష్మణ్,మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం,బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, ఏదునూరి వెంకట్రాజం,వేల్పుల సారంగపాణి, నేదునూరి రాజమౌళి,నకీర్త ఓదెలు,యేషబోయిన శ్రీనివాస్,మాలోతు శంకర్,మెట్టుశ్యామ్ సుందర్ రెడ్డి,శనిగరపు రాజ్ కుమార్,కొట్టె వెంకటేష్,ఉట్కూరి ప్రవీణ్, రాసమల్ల దీనా,గుంటి రాజేందర్,రమేష్,డి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయండి

■ ఉపాధ్యాయులు బాలబా లికల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
■ ప్రైమరీ విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి సారించండి.
■ జిపిఎస్ పాఠశాలల్లో చ దివే బాలబాలికలు కాంపిటేటివ్ పరీక్షలు రాసేలా సన్నద్ధం చేయండి.
■ ఐటీడీఏ పీవో బి.రాహుల్








భద్రాచలం/మన ప్రజావాణి (11 ఆగస్టు 26): గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, జిపిఎస్ పాఠశాలల్లో చదివే గిరిజన బాల బాలికలు తల్లిదండ్రుల తర్వాత గురువులనే తల్లిదండ్రులుగా భావిస్తారని, అటువంటి పిల్లలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా జిపిఎస్ పాఠశాలల్లో విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తును బాగుపడేలా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం రోజు భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో జిపిఎస్, ఏపిఎస్, ఏహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉద్దీపకం వర్క్ బుక్ – 3, నిర్వహణపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు ఇస్తూ గిరిజన సంక్షేమ జిపిఎస్, ఆశ్రమ పాఠశాలలో చదివే గిరిజన బాల బాలికల విద్యాభ్యాసం పటిష్టం చేయడానికి గత సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ ఒకటి, రెండు ప్రవేశ పెట్టడం వలన విద్యాభ్యాసం కాస్త మెరుగుపడిందని, పిల్లలలో ఇంకా ప్రతిభా పాటవాలు మెరుగుపడటానికి ఉద్దీపకం వర్క్ బుక్ 3 లో పిల్లల చదువు, నైపుణ్యాలు మెరుగుపడేలా అలాగే కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమయ్యేలా ఉద్దీపకం రూపొందించడం జరిగిందని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ ఒకటి, రెండులలో పిల్లల బేసిక్ పిల్లల చదువు నాణ్యత పెరగడానికి అలాగే గణితంకు సంబంధించిన గుణకారాలు, బాగాహారాలు, చతుర్వేదికలు మరియు ఇతర అంశాలు, పదాలను సులభంగా నేర్చుకోవడానికి రూపొందించి ప్రవేశపెట్టడం వలన పిల్లల యొక్క చదువు చాలా వరకు మెరుగుపడిందని అన్నారు.ఇప్పుడు ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్ బుక్ మూడు ఒకటి, రెండు తరగతులకు అలాగే మూడో తరగతి నుండి ఐదవ తరగతి పిల్లలకు ఇంగ్లీషు, గణితం, తెలుగు బుక్కులలో వినూత్నంగా జనరల్ నాలెడ్జి సంబంధించిన అంశాలు చేర్చడం జరిగిందని అన్నారు. మన జిల్లాకే చెందిన మహనీయుల జీవిత చరిత్ర శకినం రామచంద్రయ్య, వనజీవి రామయ్య కు సంబంధించిన వ్యాసాలు అలాగే మంచి చెడ్డలు తెలుసుకొని నేర్చుకోవడం, టెక్నికల్ కు సంబంధించిన కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్, రోబోటిక్స్, ఇండియాకు సంబంధించిన కల్చర్, రైతుల పంటలు పండించే విధానం, అధికారుల యొక్క పేర్లు పిల్లలకు తెలిసే విధంగా చాప్టర్ తో పాటు ఓఎంఆర్ సీట్ పెట్టడం జరిగిందని ఉపాధ్యాయులు బోధించేటప్పుడు పిల్లలకు సులభంగా అర్థమయ్యే లా వారికి బోధించు కుంటూనే ఓఎంఆర్ షీట్ పిల్లలు స్వతహాగా రాయాలని అన్నారు. అదేవిధంగా పిల్లల యొక్క నైపుణ్యాలు వారి యొక్క ప్రతిభను పరీక్షించడానికి పరీక్షలు నిర్వహించినప్పుడు పిల్లలు ఎవరికి వారే సొంతంగా రాసేలా ఉపాధ్యాయులు చూడాలని పిల్లలకు మాత్రం పరీక్షలు రాసే సమయంలో ఉపాధ్యాయులు సహకరించవద్దని అన్నారు. గురువులు చెప్పిన మాట పిల్లలు తప్పనిసరిగా విని ఆచరణలో పెడతారని అందుకు ఎస్టిటి ఉపాధ్యాయులు గిరిజన చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించి పిల్లలందరూ గురుకులం కాంపిటేటివ్ పరీక్షలలో ఉత్సాహంగా పాల్గొని సీట్లు సంపాదించే విధంగా నైపుణ్యాలను మేధాశక్తిని పెంపొందించేలా విద్యాబుద్ధులు నేర్పించాలని అన్నారు.ఏటీడీవోల పరిధిలో జిపిఎస్ పాఠశాలల్లో బాలబాలికల విద్యాభ్యాసం మెరుగుపరిచేలా చక్కటి బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను ప్రతి నెల ఇద్దరి చొప్పున సెలెక్ట్ చేసి ప్రత్యేకంగా ఘనంగా సన్మానిస్తామని ఆయన అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ 3 పై చక్కటి గేయంరచించిన మణుగూరు మండలం ఇప్పల సింగారం గ్రామంలోని జిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు రాఘవేంద్రను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఫిరంగి, భద్రాచలం డిడి ట్రైబల్ వెల్ఫేర్ చందన, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంఓ రమేష్, ఏటీడీవోలు చంద్రమోహన్,రాధమ్మ, జిసిడివో అలివేలు మంగతాయారు, ఉపాధ్యాయులు, పీఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు కాలనీ పార్క్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తాను

● ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) హైకోర్టు కాలనీ లోనీ ఓపెన్ స్పేస్ లో పార్కు ఓపెన్ జిమ్ ని ఏర్పాటు చేయిస్తా

శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి

బీరప్ప గడ్డ డివిజన్లోని హైకోర్టు కాలనీలోని ఓపెన్ స్పేస్ లో పార్క్ ని మరియు ఓపెన్ జిమ్ ప్లే ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ హైకోర్టు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ రాధిక గుప్తాని వారి కార్యాలయంలో కలవడం జరిగింది.అనంతరం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషనర్ కి హైకోర్టు కాలనీలోని 4 వేల గజా లో ఎవీణూా వాళ్లు పెట్టిన నర్సరీ ని తొలగించి హైకోర్టు కాలనీ అసోసియేషన్ సభ్యులకు నూతన పార్క్ ని ప్లే ఎక్విప్మెంట్ ఓపెన్ జిమ్ ని ఏర్పాటు చేయాలని వారిని కోరడం జరిగింది. అదేవిధంగా హైకోర్టు కాలనీలోని బాగా దెబ్బతిన్న సిసి రోడ్లను స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ ని సెంట్రల్ మీడియ కు కలర్స్ వేయించాలని వారిని కోరడం జరిగింది. కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,హైకోర్టు కాలనీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాజ్, అసోసియేషన్ సభ్యులు గోపాల్ దాస్, సుధీర్ కుమార్, నరసింహారావు, వెంకటేశ్వర్లు, మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ ఫ్యూమ్ లు పాల్గొన్నారు.

# కేసముద్రంలోనే యువతకు ఉపాధి బాట.. డెలివరీ రంగంలో అవకాశాలు

- పార్ట్‌టైమ్.. ఫుల్‌టైమ్.. యువతకు అనుకూలంగా ఉద్యోగం.
- స్థానికంగానే పనిచేస్తూ ఆర్థికంగా ఎదిగే అవకాశం.




**కేసముద్రం, ఆగస్టు 11 ప్రజావాణి.** ఉపాధి కోసం పట్టణాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా.. స్వగ్రామంలోనే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఆన్‌లైన్ డెలివరీ రంగం అడుగులు వేస్తోంది. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలో నూతనంగా ఏర్పాటైన డెలివరీ సంస్థలో డెలివరీ ఏజెంట్లుగా పనిచేసేందుకు యువతకు అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ హెచ్‌ఆర్ ఎం. భాస్కర్ తెలిపారు. ఆన్‌లైన్ షాపింగ్ విస్తరిస్తున్న నేపథ్యంలో వస్తువులను వినియోగదారులకు సకాలంలో చేర్చే డెలివరీ సేవలకు డిమాండ్ పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంలో పనిచేసే వారికి పార్ట్‌టైమ్, ఫుల్‌టైమ్ విధానాల్లో పనిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. పని గంటలు, డెలివరీల సంఖ్య తదితర అంశాల ఆధారంగా ఆదాయం మారుతుందని, సంస్థలో పనిచేసే వారికి నెలకు సుమారు రూ. 25 వేల నుంచి రూ. 35 వేల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని వివరించారు. కళాశాల విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత తమ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు డెలివరీ ఉద్యోగాలు ఉపయోగపడతాయని భాస్కర్ తెలిపారు. రోజులో కొన్ని గంటలు పనిచేస్తూ మిగిలిన సమయాన్ని చదువుకు కేటాయించుకోవచ్చన్నారు. తద్వారా వ్యక్తిగత ఖర్చులు, విద్యా అవసరాలకు కొంతవరకు స్వయంగా సమకూర్చుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. డెలివరీ రంగంలో పనిచేయడం ద్వారా కస్టమర్లతో మాట్లాడటం, సమయపాలన, మ్యాప్ వినియోగం, మార్గాలపై అవగాహన, బాధ్యతగా వ్యవహరించడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు పెంపొందుతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో ఇతర ఉద్యోగాల్లోనూ ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్వగ్రామంలోనే ఉపాధి లభించడం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లి వసతి, ప్రయాణ ఖర్చులు భరించాల్సిన అవసరం కొంతవరకు తగ్గుతుందని తెలిపారు. అయితే డెలివరీ పనిలో వాహన నిర్వహణ, ఇంధన వ్యయం, వాతావరణ పరిస్థితులు, పని ఒత్తిడి వంటి అంశాలను కూడా యువత ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్ట్‌టైమ్ లేదా ఫుల్‌టైమ్ విధానంలో పనిచేసి ఆర్థికంగా నిలదొక్కుకునే దిశగా ముందుకు సాగవచ్చని భాస్కర్ తెలిపారు. చదువు, ఉద్యోగ లక్ష్యాలను కొనసాగిస్తూనే అదనపు ఆదాయ మార్గంగా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చన్నారు. డెలివరీ ఏజెంట్‌గా చేరాలనుకునే వారికి సొంత బైక్, స్మార్ట్‌ఫోన్ ఉండటం తప్పనిసరి అనితెలిపారు. ఆసక్తి ఉన్నవారు 9398991458, 9581419126 నంబర్లలో సంప్రదించవచ్చని, నేరుగా కలవాలనుకునేవారు కేసముద్రం స్టేషన్ సమీపంలోని అమీనాపురంలో సంస్థ మేనేజర్ రాజేందర్‌ను సంప్రదించాలని సూచించారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం
- ఎల్కతుర్తి మండల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** వర్కింగ్ జర్నలిస్ట్ అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎల్కతుర్తి మండల కేంద్రం లో భవనం మంజూరి చేయాలని ఎల్కతుర్తి మండల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ కళాశాల ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం చంద్రమౌళి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రెస్ భవనం లేకపోవడంతో పత్రికా కార్యక్రమాలు నిర్వహించడం ఇబ్బందిగా ఉన్నదని అన్నారు. స్థానికంగా పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు మీడియా జర్నలిస్టులకు స్థిరమైన ఆదాయం లేక ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అక్రిడేషన్ ప్రాతిపదికన కాకుండా గుర్తింపు కార్డు కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత వైద్యంతో పాటు వారి పిల్లలకు విద్య లో రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ చందర్, బొంకూరి వంశీ, నల్ల రాజిరెడ్డి, అడ్డూరి అనిల్, అంబాల ప్రవీణ్, కొలిపాక శ్రీనివాస్, శ్రీరామోజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆబాది భూమికి హద్దులు ఏవి..?

- ఆక్రమణకు గురికాకుండా బోర్డులను ఏర్పాటు చేయాలి
- గంగాపురిలో కబ్జా భూమి కథ ముగిసినట్లేనా?





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 11, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి గౌతమి నగర్ ప్రభుత్వ పాఠశాలను ఆనుకుని ఉన్న భూమి ఆక్రమణకు గురై ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నది. ప్రభుత్వ పాఠశాలను అనుకొని సర్వే నెంబర్ 973లో 9 ఎకరాల 16 గుంటల భూమి రెవెన్యూ రికార్డులలో ఆబాది భూమిగా నమోదయి ఉన్నది. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల పరిధిలో 3 ఎకరాలు, రెడీమేడ్ గార్మెంట్స్ కొరకు 2 ఎకరాలు, ఆట స్థలం కొరకు 3 ఎకరాలు,1 ఎకరం 30 గుంటలు ఖాళీ స్థలం, ఇతరుల ఆక్రమణలో 1 ఎకరం 27 గుంటలు ఉన్నది. సర్వే నెంబర్ 973లో 9 ఎకరాల 16 గుంటల ప్రభుత్వ ఆపాది భూమి ఉన్నట్లుగా రికార్డులు చెబుతున్నాయి. ఈ క్రమంలో స్థానికులు కొందరు సదరు భూమి అన్యాక్రాంతం పై ఆర్ డి ఓ, తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. తహసిల్దార్ ఆదేశాల మేరకు మండల సర్వేయర్ మోకాపైకి వచ్చి సర్వే నిర్వహించి నివేదికను కార్యాలయంలో అందజేసినట్లు తెలియ వచ్చింది. అయితే 973 సర్వే నెంబర్ లోని భూమికి హద్దులు నిర్ణయించి, హద్దురాళ్ళు వేసి భూమి ఆక్రమణకు గురికాకుండా రెవెన్యూ శాఖ స్వాధీనపరచుకుని బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై ఎల్కతుర్తి మండల బీజేపీ సమావేశం.

**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మన్విత్ హోటల్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహణపై మండల స్థాయి సమావేశం బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రభారీ లక్కిరెడ్డి తిరుమల రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా లక్కిరెడ్డి తిరుమల రెడ్డి గారు మాట్లాడుతూ.
హర్ ఘర్ తిరంగా అనేది కేవలం ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడం మాత్రమే కాదు.. ప్రతి భారతీయుడిలో దేశభక్తి, జాతీయ ఐక్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పట్ల గౌరవాన్ని మరింత బలపరిచే మహత్తర కార్యక్రమం. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేయడం ద్వారా దేశం పట్ల మనకున్న గౌరవాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు.
ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో, ప్రతి ఇంటిలో పండుగ వాతావరణంలో జరుపుకోవాలి.



హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజలను చైతన్యపరచాలని, ప్రతి ఇంటికి త్రివర్ణ పతాకం చేరేలా కృషి చేయాలని సూచించారు. ఎల్కతుర్తి మండలంలోని ప్రతి గ్రామంలో జాతీయ జెండాలతో దేశభక్తి నినాదాలతో, ఘనమైన కార్యక్రమాలతో ఆగస్టు 15 వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఎల్కతుర్తి మండలంలో విజయవంతం చేయడానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల బీజేపీ ప్రధాన కార్యదర్శులు అనికుమార్, చిదిరాల వెంకటేష్, ఉపాధ్యక్షులు కడారి ప్రసాద్, కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా కార్యదర్శి సామల సురేష్ రెడ్డి, వివిధ మోర్చాల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కన్వీనర్ పోలుశివ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిసహాయ నిధి ఎల్ ఓ సి అంశాలపై ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్‌ను కలిసిన

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద జారీ అయ్యే ఎల్ ఓ సి లకు సంబంధించిన అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి OSD వేముల శ్రీనివాస్ ని మంగళవారం నాడు కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం అవసరమైన సి ఎమ్ ఆర్ ఎఫ్, ఎల్ ఓ సి మంజూరు, దరఖాస్తులు, సంబంధిత సమస్యలపై ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ తో చర్చించారు. అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు



వైద్యపరంగా ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి అంశాలపై ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద జారీ అయ్యే ఎల్ ఓ సి లకు సంబంధించిన అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ ని కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం అవసరమైన సి ఎమ్ ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి మంజూరు, దరఖాస్తులు, సంబంధిత సమస్యలపై ఎమ్మెల్యే ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ తో చర్చించారు. అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు వైద్యపరంగా ఇబ్బందులు కలగకుండా సి ఎమ్ ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సి ఎమ్ ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్సై కరుణాకర్ సార్.! మీ సేవలు అపూర్వం..

- బదిలీపై వెళ్లిన ఎస్సై కరుణాకర్ కు ఘన సన్మానం



**ప్రజావాణి, ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్సై గంగారపు కరుణాకర్ బదిలీ కావడంతో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్ నేతృత్వంలో నాయకులు మంగళవారం ఎస్సై కరుణాకర్ ను కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, అశోక్ గౌడ్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలం లో పోలీస్ స్టేషన్ కు తొలి ఎస్సైగా వచ్చి శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం కృషిచేసి క్రైమ్ రేట్ తగ్గించారని కొనియాడారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్య పరిచారన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మారకద్రవ్యాలు అరికట్టడంలో ప్రత్యేక ప్రణాళికలు అమలుపరిచి నియంత్రించారని ప్రశంసించారు. ఎలక్షన్ల సమయంలో ఎక్కడ అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారన్నారు. అరైవ్ అలైవ్, రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, హెల్మెట్స్ ధరించడంలో ఎస్సై కీలక పాత్ర వహించారని అభినందించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఎస్సై మాట్లాడుతూ మీతో పాటు మండల ప్రజల అందరి సహకారంతో తమ విధులను సంతృప్తికరంగా నిర్వహించినట్లు చెప్పారు. ఇకముందు కూడా పోలీస్ శాఖకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్, సర్పంచులు ఇస్లావత్ నరేష్, చెడపాక సుజాత యాకయ్య, భూక్య లక్ష్మీ వెంకన్న, బానోతు రేణుక నరేష్, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల మల్లేశంగౌడ్ ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథపూర్ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ అభివృద్ధికి మంత్రి పొన్నం కృషి

- ఆలయ అభివృద్ధి పనులకు రూ.లక్ష ఆర్థిక సాయం.

**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** ఎల్కతుర్తి మండలం జగన్నాథపూర్ గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మతల్లి ఆలయ అభివృద్ధికి మంత్రి పొన్నం కృషి చేస్తున్నారు. ఆలయ అభివృద్ధి కోసం రూ. లక్ష ఆర్థిక సాయం అందించారు. గతంలో రూ. 50వేలు అందించగా మంగళవారం మరో రూ. 50వేలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు ముస్కె శ్రీనివాస్ ద్వారా ఆలయ పాలకవర్గానికి అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు ముస్కె శ్రీనివాస్ లు మాట్లాడుతూ గ్రామ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి కోసంఎస్డి ఎఫ్సీ నిధుల నుంచి ఆలయానికి వెళ్లే మార్గంలో విద్యుత్ స్తంబాల ఏర్పాటుకు ఒక లక్ష 35వేల రూపాయలను మంజూరు చేశారు వీటితోపాటు ఎండోమెంట్



కింద ఆలయ అభివృద్ధికి మరో 10 లక్షల రూపాయలను మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఎల్లమ్మతల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయ, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, పొన్నం అనుపు, శేఖర్, రాంగోపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలుగుల గ్రామ సర్పంచ్ గణవేన సృజన రాజు, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం అధ్యక్షులు పంజాల చేటారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాటర్ ప్లాంట్ అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ ఆరేపల్లి సమ్మయ్య, రమేష్, హనుమాన్ దేవస్థానం అధ్యక్షులు పెండ్యాల భాస్కర్, గ్రామ యూత్ అధ్యక్షులు పెద్దబోయిన కార్తీక్, వార్డు సభ్యులు ఆరెపల్లి చిరంజీవి, పెండ్యాల స్వామి, ఆరేపల్లి సమ్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు పంజాల ఉప్పలయ్య, పంజాల స్వామి, పంజాల కనకయ్య, పంజాల రమేష్, పంజాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల సామిల్, పెండ్యాల దేవదానం, ముస్కె సమ్మయ్య, గూటం శ్రీనివాస్ రెడ్డి, గుండేటి యాదగిరి, రాంపల్లి శ్రీనివాస్, పౌలు, ఆరెపల్లి కిరణ్, గుండాల మధు, మాటూరు శ్రీనివాస్, సోనీ, బాలమల్లు, హుస్సేన్, ఫాజల్, యువజన నాయకులు పంజాల అజయ్, పెండ్యాల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనుల పరిశీలన

- మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 11, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 10వ, 11వ వార్డుల్లో మురికి కాలువలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువల్లో చెత్త, మురుగు పేరుకుపోకుండా పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రపరిచే పనులు చేపట్టడంతో పాటు బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజల సహకారంతోనే స్వచ్ఛ మంథని సాధ్యమవుతుందని అన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మురికి కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంబోజు సమ్మయ్యతో పాటు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై నరేష్ తో బి ఆర్ఎస్ నాయకుల భేటీ

**ప్రజావాణి, ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై పి. నరేష్ తో మండల బిఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అభినందనల తోపాటు శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా మీ విధులకు, సేవలకు తాము పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ ఛైర్మెన్ దీకొండ వెంకన్న, వార్డు సభ్యులు వేముల శ్రీను ఎం.డి రహీం, బూర రజిని, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దార్లరామ్మూర్తి, పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, నాయకులు పింగిలి శ్రీనివాస్, గుండ్రపెల్లి దేవేందర్, పప్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# దోమలేడ్గిలో ఘనంగా సంత్ శిరోమణి నాండేవ్ మహారాజ్ 676వ పుణ్యతిథి.

- ఉమ్మడి కోటగిరి మేరు సంఘం ఆధ్వర్యంలో 3వ ఏటా వేడుకలు.





**కోటగిరి/ప్రజావాణి:-** పోతంగల్ మండలంలోని దోమలేడ్గి గ్రామం లోని విఠలేశ్వరం మందిరం వద్ద సంత్ శిరోమణి నాండేవ్ మహారాజ్ 676వ పుణ్యతిథి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఆగస్టు 10,11 తేదీలలో ఉమ్మడి కోటగిరి మండల మేరు సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. గత మూడు సంవత్సరాలుగా దోమలేడ్గి గ్రామంలో ఈ పుణ్యతిథి ఉత్సవాలు జరుగుతున్నాయి.ఉమ్మడి కోటగిరి మండల మేరు సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో భాగంగా కామప్ప మహారాజ్ (భరంగెడ్గి) అధ్యక్షతన సోమవారం భజనలు,జాగరణలు నిర్వహించారు. మంగళవారం నాందేవ్ మహారాజ్ కీర్తనలు,జీవిత చరిత్ర ప్రవచనాలు జరిగాయి.అనంతరం విచ్చేసిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి గులాల్,పల్లకి సేవ నిర్వహించారు.ఈ సందర్భంగా కామప్ప మహారాజు మాట్లాడుతూ. భగవంతుడు ఒక్కడే అని.అన్ని జీవులలోనూ ఆయనే ఉన్నాడనీ.కాబట్టి మనం కులమతాలకు అతీతంగా అందరినీ సమానంగా చూడాలన్నారు. నిజమైన భక్తి అంటే మాటలతో కాదు,సేవతో చూపించాలనీ సంత్ నాందేవ్ మహారాజ్ బోధనలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కోటగిరి మండల మేరు సంఘం అధ్యక్షులు గంట్ల రవీందర్,దోమలేడ్గి గ్రామ సర్పంచ్ కోడూరు దేవిక శ్రీధర్,గ్రామ పెద్దలు అనంత విఠల్ పటేల్,అనంత దిగంబర పటేల్,జేల్ల గంగాధర్,జేల్ల శ్రీధర్, మాగ్దేవార్ రాములు,తుకారం గౌడ్,దత్త గౌడ్, సూర్యకాంత్,నరేష్,రాజు,సుంకిని, దోమలేడ్గి భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న ఎమ్మార్వో ఆఫీస్ స్వీపర్లు



OFFICE OF THE DISTRICT COLLECTOR, SURYAPET



**చిలుకూరు ఆగస్టు11 (ప్రజావాణి):** రాష్ట్రంలోని ఎమ్మార్వో ఆఫిస్లలో పనిచేస్తున్న స్వీపర్లు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. తమ విధులను తాము సక్రమంగా నిర్వర్తిస్తున్నా 16 నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నారు. ఐదు వేళ్లు నోట్లోకి వెళ్లక ఆయా కార్మికుల కుటుంబసభ్యులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ప్రభుత్వ జీతాల విభాగం ఎస్టివో ఆఫీస్ కి జీతాలు చేసి పంపిన మాకు సంబంధం లేదని చెప్పుకోస్తున్నారు.సిసిఎల్ఏ కార్యాలయం నుంచి విరికి బడ్జెట్ కాపీ 25- 26, 26-27 ఫస్ట్ క్వార్టర్లు బడ్జెట్ కాపీ విడుదలైంది 19.5.26న సిసిఎల్ఏ నుండి జిల్లా కార్యాలయానికి 23 మండల ఎమ్మార్వో కార్యాలయ స్వీపర్లకు,3 ఆర్డీవో కార్యాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్లకు నెలకు 8150 రూపాయల చొప్పున మంజూరైన ఆ బిల్లులు పాస్ కావడం లేదు.వేతన బకాయిల కోసం ఇప్పటికే కొన్ని జిల్లా కేంద్రంలో కార్మికులు నిరసనలు వ్యక్తం చేసినారు ఇట్టి కార్యక్రమంలో కందుకూరి శ్రీనివాసరావు,సోమపంగు. పద్మదున్న.ప్రదీప్, సిద్దెల.నాగమణి,సైదాబి, లక్ష్మి,మధు,జి.ప్రమీలా,మంగ పాల్గొన్నారు.

# భావితరాల విజ్ఞానం కోసం పుస్తకాన్ని మించిన సాధనం లేదు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి
- సొంత నిధులతో జిల్లా లైబ్రరీకి రు.30 వేల రూపాయల పుస్తకాలు వితరణ...



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 11(ప్రజావాణి)**మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి,జిల్లా గ్రంథాలయ పాఠకులు,పోటీ పరీక్షల సంబంధించిన పుస్తకాలు పాఠకుల సౌకర్యార్థం కోసం ప్రతి చదువరికి పుస్తకం ఉండాలని తలంపుతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చులతో రు.30 వేల రూపాయల పోటీ పరీక్షలకు సంబంధించిన వితరణ చేశారు.గ్రూప్ వన్, గ్రూప్ టు ,ఎస్సై , కానిస్టేబుల్స్ ,బ్యాంకు, జూనియర్ లైన్ మెన్, అట్లాస్ ఇండియన్ పాలిటి, తెలంగాణ చరిత్ర ,భారత చరిత్ర పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి వితరణ చేశారు.అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ,మనకు తెలియని ప్రపంచాన్ని మనకు చూపించి మన నడవడిక ఆలోచనలు సక్రమార్గంలో పయనించడానికి భావితరల విజ్ఞానం కోసం పుస్తకానికి మించిన సాధనం ఏది లేదన్నారు.ప్రతి పాఠకుడు పోటీ పరీక్షల పుస్తకాలను వినియోగించుకొని పరీక్షల్లో విజేతలై తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూ, సమాజాభివృద్ధికి దోహదపడాలని కోరారు.అనంతరం గ్రంథాలయ పాఠకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఔదార్యానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు జి. విజేందర్,రుద్రారపు వీరేందర్,నరసింగం శ్రీనివాస్,మందుల రఘు,భూలక్ష్మి యాదమ్మ గ్రంథాలయ పాఠకులు గోపాల్,నవీన్,సురేష్ ప్రవల్లిక,జ్యోతి,శారద తదితరులు పాల్గొన్నారు.ద

# సింగిల్ విండో చైర్మన్ పదవి బీసీలకే కేటాయించాలి

- 'బీసీ కులాల ఐక్యవేదిక' డిమాండ్



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 11(ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) చైర్మన్ పదవిని ఈసారి బీసీ సామాజిక వర్గానికే కేటాయించాలని బీసీ కులాల ఐక్యవేదిక మండల గౌరవ అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత నలభై ఏళ్లుగా సింగిల్ విండో చైర్మన్ పదవిలో అగ్రవర్ణాలకు చెందిన ఒకే సామాజిక వర్గ నాయకులు కొనసాగుతున్నారని, మరి బీసీ సామాజిక వర్గ నాయకులు ఈ పదవికి అర్హులు కారా అని ఆయన ప్రశ్నించారు. మెజారిటీ జనాభా ఉన్న బీసీలకు ప్రాతినిధ్యం దక్కకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగిల్ విండో చైర్మన్లను నామినేటెడ్ పద్ధతిలో నియమిస్తున్న తరుణంలో, సామాజిక న్యాయం పాటిస్తూ బీసీలకు ఈ అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకవేళ నామినేటెడ్ పద్ధతిలో కేటాయించని పక్షంలో, పారదర్శకంగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని అల్లె వెంకటేష్ యాదవ్ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మా కుటుంబాలను సల్లగా చూడు తల్లో...

- శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండ్ల షాపుల యూనియన్ ఆధ్వర్యంలో బోనాలు.





**ఆగస్టు 11 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండ్ల దుకాణాల యూనియన్ ఆధ్వర్యంలో పట్టణ బైపాస్ రోడ్డులో గల జాలు ఎల్లమ్మ తల్లి రాములమ్మ గుడి ఆవరణలో మంగళ వారం రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను పురస్క రించుకొని ఆ తల్లికి బోనాలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి పట్టణలో గల 108 పండ్ల దుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేసి అందరూ వారి వారి కుటుంబ సభ్యులతో కలసి బోనాల కార్య క్రమంలో పాల్గొన్నారు. పండ్ల దుకాణాల యూని యన్ అధ్యక్షురాలు దిడ్డికాడి సత్యమ్మ , ప్రధాన కార్యదర్శి అల్లి శివకుమార్ , ఈర్ల రాములమ్మ , కరకాల లక్ష్మమ్మ పాల్గొని మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రతి ఏటా మా యొక్క కుటుంబాలు పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా చూడు తల్లి అంటూ అమ్మవార్లకు బోనాలను సమర్పిస్తున్నామని తెలిపారు. ఒకవేళ రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా పండ్ల దుకాణాలు కోల్పోయిన చిరు వ్యాపారులకు స్థానిక ఎమ్మెల్యే , ఎంపీ , మున్సిపల్ చైర్మన్ , కమిషనర్ , జిల్లా అధికారులు పండ్ల దుకాణాలపై ఆధారపడి జీవితాలను కొన సాగిస్తున్న వారికి ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిడ్డికాడి పద్మ , రేణుక , సి.హెచ్ లక్ష్మమ్మ , రాధారపు రమేష్ , వినయ్ , రాజు , వెంకటేష్ , నాగేష్ , నరసింహ , ఎన్. వెంకటేష్ , పాండు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన విద్యార్థులు క్రీడా ప్రతిభతో పాటు, విద్యలోను రాణించాల

- జిల్లా కలెక్టర్ అంకిత్
- పాఠశాలల్లో నాణ్యమైన పౌష్టికాహారం, పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలి.
- కిన్నెరసాని క్రీడా పాఠశాల, యానం బైలు పాఠశాల, పల్లె దవాఖాన, రాజాపురం అంగన్వాడీ కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు









**పాల్వంచ/మన ప్రజావాణి (11 ఆగస్టు 26):** పాల్వంచ మండలం కిన్నెరసాని గ్రామం, యానం బైలు, రాజాపురం ప్రాంతాల్లోని పాఠశాలలు, పల్లె దవాఖాన, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాల, యానం బైలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, యానం బైలు పల్లె దవాఖాన, రాజాపురం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులు, చిన్నారులు, గ్రామీణ ప్రజలకు అందుతున్న విద్య, క్రీడా శిక్షణ, వసతి, భోజనం, వైద్య సేవలు, పౌష్టికాహారం, పారిశుద్ధ్యం తదితర సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు క్షేత్రస్థాయిలో సేవల అమలును స్వయంగా పరిశీలించారు. కిన్నెరసాని గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాల, లైబ్రరీ, క్రీడా ప్రదేశాలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భవనాల పరిస్థితి, ఎక్కడైనా లీకేజీలు ఉన్నాయా, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, అందుతున్న సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన కలెక్టర్ వారి విద్యా ప్రగతిపై ఆరా తీశారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, ఇతర విద్యా సామగ్రి అందాయా, తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా, ఉపాధ్యాయులు బోధనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వంటశాలను పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యత, తయారీ విధానం, వంటశాల పరిశుభ్రత, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు.క్రీడా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న క్రీడా శిక్షణపై కూడా జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులు ఏయే క్రీడల్లో శిక్షణ పొందుతున్నారు, ఆయా క్రీడల్లో వారి ప్రతిభ ఎలా ఉంది, వివిధ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారా, అవసరమైన క్రీడా సామగ్రి అందుబాటులో ఉందా అనే వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ అందించాలని, అవసరమైన క్రీడా సామగ్రిని అందుబాటులో ఉంచాలని సూచించారు. క్రీడా ప్రతిభతో పాటు విద్యలోనూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం అందించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పాఠశాలలు, క్రీడా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవలు క్షేత్రస్థాయిలో ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థులు, చిన్నారులు, గ్రామీణ ప్రజలకు అందించే భోజనం, పౌష్టికాహారం, విద్య, వైద్య సేవలు, మందులు, వసతి తదితర అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని సంస్థలను తరచూ సందర్శించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని, లోపాలు గుర్తించిన వెంటనే వాటిని పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు, చిన్నారులు, ప్రజల నుంచి వచ్చే సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి ప్రాధాన్యతతో పరిష్కారం చూపాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో తహసీల్దార్లు ధారా ప్రసాద్, ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాల గ్రామానికి ప్రపంచ ఖ్యాతి

- ప్రకృతి పర్యావరణ పరిరక్షణలో వరల్డ్ బుక్ రికార్డు సాధించిన దొబ్బల బ్లేసి
- సుద్దాల గ్రామ పాలకవ ర్గం సమక్షంలో ఘన సత్కారం









**కొనరావుపేట :- ప్రజావాణి (ఆగస్టు 11)**పర్యావరణ పరిరక్షణలో ప్రపంచ రికార్డు సృష్టించిన ప్రకృతి బ్లేసిని గ్రామ పరిపాలన అధికారులు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు డా,ప్రకృతి ప్రకాష్ కూతురు , పద్మశ్రీ వనజీవి హరిత అవార్డు గ్రహీత ప్రకృతి బ్లెస్సి (12) సం, సుద్దాల గ్రామంలో ఐదవ తరగతి వరకు చదివి, ప్రస్తుతం బద్దెనపల్లి గురుకుల లో ఏడవ తరగతి చదువుతుంది , 2017 సంవత్సరం చిన్నారి బ్లెస్సి మూడు సంవత్సరాల వయసులో ఉన్న నాటి నుండి పర్యావరణ పరిరక్షణ కోసం బాధ్యతగా విత్తనాలను సమకూర్చి , ప్రకృతి పచ్చదనం అడవుల పెంపుదల కోసం అడవులలో వేసింది, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచంలోనే చిన్నారులలో మొదటి చిన్నారిగా పది సంవత్సరాలుగా ప్రకృతి సంరక్షణ కోసం సాగుతున్నందుకు, ఐ రేంజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ టీం వారు, ఈనెల 9న హైదరాబాదులోనిగచ్చిబౌలి ఇందూరు స్టేడియం హైదరాబాదు లోని ఐరెంజ్ వరల్డ్ బుక్ రికార్డును గిన్నిస్ బుక్ రికార్డు వేదికపై అందజేశారు,సుద్దాల గ్రామానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ఘనతను తీసుకొచ్చిన చిన్నారి ప్రకృతి బ్లెస్సి నీ గ్రామ సర్పంచ్ , పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించారు,గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు మాట్లాడుతూ చిన్నారి ప్రకృతి బ్లెస్సి, సుద్దాల గ్రామానికే కాదు ప్రపంచానికి ఆదర్శమని, మూడు సంవత్సరాల వయస్సు నుండి ప్రకృతి సంరక్షణ కోసం ఆలోచించడం తన తండ్రి ప్రకృతి ప్రకాష్ ను ఆదర్శంగా తీసుకొని తన అడుగుజాడల్లో నడుస్తూ నేటికీ 2 లక్షల65 వేల విత్తన బంతులను తయారుచేసి మన తెలంగాణలోనే కాకుండా కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ కోటప్పకొండ ప్రాంతాలలో కూడా తన తండ్రి సహాయంతో డ్రోన్ల ద్వారా విత్తనాలు మరియు విత్తన బంతులను అడవులలో వేయించింది అన్నారు , ప్రపంచం లో ప్రకృతి కాపాడాలని అతి చిన్న వయసులో మొదటగా అడుగులు వేసినందుకు ఈ అద్భుతమైన వరల్డ్ రికార్డును పొందడం, సుద్దాల గ్రామాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇంత చిన్న వయసులో కూడా ఇంతకుముందు కేంద్ర రాష్ట్ర అవార్డులతో పాటు పద్మశ్రీ వనజీవి హరిత అవార్డులు సైతం పొందింది అన్నారు, వనజీవి సినిమాలో కూడా ప్రకృతి డ్రెస్కి అవకాశం రావడంతో సినిమాలో కూడా నటిస్తూ ఎంతో పేరును సాధించిందన్నారు, అడవుల సంరక్షణ ప్రకృతి పరివరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ప్రకృతి బ్లెస్స్ కి పాలకవర్గం ఎంతో అండగా ఉంటుందని , ఇంకా ఎన్నెన్నో అద్భుతాలు సృష్టించి ఇంకా మంచి పేర్లు తీసుకురావాలని చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుని, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పోరాడుతూ వరల్డ్ రికార్డు సాధించడం మన గ్రామానికి ఎంతో గర్వకారణమని . ఆమె సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, ఉప సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పరిపాలనా అధికారులు స్థానిక ప్రజలు పాల్గొని ప్రకృతి బ్లేస్సిని శాలువా, జ్ఞాపికతో సన్మానిసర్పంచ్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటేల్లి నాగరాజు. ఉపసర్పంచ్ శ్రీరామోజీ సాయి. వార్డు సభ్యులు వంగాల ప్రణీత భూమేష్. ఎరవెల్లి విజయ్. కుంటేల్లి జమున పరశరాములు. బుర్ర రమేష్. ఉప్పుల మమత గంగయ్య. బాధవేని కనక సిద్ధిరాములు. నీరటి వంశీ. మాసం బాబు. పంచాయతీ కార్యదర్శి రంగు అభిలాష్. అగ్రికల్చర్ ఏఈవో. మరియు కచ్చకాయల మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన ఉజ్జయిని మహంకాళి...!

● మహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఆలయానికి చేరుకున్న ఉత్సవ అమ్మవార్లు.

**//వేములవాడ// ఆగస్టు - 11 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** ఆషాఢ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఉదయం అమ్మవార్లకు వేద పండితులచే ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అనంతరంమహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో బోనాల ఉత్సవ అమ్మవార్లను ఉజ్జయిని మహంకాళి ఆలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు,భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్లకు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారి నామస్మరణతో ర్యాలీగా ఆలయానికి చేరుకోవడంతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. డప్పుచప్పుళ్లు,మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శ్రీ ఉజ్జయిని మహంకాళి,శ్రీ ప్రత్యంగిరా,శ్రీ భగలాముఖి అమ్మవార్లను శాకాంబరీ అవతారంలో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ రకాల కూరగాయలు,ఆకుకూరలు,పండ్లు తదితరాలతో అమ్మవార్లను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. శాకాంబరీ



అవతారంలో కొలువుదీరిన ముగ్గురు అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శాకాంబరీ దేవి అన్నదాతలకు,పాడిపంటలకు ప్రతీకగా భావించబడుతుండటంతో రైతులు,మహిళలు,భక్తులు అమ్మవారిని దర్శించుకుని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకతో ఉజ్జయిని



మహంకాళి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,భక్తులు,పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ డివిజన్ సమస్యల సుడిగుండం.. అధికారులకు ప్రజల గోడు పట్టదా?





**మేడ్చల్ ఆగస్టు 10 (ప్రజా వాణీ):-** మేడ్చల్ పట్టణం మౌలిక వసతుల సమస్యలతో సతమతమవుతోంది. పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, గుంతలమయమైన రహదారులు, సక్రమంగా లేని తాగునీటి సరఫరా, వెలగని వీధి దీపాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలిచి చెరువులను తలపిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలు పొంగిపొర్లడం వల్ల మురుగు నీరు రోడ్లపైకి చేరుతుండగా, గుంతల రోడ్లతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. వీధి దీపాలు పనిచేయని ప్రాంతాల్లో రాత్రివేళ చీకటి అలుముకుంటుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలే సక్రమంగా లేని పరిస్థితుల్లో మేడ్చల్‌లో అధికార యంత్రాంగం పనిచేస్తుందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి, తాత్కాలిక చర్యలకు పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారాలు చూపాలని మేడ్చల్ ప్రజలు కోరుతున్నారు.

# నేతకార్మికుడు వెంకటేశం హత్యపై బీఆర్ఎస్ నిరసన

- సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన..
- కార్మికుడిని హత్యచేసి బి అర్ ఎస్ నాయకుడిపై మోపే ప్రయత్నం.
- హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్.

**సిరిసిల్ల, ప్రజావాణి** నేతకార్మికుడు వెంగల వెంకటేశం హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులను ఇబ్బందులకు గురిచేసి, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల వెంగల వెంకటేశంను హత్య చేసి, దానిని ఆత్మహత్యగా చిత్రీకరించి బీఆర్ఎస్ నాయకులపై నింద మోపేందుకు ప్రయత్నించారని అన్నారు. అయితే పోలీసు అధికారులు సమగ్రంగా విచారణ జరిపి



ఘటనను హత్యగా నిర్ధారించడం జరిగిందన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, అనంతరం ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడాలని సూచించారు. సిరిసిల్లలో గతంలో ఎన్నడూ హత్యా రాజకీయాలకు తావు లేదని, ప్రస్తుతం కక్షపూరిత రాజకీయాలతో పరిస్థితులు దారితప్పుతున్నాయని చక్రపాణి ఆరోపించారు. అమాయకుడైన నేతకార్మికుడు వెంకటేశంను హత్య చేసి, ఆ నేరాన్ని బీఆర్ఎస్ నాయకులపై మోపే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసు



వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, వెంకటేశం హత్యకు కారకులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్వార్థ రాజకీయాల కోసం ఒక నేతకార్మికుడి ప్రాణాలను బలితీసుకున్న వారిని సమాజం, ముఖ్యంగా పద్మశాలి సామాజిక వర్గం ఎప్పటికీ క్షమించదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువులను తలపిస్తున్న మేడ్చల్ డ్రైనేజీలు

● అయ్యప్పస్వామి కామాన్ వద్ద రోడ్డుపైకి మురుగునీరు.. రాకపోకలకు నరకయాతన

**మేడ్చల్ ఆగస్టు 11 (ప్రజావాణి):-** మేడ్చల్ డివిజన్ పరిధిలోని అయ్యప్పస్వామి కావాన్ వద్ద డ్రైనేజీ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. డ్రైనేజీలు పూర్తిగా నిండిపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి చేరి చెరువును తలపిస్తోంది. దీంతో ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగస్తులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది.



మురుగునీటిని దాటుకుంటూ వెళ్లాల్సి రావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు సైతం రోడ్డుపై గుంతలు, మురుగునీటి కారణంగా ప్రమాదాల భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షం వస్తే పరిస్థితి మరింత దారుణం. వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు రోడ్డుపైకి చేరడంతో మొత్తం రహదారి మురుగునీటితో నిండిపోతోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇకనైనా అధికారులు స్పందించి డ్రైనేజీలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని, రోడ్డుపై నిలిచిన మురుగునీటిని తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత విషమించకముందే శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహణకు అధికారుల సమన్వయం అవసరం
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ప్రజా వీణా)** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. వేడుకలకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. అతిథులకు పోలీస్ గౌరవ వందనం, బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ శాఖ పర్యవేక్షించాలని ఆదేశించారు. వేదిక, కుర్చీలు, బారికేడింగ్, సీటింగ్ ఏర్పాట్లను ఆర్అండ్‌బీ శాఖ,



వేదికను రంగురంగుల పూలతో అలంకరించే బాధ్యతను ఉద్యానవన శాఖ చేపట్టాలని సూచించారు. మైక్, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లను ఐఅండ్‌పీఆర్ శాఖ పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేయనున్నందున ఆయా శాఖల నుంచి



సంబంధిత ఉద్యోగుల వివరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో డీఆర్ఓ మాలతి, కీసర ఆర్డీఓ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాట సమస్య పరిష్కారం కోసం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా

● గణపురం 100 కుటుంబాలకు రాకపోకల ఇబ్బందులు





**దేవరకొండ:-గుడిపల్లి, ప్రజావాణి ఆగస్టు 11:** గుడిపల్లి మండలం గణపురం గ్రామంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న బాట సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామానికి చెందిన తోటకూరి పరమేష్ గ్రామస్తులను సమీకరించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బాటకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించి 100 కుటుంబాలకు రాకపోకల సౌకర్యం కల్పించాలని కోరారు. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెలుగూరి వల్లపు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అరవపల్లి నరసింహ, ఎర్రగిరితో పాటు గణపురం గ్రామ ప్రజలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు స్పందించి బాట సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

● గట్ల మల్యాల గ్రామంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 11:** గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పారిశుద్ధ్యం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి శివరంజని సూచించారు. నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామాన్ని మండల ప్రత్యేక అధికారి శివరంజని, ఎంపీడీవో ప్రభాకర్ రావు కలిసి సందర్శించి వివిధ ప్రభుత్వ సంస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, వసతి గృహం, అంగన్‌వాడీ కేంద్రంతో పాటు గ్రామంలోని పలు ఇళ్లను సందర్శించారు. ఆయా కేంద్రాల్లో అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరు, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారి సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పాఠశాలను సందర్శించిన అధికారులు విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను



పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న వసతులను పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలు తదితర అంశాలపై ఆరా తీశారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. అలాగే గ్రామంలోని వైద్య సేవలను పరిశీలించి ప్రజలకు సకాలం లో వైద్యం అందేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు.

ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. ఈ పర్యటనలో సర్పంచ్ ఇంగ నరేశ్, ఉన్నత, ప్రాథమిక, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాదాసి రమేశ్, శాడ వీరారెడ్డి, వైద్యాధికారి, వసతి గృహ వార్డెన్,పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం,అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అధికారులు గ్రామంలోని వివిధ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

# కమలాపూర్ నడిరోడ్డుపై గంజాయి మత్తులో వలస కార్మికుడు మరో కార్మికుని పై దాడి





**ప్రజావాణి ఆగస్టు 11** కమలాపూర్ మండల్ కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద గంజాయి మత్తులో నలుగురు వ్యక్తులు ఓ వ్యక్తిపై నడిరోడ్డుపై దాడి చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది మత్తు పదార్థాలపై పోలీసులు మరింత నిగా పెంచాలని స్థానికులు కోరుతున్నారు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# గాయత్రి డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల ఉత్సవం

● తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన విద్యార్థినుల సందడి



**మేడ్చల్ జిల్లా ప్రతినిది ఆగస్టు 11(ప్రజా వాణి):-**మేడ్చల్ పట్టణంలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో మంగళవారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను విద్యార్థినులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో అందంగా అలంకరించిన బోనాలను తీసుకువచ్చారు. అనంతరం పట్టణంలోని ఏడు గుళ్ల దేవాలయంలో కొలువైన అమ్మవార్లకు బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీస్సులు అందరిపై ఉండాలని విద్యార్థినులు ప్రార్థించారు.విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు పండుగల విశిష్టతను తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొనగా, విద్యార్థినుల సంప్రదాయ వస్త్రధారణ, రంగురంగుల బోనాల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు గణేష్, శివ, కమలాకర్ రెడ్డి, దేవరాజ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్లకు గ్రీన్ సిగ్నల్!

● అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే దరఖాస్తు చేసుకోండి

● మేడ్చల్‌లో చేయూత పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**మేడ్చల్ ఆగస్టు ప్రజావాణి (జిల్లా ప్రతినిధి):-** కొత్త పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులతో పాటు పైలేరియా, డయాలసిస్ వంటి ప్రత్యేక కేటగిరీలకు చెందిన అర్హులకు చేయూత పథకం కింద పింఛన్లు అందనున్నాయని తెలిపారు. అర్హత ఉన్న ఒక్కరూ అవకాశం కోల్పోవద్దు.. సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు"అని రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు.అర్హులైన వారు అవసరమైన ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎవరెవరికి పింఛన్లు?

వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు , కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, పైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు

పింఛన్ వివరాలు

దివ్యాంగులకు ?4,016.. ఇతర ప్రధాన కేటగిరీలకు ?2,016 చేయూత పోర్టల్ నుంచి దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి వివరాలు మరియు అవసరమైన పత్రాలతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని ఆయన సూచించారు. అర్హత ఉన్నారా? ఆలస్యం చేయకండి.. మీ పింఛన్ కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు..

# రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

● గార్ల మండల వ్యవసాయ శాఖ అధికారి కావటి రామారావు...



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగస్టు 11(ప్రజా వాణి)** రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, సాంప్రదాయ పంటలకే పరిమితం కావద్దని గార్ల మండల వ్యవసాయ శాఖ అధికారి కావటి రామారావు సూచించారు.మంగళవారం మండల పరిధిలోని బుద్దారం గ్రామపంచాయతీ పరిధిలో ఆయిల్ ఫామ్ అంతర పంటగా సాగు చేసిన పెసరలో క్షేత్రస్థాయి సందర్శన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వాతావరణ మార్పులు,నీటి కొరత, మార్కెట్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని రైతులు ఒకే రకమైన సాంప్రదాయ పంటలపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లడం అత్యవసరమని, దీనివల్ల భూసారం పెరగడమే కాకుండా మార్కెట్లో ఎక్కువ లాభాలు పొంది ఆర్థికంగా స్థిరపడవచ్చు అన్నారు.రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అవలంబిం చడం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు.రైతులకు పెసర, కూరగాయలు,టమాటా, బీర,సొరకాయ పంటల సాగుపై క్షేత్రస్థాయిలోనే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మూస పద్ధతిలో ప్రతి ఏటా దీర్ఘకాలిక పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలు కూరగాయలు,పప్పు దినుసులు వేయడం వలన తక్కువ నీటి వినియోగంతో తక్కువ కాలంలో సంవత్సరానికి రెండు నుంచి మూడు పంటలు పొందే అవకాశంతో పాటుగా నిరంతర ఆదాయ మార్గాలను పొందవచ్చు అన్నారు.స్థానిక నేలలు, వాతావరణ పరిస్థితులకు ఏ పంట అనుకూలంగా ఉంటుందో తెలుసుకోవడానికి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను లేదా శాస్త్రీయ సలహాలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న బిక్షపతి మృతి బాధాకరం

● బిక్షపతి గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్



**హసన్‌పర్తి, ఆగస్టు 11:**హసన్‌పర్తి 66వ డివిజన్ కేంద్రానికి చెందిన పద్మశాలి కుల సభ్యుడు చిలగాని బిక్షపతి పార్థివదేహానికి 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. ఆటో నడుపుతూ నిరుపేద కుటుంబాన్ని పోషించుకుంటున్న చిలగాని బిక్షపతి అకాల మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.. విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ఈ బాధను తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దీకొండ బిక్షపతి, కాలే యాదగిరి, తలకొక్కుల మల్లయ్య, నల్ల కిరణ్, పోరండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొని బిక్షపతి పార్థివదేహానికి నివాళులర్పించారు.

# టేక్మాల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన మెదక్ ఎస్పీ

● పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి..



**టేక్మాల్ ఆగస్టు 11 (మన ప్రజావాణి)** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు రాత్రి గస్తీ, వాహన తనిఖీలు, నాకాబందీలను పటిష్ఠంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. వారి కదలికలు, ప్రస్తుత కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల పునరావృతాన్ని అరికట్టేందుకు బీట్ పోలీసింగ్‌ను మరింత పటిష్ఠం చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా గ్రామాలు, విద్యాసంస్థల పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని, www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.

నేరాల నియంత్రణ, నేరస్తుల కదలికల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ప్రతి ఫిర్యాదును సక్రమంగా నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు.అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ.. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందిస్తూ పోలీస్‌శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.ఎస్పీ వెంట సీఐలు రేణుకరెడ్డి, సందీప్‌రెడ్డి, టేక్మాల్ ఎస్ఐ అరవింద్ ఉన్నారు.

# రామాయంపేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

● జాతీయ జెండాలతో కదం తొక్కిన వెయ్యి మంది విద్యార్థులు



**రామాయంపేట:**స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పే లక్ష్యంతో రామాయంపేటలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్ర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జాతీయ జెండాలను చేతబూని విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన తిరంగా యాత్ర రామాయంపేటలో దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పింది. విద్యార్థులు క్రమశిక్షణతో యాత్రలో పాల్గొని జాతీయ జెండా పట్ల తమకున్న గౌరవాన్ని చాటారు. యాత్రలో దేశభక్తి నినాదాలు మార్మోగడంతో పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.

దేశభక్తిని చాటిన విద్యార్థులు

సుమారు వెయ్యి మంది విద్యార్థులు హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని విద్యార్థులు ఉత్సాహంగా యాత్రలో పాల్గొన్నార స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని కార్యక్రమ నిర్వాహకులు వివరించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. జాతీయ జెండా దేశ గౌరవానికి, స్వాతంత్ర్యానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తి భావంతో ముందుకు సాగాలి

ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.దేశ అభివృద్ధిలో యువత, విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. జాతీయ సమైక్యత, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు.భారీగా పాల్గొన్న బీజేపీ శ్రేణులు హర్ ఘర్ తిరంగా యాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని యాత్రలో ముందుకు సాగుతూ దేశభక్తి నినాదాలు చేశారు. విద్యార్థులతో కలిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.రామాయంపేటలో నిర్వహించిన ఈ తిరంగా యాత్ర ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను చాటిచెప్పింది. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ గౌరవాన్ని చాటాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఎస్టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేశారు.

# స్వాతంత్ర దినోత్సవ సంబరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

● మేడ్చెల్ మల్కాజ్గిరి జి ల్లా అదనపు కలెక్టర్ డి విజయేన్‌దర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** స్వాతంత్ర్య దినోత్సవానికి అన్ని ఏర్పాటు చేయాలి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలుజరుపుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ,మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో, ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాల్సిందిగా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను తిలకించేందుకు వచ్చే అధికారులు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సదుపాయాలు కల్పించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వచ్చే అతిథికి పోలీస్ గౌరవ వందనంతోపాటు, బందోబస్తుల ఏర్పాట్లను చూడాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. వేదిక, కుర్చీలు, బారికేడింగ్ సీటింగ్ వంటి ఏర్పాట్లు ఆర్ అండ్ బి శాఖ, వేదిక వద్దరంగురంగు పూలతో అలంకరణకు ఉద్యానవన శాఖ అధికారులు చూసుకోవాలన్నారు. మైక్ సౌండ్ బాక్సులను ఏర్పాటు చేయాలని ఐఅండ్ పిఆర్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులచే దేశభక్తి ని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందచేసేందుకు అన్ని శాఖల అధికారుల వివరాలు సిద్ధంగా ఉండేలా చూడాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మాలతి, కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండలా ధ్యక్ష పదవి కేటాయింపు పై అసంతృప్తి..

● పీసీసీ వైస్ ప్రెసిడెంట్ కు ఇనుగుర్తి నాయకుల వినతి



**ప్రజావాణి,ఇనుగుర్తి:**కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్ష పదవి కేటాయింపు పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇనుగుర్తి టౌన్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు పిసిసి వైస్ ప్రెసిడెంట్ టి కుమార్ రావు కు హైదరాబాదులోని గాంధీ భవన్ లో మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ఇనుగుర్తి మండలంపై చూపిస్తున్న వివక్షతపై పార్టీ అధిష్ఠానం,పిసిసి అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లేందుకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే డా. మురళి నాయక్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ బలరాం నాయక్ ను,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించేందుకు ఇనుగుర్తి టౌన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంతగానో కృషి చేశామన్నారు.నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలానికి గతంలో మండల పార్టీ అధ్యక్ష పదవి విలీన గ్రామానికి చెందిన చెందిన నాయకునికి ఇచ్చారని,ఈసారి ఇనుగుర్తి టౌన్‌కు అవకాశం కల్పించాలని కోరినప్పటికీ తమ అభ్యర్థనను పట్టించుకోకుండా ఇతర గ్రామానికి చెందిన వారికి అవకాశం కల్పించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తమ అభిప్రాయా లను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయం తీసుకోవడంతో పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో అసహనం పెరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఇనుగుర్తి టౌన్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు న్యాయం చేయాలని అధిష్ఠానాన్ని పిసిసి అధ్యక్షున్ని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 5 మండలాల్లో మూడు మండలాలను ఒకే సామాజిక వర్గానికి కేటాయించి దళిత సామాజిక వర్గాలను విస్మరించడం బాధాకరమన్నారు.పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తల మనోభావాలను గౌరవించి, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ విషయంలో సముచిత నిర్ణయం తీసుకోవా లని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, దిశా కమిటీ మెంబర్ గుజనూరి బాబురావు, వార్డు సభ్యులు బూర ఇస్తారి,గుజ్జునూరి శ్రీకాంత్ నాయకులు చిన్నల కట్టయ్య,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,దేవులపల్లి వెంకన్న,వొల్లంల మురళి,పరుపాటి రవీందర్ రెడ్డి, కొలిపాక నారాయణ,మహంకాళి సలీం,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పీవీ వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలి

● మండల వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్



**రాయికల్;ఆగస్టు 11 (ప్రజావాణి)** మహిళల్లో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న హెచ్ పీవీ వ్యాక్సిన్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాయికల్ మండల వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ అన్నారు.మంగళవారం రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు హెచ్ పీవీ వ్యాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పీవీ టీకా ఎంత అవసరమో,సరైన వయసులో వేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.అదేవిధంగా సీజనల్ వ్యాధులు జ్వరాలు, దోమల ద్వారా వచ్చే వ్యాధులు, విరేచనాలు వంటి వాటి నివారణ మార్గాలను, వ్యక్తిగత పరిశుభ్రత చేతులు కడుక్కోవడం, పరిశుభ్రమైన నీరు తాగడం, పరిసరాల శుభ్రత గురించి పిల్లలకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి,పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13న భారీ తిరంగా యాత్ర.. విజయవంతం చేయండి

● బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పిలుపు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 11:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 13న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న తిరంగా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రలో భాగంగా పెద్దపల్లిలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ యాత్రకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వెల్లడించారు. దేశ సమైక్యత, సమగ్రతకు ప్రతీకగా ఈ తిరంగా యాత్రను నిర్వహిస్తున్నామని, ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించేలా సుమారు 500 మీటర్ల భారీ జాతీయ జెండాతో ర్యాలీ కొనసాగుతుందని సంజీవరెడ్డి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ ప్రజలు, యువత, యువజన సంఘాలు, కార్మికులు, కర్షకులు, వ్యాపారులు, వర్తక వాణిజ్య వర్గాలు, విద్యాసంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గొట్టిముక్కల సురేష్ రెడ్డి, తిరంగా యాత్ర జిల్లా కో-కన్వీనర్లు ఉషణ అన్వేష్, కావేటి రాజగోపాల్, పట్టణ కన్వీనర్ మధుకరన్, పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, రాజం మహంత కృష్ణ, రామగిరి అఖిల్, పూదరి హరీష్, రజనీకర్ రెడ్డి, గాదాసి సతీష్, షిండే శివసాయి తదితరులు పాల్గొన్నారు

# కొత్త పింఛన్ పథకానికి కొత్త దరఖాస్తులకు ఆహ్వానం



**మేడిపల్లి ఆగస్టు 11( మన ప్రజావాణి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల నుంచి కొత్త దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ శైలజ తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ఏ.శైలజ మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదీ వరకు అర్హత కలిగిన వారు చేయూత పింఛన్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. చేయూత పింఛన్ పథకానికి సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, ఇతర పూర్తి వివరాల కోసం బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# అర్హులైన ఎస్ సి ఎస్ టి లకు అంబేద్కర్ వైద్య సహాయం పథకం కింద ఆర్థిక సహాయం

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు,11 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** అర్హులైన ఎస్సీ ఎస్టీల కుడా అంబేద్కర్ వైద్య సహాయ పథకం ద్వారా వైద్య సహాయం జిల్లా కలెక్టర్ మను చౌదరి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క భావజాలం తత్వాన్ని ప్రచారం చేయడం, అలాగే డాక్టర్ అంబేద్కర్ జన్మ శతాబ్ది ఉత్సవాల కమిటీ సిఫార్సుల నుండి ఉద్భవించిన కీలక సంక్షేమ పథకాలను నిర్వహించడం లక్ష్యంగా ఏర్పాటైన డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ భారత ప్రభుత్వ సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థాపించబడిన స్వయంప్రతిపత్తి గల సంస్థ జనవరి 2004 నుండి డాక్టర్ అంబేద్కర్ వైద్య సహాయ పథకాన్ని అమలు చేస్తోందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం, అవయవ మార్పిడి, వెన్నెముక శస్త్రచికిత్సలు, కిడ్నీ, క్యాన్సర్, మెదడు సంబంధిత వ్యాధులతో సహా తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న షెడ్యూల్డ్ కుల మరియు షెడ్యూల్డ్ తెగ వర్గాలకు చెందిన రోగులకు కీలకమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, వీరి వార్షిక కుటుంబ ఆదాయం 5,00,000 ఐదు లక్షల రూపాయలు మాత్రమే కంటే తక్కువగా ఉండాలని, వ్యాధుల వారీగా గరిష్ట పరిమితి మొత్తం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయని గుండె శస్త్రచికిత్స వ్యాధి రూ. 1.50 లక్షలు మూత్రపిండాల శస్త్రచికిత్స/ డయాలసిస్ - రూ. 3.50 లక్షలు క్యాన్సర్/ శస్త్రచికిత్స/ కీమో థెరపీ/రేడియోథెరపీ రూ. 2.50 లక్షలు బ్రెయిన్ సర్జరీ రూ. 2.00 లక్షలు మూత్రపిండం/అవయవ మార్పిడి రూ. 3.50 లక్షలు వెన్నెముక శస్త్రచికిత్స రూ. 1.50 లక్షలు ఇతర ప్రాణాంతక వ్యాధులు గరిష్ట పరిమితి రూ. 2.00 లక్షలు ఈ సంక్షేమ పథకం యొక్క పరిధిని, ప్రభావాన్ని విస్తృతం చేయడానికి, డాక్టర్ అంబేద్కర్ వైద్య సహాయ పథకంను 2026లో సమగ్రంగా సవరించడం జరిగిందని, ఈ సవరణలు అర్హత గల వ్యాధుల పరిధిని ఎంప్యానెల్డ్ ఆసుపత్రులను విస్తరిస్తాయని అర్హులైన అభ్యర్థులు పోస్ట్ ద్వారా వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులను నిర్దేశించిన దరఖాస్తు ఫార్మాట్‌లో ముద్రిత రూపంలో గానీ లేదా నిర్దేశించిన ప్రోఫార్మా ప్రకారం సాదా కాగితంపై ముసాయిదా రూపంలో గానీ సమర్పించాలని, దరఖాస్తు మార్గదర్శకాలు, ఫారమ్‌లు మరిన్ని వివరాలు అధికారిక వెబ్‌సైట్ సంప్రదించవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు.

# మారుతి సుజుకి షోరూం లోవరుణ్ మోటార్స్ లో కొత్త కారు ను ప్రారంభించిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఆగస్టు 11 ప్రజావాణి:** మన జమ్మికుంట పట్టణ పరిధిలోని వరుణ్ మోటార్స్ ప్రై. లిమిటెడ్ మారుతి సుజుకి షోరూం లో కొత్త బ్రీజ్ కారు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణనికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు అనునిత్యం ఏ చిన్న పనికైనా వస్తూ వెళ్తుంటారు అలాంటి జమ్మికుంటలో జిల్లా స్థాయి పట్టణాలకు దీటుగా ఇలాంటి షోరూమ్స్ మన జమ్మికుంట పట్టణంలో పడడం వల్ల కొందరికి ఈ షోరూం ఉపాధి కల్పిస్తూ మన పట్టణం అభివృద్ధి పథంలో ఉన్నట్టు ఇలాంటి షోరూమ్స్ వల్ల చుట్టుపక్కల గ్రామాల వారికి పట్టణవాసులకు జిల్లా స్థాయి పట్టణాలకు వెళ్లకుండా మన జమ్మికుంటలోనే అన్ని సదుపాయాలు ఉన్నట్టుగా దూర ప్రాంతాలకు వెళ్లకుండా మనకు అన్నీ ఇక్కడే లభిస్తున్నాయి కాబట్టి అవసరం ఉన్నవారు మన జమ్మికుంట లోని వరుణ్ మోటార్స్ యందు ఈరోజు కొత్తగా ప్రారంభించిన అన్ని సదుపాయాలతో కూడిన బ్రీజా కారును కొనుగోలు చేసుకోగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఫిరోజ్ కొలుగురి సురేష్ మాచర్ల రాజు యాట్ల అశోక్ ఎగిత అశోక్ షోరూమ్ మేనేజర్ అశోక్ ఇతర స్టాఫ్ పాల్గొనడం జరిగింది

# తెలంగాణ ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి

● సమ్మక్క--సారక్క వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించిన ఉద్యమకారులు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 11:** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా నాయకులు మేడారం వనదేవతలు సమ్మక్క--సారక్కలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మేడారంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చి న్యాయం చేయాలని సమ్మక్క--సారక్క అమ్మవార్లను కోరుతూ మొక్కులు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, తెలంగాణ తొలి, మలి, చివరి దశ ఉద్యమకారులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి, మంథని విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శులు అక్కపాక లక్ష్మి, ఏ. అనంతరెడ్డి, పెద్దపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దొబ్బెట చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, జిల్లా కార్యదర్శులు కొమురయ్య యాదవ్, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, చర్లపల్లి సురేష్ గౌడ్, కందుల అశోక్ రెడ్డి, దేవల్ల విజయ్ కుమార్, మంథని ఇన్‌చార్జి గోగుల రాజిరెడ్డి, పెద్దపల్లి మండల అధ్యక్షుడు దామసదయ్య, సంధ్యారెడ్డి, ముత్తారం బాలమల్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు కాజీపేట సాంబయ్య, చిట్టవేణ కొమురయ్య, పల్లె రాజయ్య, రొడ్డ లింగయ్య, ఎం.డి. ఖతీజా, శాంతమ్మ, ఎల్లక్క, లక్ష్మి తదితరులతో పాటు సుమారు 80 మంది తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో వడ్డెర సంఘం ముఖ్య సమావేశం



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-** తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల ముఖ్య సమావేశం మంగళవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు చైర్మన్ శివరాత్రి అయిలుమల్లు జిల్లా అధ్యక్షులు వల్లెపు సమ్మయ్య నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వడ్డెర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వివాదాలు సమాజ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ ఐక్యత బలోపేతం విద్యాభివృద్ధి ఆర్థిక ప్రగతి వడ్డెరుల హక్కుల సాధన ఎస్టీ సాధన కోసం పోరాటం మైనింగ్ రంగంలో వడ్డెరులకు వాటా కల్పించే అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలను పరస్పర చర్చల ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా గ్రామస్థాయి నాయకులు ప్రజలతో సమన్వయం చేసుకొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఐక్యతే మన బలం సమిష్టి పోరాటమే హక్కుల సాధనకు మార్గం అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి గుర్రం శ్రీనివాస్ రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు శివరాత్రి రాజమ్మ జిల్లా అధ్యక్షురాలు ఆలకుంట సంధ్య జిల్లా కోశాధికారి వల్లెపు సాంబరాజు హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు బొంత రమేష్ మండల అధ్యక్షులు గొల్లెన ఎల్లయ్య ఉపాధ్యక్షులు ఆలకుంట సమ్మయ్య ప్రచార కార్యదర్శి అల్లెపు ప్రశాంత్ కోశాధికారి రాజు కార్యవర్గ సభ్యులు భిక్షపతి మల్లయ్య యూత్ ఇంచార్జ్ బొంత అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను రాళ్లతో కొడతావా కౌశిక్ రెడ్డిని టచ్ చేసి చూడు ప్రణవ్ జాగ్రత్త

- పిచ్చి పిచ్చి విమర్శలు చేస్తేనడి బజార్లో నిలబెట్టి చెప్పులతో కొడతాం డ్రాయర్ పై పరిగెత్తిస్తాం
- ఇది ప్రజాస్వామ్యమానియంతృత్వమా దమ్ముంటే కొట్టి చూడురియాక్షన్ ఏమిటో తెలుస్తుంది
- కౌశిక్ రెడ్డి సింహంనువ్వు ఒక జోకర్ విసీతో ఊదు కాలదుపీరీలేవదు
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు



**జమ్మికుంట ఆగస్టు 11 (ప్రజావాణి)** ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది ప్రశ్నిస్తే రాళ్లతో కొడతారా ఇదెక్కడి పద్ధతిఇదెక్కడి సంస్కారంగొప్ప వాళ్లకు రాజకీయవారసునిగా చెప్పుకుని చేసేది ఇదేనావాళ్లు ఇదే నీకు నేర్పారాఅని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు మంగళవారం కమలాపూర్ మండలంలో బిఆర్ఎస్ నేతలు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు విలేకరులతో మాట్లాడుతూఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై రాళ్ల దాడి చేస్తామని కాంగ్రెస్ నాయకుడు ప్రకటించడానికి తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజల కోసం ప్రశ్నిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ప్రశ్నిస్తున్నారుకమలాపూర్ లో సోమవారం జరిగిన మంత్రుల సభలో వారు చెప్పిన అబద్ధాలను సభ వేదికగా ఖండించారుఇందులో తప్పేముంది అని వారు ప్రశ్నించారుప్రజాస్వామ్యంలో తప్పకుండా ప్రశ్నిస్తాంకాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తాం అయితే రాళ్లతో కొడతావా ఎంత ధైర్యం నీకు అని వారు ప్రశ్నించారు. రాళ్లతో కొడితే చూస్తూ ఊరుకుంటామా కౌంటర్ గా నిన్ను చెప్పులతో కొడతాంఉరికించుకుంటూ కొడతాంనియోజకవర్గ పొలి మేరకు అడుగుపెట్టకుండా అంతు చూస్తాంఅని వారు హెచ్చరించారు నువ్వు నిజంగానే రాళ్ల దాడి చేసి చూడునీ బట్టలు హుజురాబాద్ అంబేద్కర్ దగ్గర విప్పి డ్రాయర్ మీద నిలుచోబెడతాం అని వారు సవాల్ చేశారు. పిచ్చిపిచ్చి కూతలు కూయొద్దు అంటూ హెచ్చరించారుపోలీసులకు కాంగ్రెస్ నేతలు ఇస్తున్న రాళ్లతో కొట్టాలన్న స్టేట్మెంట్లు కనిపించడం లేదాఅనిప్రశ్నించారు అడుగడుగునా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అడ్డుకునే పోలీస్ అధికారులు ఎక్కడ అని ప్రశ్నించారు. రాళ్ల దాడి చేస్తామన్న నేతలను వెంటనే కేసుల నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారుకనీసం వార్డు సభ్యునిగా కూడా గెలవని నువ్వుసింహం లాంటి కౌశిక్ రెడ్డి పై రాళ్ల దాడి చేస్తా అంటూ విమర్శలు చేస్తావా అంటూ ప్రశ్నించారుకౌశిక్ రెడ్డి ముందు తొడ కొట్టడం అంటేపోచమ్మ గుడి ముందు పొట్టేలును కట్టేయడమే అని ఎద్దేవా చేశారునువ్వు కాదు కదా నీ జేజమ్మ దిగివచ్చిన కౌశిక్ రెడ్డి వెంట్రుక కూడా పీకలేవని మండిపడ్డారువ్యక్తిగత ఇమేజ్ లేక కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగడు అన్నట్టుగా నియోజకవర్గంలో అధికార పార్టీ పేరు చెప్పుకొని పబ్బం గడుపు నువ్వు కౌశిక్ రెడ్డి పై దాడి చేస్తామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా బి ఆర్ ఎస్ హయాంలో కెసిఆర్ హయాంలోనే జరిగిందన్న విషయం తెలియదా అని ప్రశ్నించారుకౌశిక్ రెడ్డి ఒక పవర్ స్టేషన్ ఆయనను ముట్టుకుంటే మాడి మసైపోతావు అని అన్నారు సర్కస్ లో జోకర్ పాత్ర నీది అలాగే ఉండుఅలాగే కలలు కనునీవు కలలోనే ఎమ్మెల్యేవు జీవితంలో ఏనాడూ ఎమ్మెల్యే కాలేవురాసి పెట్టుకో అనివారు హెచ్చరించారు కౌశిక్ రెడ్డి పేరు వింటేనేనీకు దడ పుడుతుంది మీ గజ్జలు వణుకుతున్నాయిఅసెంబ్లీలో ముఖ్యమంత్రిని నిలదీశారు ప్రభుత్వాన్ని నిలదీశారు మంత్రులను నిలదీశారు. నువ్వెంత నీ లెక్కెంతకౌశిక్ రెడ్డి ని తిడితే పెద్దోన్ని అయిపోతా అనుకుంటున్నావుకానీ వార్డు మెంబర్ కౌన్సిలర్ కూడా కాలేవుఅని విమర్శించారు ప్రెస్ మీట్ లలోజబర్దస్త్ కామెడీ షో డైలాగులు తప్ప నీతో ఊదు కాలదు పీరీలేవదు ఇది హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసుఅనిఅన్నారు ప్రజాస్వామ్యతం గా ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజానాయకుడి పైనే రాళ్లతోదాడి చేస్తామని ప్రకటించినందుకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే ఊరుకునేది లేదని డిమాండ్ చేశారు.

# గడపగడపకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వొడితల ప్రణవ్

● జమ్మికుంట మండల పరిధిలోని 12 గ్రామాల్లో11 లక్షల విలువ చేసే చెక్కుల పంపిణీ

● ప్రతి గడపకు సంక్షేమ పథకాన్ని అందజేస్తా







**జమ్మికుంట ఆగస్టు 11 (ప్రజావాణి)** హుజురాబాద్ నియోజకవర్గంలో జమ్మికుంట మండలంలోని ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాన్ని అందజేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి, పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి, సైదాబాద్, కోరపల్లి, విలాసాగర్, నగురం వావిలాలతనుగుల, గంద్రపల్లి, శాయంపేటమడిపల్లి గ్రామాల్లో 11 లక్షల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను 34 మంది లబ్ధిదారులకు నేరుగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆత్మీయంగా పలకరించికాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి ప్రణవ్ మాకు అండగా ఉండి కష్టకాలంలో మమ్ములను ఆదుకున్నారని లబ్ధిదారులు తెలిపారు అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇంటిఇంటికి వెళ్లి చెక్కులు ఇస్తున్నప్పుడు వారి కష్టాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలను ఆదుకుంటామని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షుడు వీరమనేని పరశురామ్ వివిధ గ్రామాల సర్పంచులుఉప సర్పంచులువార్డ్ సభ్యులుమార్కెట్ డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరాకు అంతరాయం: ఏఈ నరసింహ చారి

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ,ఆగస్టు 11** అడవిదేవులపల్లి మండల పరిధిలోని 33/11 కేవీ కొత్తనందికొండ సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఎల్‌వీ బ్రేకర్ ఎరెక్షన్ పనులు నిర్వహిస్తున్నందున, బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఏఈ నరసింహ చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం,మధ్యాహ్నం 12:00 గంటల నుండి 2:00 గంటల వరకు కొత్తనందికొండ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు నూతన ఎల్‌వీ బ్రేకర్ ఎరెక్షన్ పనులు ఈ విద్యుత్ నిలిపివేతను గృహ, వాణిజ్య,వ్యవసాయ పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు గమనించాలని,పనులు సజావుగా సాగేందుకు అధికారులకు, విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## గుంజేడు ముసలమ్మను దర్శించుకున్న పాపయ్యపేట ఆటో, జీప్ యూనియన్ సభ్యులు



**చెన్నారావుపేట ఆగస్టు 11 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామ ఆటో, జీప్ యూనియన్ సభ్యులు మంగళవారం గుంజేడు ముసలమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. యూనియన్ అధ్యక్షుడు కొత్తపల్లి రాజు, ఉపాధ్యక్షుడు కన్నం విజయ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యూనియన్ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బాలు, సందీప్, రాజేష్, అశోక్, అనిల్, మదర్, సారంగం, రాహుల్, స్వామి,హరిబాబు, విజయ్, అశోక్, సంతోష్, విష్ణు, శ్రీనివాస్, ప్రవీణ్, భాస్కర్ తదితరులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాకు ఇల్లు ఇవ్వకుండా మా నోట్లో మట్టి కొట్టిన కౌశిక్ రెడ్డి



**ప్రజావాణి ఆగస్టు 11** కమలాపూర్ మండలం పేద ప్రజలకు ఇండ్లు ఇవ్వకుండా అడ్డుకున్న కౌశిక్ రెడ్డి కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే రాళ్ల దెబ్బలు తప్పవు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో దొంగ డ్రామాలు చెప్పి ప్రజలకు ఇండ్లు ఇవ్వకుండా అడ్డుకున్నాడు ఎమ్మెల్సీగా వీపుగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఎందుకు పంచలేదు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పంచుతుంటే అబద్ధ ప్రచారాలు చేస్తే నిజం అవుతుందని భ్రమలో ఉన్నాడు మాకు ఇండ్లు ఇవ్వకుండా మా నోట్లో మట్టి కొట్టాడు అని పేద ప్రజలు మన్నెత్తిపోస్తున్నారు నిన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలిస్తుంటే అబద్ధ ప్రచారాలు చేస్తూ పట్టాలి ఇవ్వకుండా అడ్డుకొని మా నోట్లో మట్టి కొట్టాడు అని వాపోయారు

## కార్పొరేట్ కొమ్ముకాస్తూ.. పేదల పొట్ట కొడుతున్నారు: సీపీఐ ఫైర్!



**చెన్నారావుపేట ఆగస్టు 11 ప్రజావాణి** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ పేదల పొట్ట కొడుతోందని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్మియా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించిన సీపీఐ పాదయాత్రకు చెన్నారావుపేటలో ప్రజాశ్రేణులు బ్రహ్మరథం పట్టాయి. ధరల మంట, నిరుద్యోగ సెగలతో సామాన్యుడు నలిగిపోతున్నా కేంద్రానికి పట్టడం లేదని ఆయన ఆక్రోశం వ్యక్తం చేశారు. కేంద్రం మెడలు వంచేలా ఈ నెల 14న శివనగర్ బహిరంగ సభకు జాతీయ నాయకుడు డాక్టర్ కే. నారాయణ వస్తున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'తో కేంద్ర ప్రభుత్వాన్ని కుదిపేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంజాల రమేష్, దండు లక్ష్మణ్, వల్లి ఉల్లా ఖాద్రి, గన్నారపు రమేష్, అక్క పెల్లి రమేష్, గుండె బద్రి, పత్తి అనంతరెడ్డి, గుంపెల్లి మునిశ్వర్, చింతకింది కుమారస్వామి, తాళ్లపల్లి రహేళ, ఓర్స్ రాజు, ఎండి అక్బర్ పాషా, శ్వేత సువర్ణ, మున్ని, చిరంజీవి, గజ్వేల్, శంషాద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## దళితులు అంటే ఇంత చిన్న చూపా ?



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం చిల్లపల్లి గ్రామంలోని 170 సర్వే నెంబర్లు గల ఎస్సీ భూముల గూర్చి ఇటీవల ఎస్సీ కమిషన్కు కలెక్టరేట్లో అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించగా అతి భూములపైన ఎస్సీ కమిషన్కు అప్లికేషన్ పెట్టుకున్నామని అయినా ఇంతవరకు ఇలాంటి గా దానిపై స్పందన లేదని మా దళితులు అంటే అంత చిన్న చూపు అని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్ కుమార్ అన్నారు ఆ రోజు కలెక్టర్ గారికి చెప్పి మా సమస్యను త్వరగా పరిష్కారం చేయాలని చెప్పడం జరిగింది అయినప్పటికీ ఇంతవరకు సంబంధిత రెవెన్యూ అధికారులు గాని కలెక్టర్ గాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు మరి అధికారులకు ఎస్సీ కమిషన్ చెప్పిన గాని ఎస్సీల సమస్యలు పట్టించుకునే తీరిక లేక పోవడం చాలా బాధాకరమని అన్నారు

## తరం మారింది... స్ఫూర్తి రగిలింది!

- చెన్నారావుపేట సిద్ధార్థ గురుకులంలో వ్యసన రహిత విప్లవం





**చెన్నారావుపేట ఆగస్టు 11 ప్రజావాణి** :చెన్నారావుపేట మండల కేంద్రంలో మంగళవారం స్థానిక సిద్ధార్థ గురుకుల ప్రాంగణం వేదికగా 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం నవశకానికి బాటలు వేసింది. యువత వ్యామోహాల వలలో చిక్కుకోకుండా మనోబలం, సకారాత్మక శక్తితో మహోన్నత లక్ష్యాలను ముద్దాడాలని వక్తలు యువతకు దిశా నిర్దేశం చేశారు. దురలవాట్లను తుంచేసి ఆచంచలమైన జీవన విలువలతో సమాజంలో వెలుగు దివ్వెలుగా వెలగాలని పిలుపునిచ్చారు. ఈ యజ్ఞం కేవలం అక్షరాల ప్రతిజ్ఞ కాదు.. తరాన్ని మార్చే సామాజిక పరివర్తన మహోద్యమని చాటి చెప్పారు. భావి భారత నిర్మాతలుగా సకారాత్మక జీవనశైలినే శ్వాసిస్తామని విద్యార్థుల ప్రతిధ్వనించిన సంకల్పం సరికొత్త చరిత్రకు స్వీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమార్, నందకిషోర్, దేవీ,లలిత, దామోదర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలం తెచ్చిన కరువు కాదు, రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు...

- చలివాగు నీటిని విడుదల చేయాలి, పంటలను ఆదుకోవాలి, రైతులను కాపాడుకోవాలి...
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ..
- కాలం తెచ్చిన కరువు కాదు, రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు...
- చలివాగు నీటిని విడుదల చేయాలి, పంటలను ఆదుకోవాలి, రైతులను కాపాడుకోవాలి...
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి





**రేగొండ మండలం ఆగస్టు 11( మన ప్రజావాణి):**రేగొండ మండలం,చెన్నపూర్ X రోడ్డు జాతీయ రహదారి పై రైతులు చలివాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేయాలని చేస్తున్న రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్ని, రైతులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వారితో పాటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.
అనంతరం శాయంపేట మండలం, జోగంపల్లి గ్రామంలోని చలివాగు ప్రాజెక్ట్ మరియు పంపుహౌస్ లను సందర్శించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చలివాగు ప్రాజెక్ట్ తూములు లేపి నీళ్లు వదిలి, ఆయకట్టు ప్రాంత పంట పొలాలకు నీళ్లు ఇయ్యాలని చెప్పి, దాదాపుగా మేము 15, 20 రోజుల నుంచి అడుగుతున్న ఈ ప్రభుత్వానికి చలనం లేదు. చీమ కుట్టినట్టు కూడా అయితలేదు. ఇక్కడి నుంచి మోటార్ల వేసి పైకి నీళ్లు తీసుకుపోతున్నారు, మా పంట పొలాలకు నీళ్లు ఇస్తలేరు కాబట్టి మా రైతులందరూ కూడా ఈరోజు తీవ్రమైనట్టువంటి మనోవేదనలో ఉన్నారు. రైతన్నలు నార్లు పోసి 45 రోజులు అయ్యింది, నార్లు పెరిగి ఉన్నాయి. నీళ్లు ఇస్తే నాటేసుకోవాలి. కానీ ఈ ప్రభుత్వం నీళ్లు ఇవ్వకుండా మీనవేషాలు లెక్కిస్తున్నారు కాబట్టి ఈరోజు చివరిగా ప్రభుత్వానికి హెచ్చరిక చేయడం కొరకు ఈరోజు రాస్తారోకో చేశాం. ఇది ఇంతటితో ఆగదు. తక్షణమే గనక స్థానిక శాసన సభ్యుడు 24 గంటల లోపు నీళ్లు గనక వదలకపోతే, ఎమ్మెల్యే గ్రామాలకు వస్తే నిలదీస్తాం, ఎక్కడికక్కడ నడవకుండా చేస్తాం అని ఈరోజు రైతులు హెచ్చరిక చేస్తున్నారు కాబట్టి, వాళ్ళ డిమాండ్ ప్రకారం తక్షణమే నీళ్లు ఇయ్యాలి, పంట పొలాలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలి. ఈరోజు ప్రభుత్వం ద్వంద విధానాలు అవలంబిస్తున్నది. స్టేషన్ ఘన్పూర్ నియోజక వర్గానికి వారు అక్కడ రైతులకు అఫీషియల్‌గా పంటలు ఇస్తారు, ఇక్కడనేమో మా రైతుల పంట పొలాలు ఎండగోడుతున్నారు, ఇది ఏం ధర్మం, ఇది ఏమి న్యాయం అని చెప్పి రైతులు ప్రశ్నిస్తున్నారు.
ఈరోజు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే,ఖచ్చితంగా 9 పంపులను ఆన్ చేయాలి,9 పంపులు నడిపియ్యాలి,పంట పొలాలకు నీళ్లు ఇయ్యాలి,అందరికీ నీళ్లు ఇయ్యాలి అని కోరుకుంటున్నాం.
మేము రైతులం మా పంట పొలాలు పండాలే,పక్కోలది కూడా పండాలని కోరుకుంట్లాం. కానీ ప్రస్తుతం 5 లేదా 6 పంపులు మాత్రమే నడుస్తున్నాయి, ఎందుకు అంటే రిపేర్ అని ఒకసారి, ఎలక్ట్రిసిటీ ప్రాబ్లం అని కారణాలు చెప్తున్నారు.

9 పంపులు నడిస్తే నెలకు 6 టీఎంసిల నీళ్లు పంపింగ్ అవుతాయి అంటే 6 నెలలకు 36 టీఎంసిలు నీళ్ళు పంపింగు జరిగితే గనక ఎక్కడ కూడా పంట పొలం ఎండదు, తాగునీటి సమస్య రాదు.
కాబట్టి ఇవన్నీ కూడా చేయాలని చెప్పి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. చేయకపోతే ఇయ్యాల ఈ ఒక్క రాస్తారోకో తో ఆగదు. ఈ కార్యక్రమం రేపు ఉంటది, ఎల్లుండి ఉంటది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం దిగి వచ్చే వరకు మా కార్యక్రమం ఉంటది. రైతులను ఏడిపించిన పాలకులు కాలగర్భంలో కలిసిపోయారు. రైతు ఏడిచిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ముందు పడదు. ఇప్పటికే రైతులు ఏడుస్తున్నారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు, రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని ఏద్దేవా చేశారు అని చెప్పి రైతులు గగ్గోలు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి నువ్వు ఏదో కొంగ జపం చేసినట్టు, ఇప్పుడు ఏదో వాన కావాలని యాగాలు చేస్తే వానలు పడవు.
గోదావరి పోతుంటే చూస్తున్నావ్, కృష్ణా ప్రవహిస్తుంటే చూస్తున్నావ్, పంట పొలాలు ఎండిపోతుంటే చూస్తున్నావ్. ఇకనైన ఇప్పటికైనా ప్రభుత్వం మరి సరియైనటువంటి విధానాలు అవలంబించి, పంపులు ఆన్ చేయాలి అని డిమాండ్ చేశారు.

మండలం,చెన్నపూర్ ఇ రోడ్డు జాతీయ రహదారి పై రైతులు చలివాగు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేయాలని చేస్తున్న రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్ని, రైతులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మరియు వారితో పాటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.
అనంతరం శాయంపేట మండలం, జోగంపల్లి గ్రామంలోని చలివాగు ప్రాజెక్ట్ మరియు పంపుహౌస్ లను సందర్శించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చలివాగు ప్రాజెక్ట్ తూములు లేపి నీళ్లు వదిలి, ఆయకట్టు ప్రాంత పంట పొలాలకు నీళ్లు ఇయ్యాలని చెప్పి, దాదాపుగా మేము 15, 20 రోజుల నుంచి అడుగుతున్న ఈ ప్రభుత్వానికి చలనం లేదు. చీమ కుట్టినట్టు కూడా అయితలేదు. ఇక్కడి నుంచి మోటార్ల వేసి పైకి నీళ్లు తీసుకుపోతున్నారు, మా పంట పొలాలకు నీళ్లు ఇస్తలేరు కాబట్టి మా రైతులందరూ కూడా ఈరోజు తీవ్రమైనట్టువంటి మనోవేదనలో ఉన్నారు. రైతన్నలు నార్లు పోసి 45 రోజులు అయ్యింది, నార్లు పెరిగి ఉన్నాయి. నీళ్లు ఇస్తే నాటేసుకోవాలి. కానీ ఈ ప్రభుత్వం నీళ్లు ఇవ్వకుండా మీనవేషాలు లెక్కిస్తున్నారు కాబట్టి ఈరోజు చివరిగా ప్రభుత్వానికి హెచ్చరిక చేయడం కొరకు

ఈరోజు రాస్తారోకో చేశాం. ఇది ఇంతటితో ఆగదు. తక్షణమే గనక స్థానిక శాసన సభ్యుడు 24 గంటల లోపు నీళ్లు గనక వదలకపోతే, ఎమ్మెల్యే గ్రామాలకు వస్తే నిలదీస్తాం, ఎక్కడికక్కడ నడవకుండా చేస్తాం అని ఈరోజు రైతులు హెచ్చరిక చేస్తున్నారు కాబట్టి, వాళ్ళ డిమాండ్ ప్రకారం తక్షణమే నీళ్లు ఇయ్యాలి, పంట పొలాలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలి. ఈరోజు ప్రభుత్వం ద్వంద విధానాలు అవలంబిస్తున్నది. స్టేషన్ ఘన్పూర్ నియోజక వర్గానికి వారు అక్కడ రైతులకు అఫీషియల్‌గా పంటలు ఇస్తారు, ఇక్కడనేమో మా రైతుల పంట పొలాలు ఎండగోడుతున్నారు, ఇది ఏం ధర్మం, ఇది ఏమి న్యాయం అని చెప్పి రైతులు ప్రశ్నిస్తున్నారు.
ఈరోజు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే,ఖచ్చితంగా 9 పంపులను ఆన్ చేయాలి,9 పంపులు నడిపియ్యాలి,పంట పొలాలకు నీళ్లు ఇయ్యాలి,అందరికీ నీళ్లు ఇయ్యాలి అని కోరుకుంటున్నాం.
మేము రైతులం మా పంట పొలాలు పండాలే,పక్కోలది కూడా పండాలని కోరుకుంట్లాం.
కానీ ప్రస్తుతం 5 లేదా 6 పంపులు మాత్రమే నడుస్తున్నాయి, ఎందుకు అంటే రిపేర్ అని ఒకసారి, ఎలక్ట్రిసిటీ ప్రాబ్లం అని కారణాలు చెప్తున్నారు.
9 పంపులు నడిస్తే నెలకు 6 టీఎంసిల నీళ్లు పంపింగ్ అవుతాయి అంటే 6 నెలలకు 36 టీఎంసిలు నీళ్ళు పంపింగు జరిగితే గనక ఎక్కడ కూడా పంట పొలం ఎండదు, తాగునీటి సమస్య రాదు.
కాబట్టి ఇవన్నీ కూడా చేయాలని చెప్పి ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. చేయకపోతే ఇయ్యాల ఈ ఒక్క రాస్తారోకో తో ఆగదు. ఈ కార్యక్రమం రేపు ఉంటది, ఎల్లుండి ఉంటది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం దిగి వచ్చే వరకు మా కార్యక్రమం ఉంటది. రైతులను ఏడిపించిన పాలకులు కాలగర్భంలో కలిసిపోయారు. రైతు ఏడిచిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ముందు పడదు. ఇప్పటికే రైతులు ఏడుస్తున్నారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు, రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు అని ఏద్దేవా చేశారు అని చెప్పి రైతులు గగ్గోలు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి నువ్వు ఏదో కొంగ జపం చేసినట్టు, ఇప్పుడు ఏదో వాన కావాలని యాగాలు చేస్తే వానలు పడవు.
గోదావరి పోతుంటే చూస్తున్నావ్, కృష్ణా ప్రవహిస్తుంటే చూస్తున్నావ్, పంట పొలాలు ఎండిపోతుంటే చూస్తున్నావ్. ఇకనైన ఇప్పటికైనా ప్రభుత్వం మరి సరియైనటువంటి విధానాలు అవలంబించి, పంపులు ఆన్ చేయాలి అని డిమాండ్ చేశారు.

# నేలకొండపల్లిలో యంత్రాంగాల మధ్య సమన్వయ లోపం..!

- మేజర్ గ్రామపంచాయతీలో బీసీ కాలనీ వాసులకు తప్పని తిప్పలు...?
- జాడ దొరకని ఎన్‌ఎస్పీ అధికారులు..?
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి....?
- మంత్రి పొంగులేటి నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో నెలకొన్న దుస్థితి...!
- స్థానికంగా ఉండరు సమస్యలు తెలవదు...?
- నెలవారి జీతాలు మాత్రం నిండుగా....?






**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఆగస్టు 11 మంగళవారం** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సమస్యల కు నెలవు అయిందని పలువురు స్థానికులు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా 14 వ వార్డు బీసీ కాలనీ కి చెందిన పలువురు ఇటీవల జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి గ్రీవెన్స్ లో దరఖాస్తు చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పందించిన పంచాయతీ అధికారులు కలెక్టర్కు ఫిర్యాదు చేసిన వ్యక్తులకు సంబంధించిన పండ్ల చెట్లు పూల మొక్కలు తొలగించినట్లు మన ప్రజావాణి తెలుగు దినపత్రిక పరిశీలనలో తేలింది. అయినప్పటికీ మండల పంచాయతీ అధికారి ఎంపీడీవో తహసీల్దార్ ఆక్రమణలపై ప్రజల సమస్యలపై పెద్దగా స్పందించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలనీవాసులు కాలువ కట్టపై చింతచెట్టు ఉన్న నేపథ్యంలో అక్కడ ఉన్న పక్షులు గుడ్ల గూబలు వ్యర్థాల వలన అనారోగ్యాలకు గురవుతున్నట్లు స్థానిక నేలకొండపల్లి ఎన్‌ఎస్పి అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ సంబంధిత ఎన్‌ఎస్పి అధికారులు చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపిస్తున్న నేపథ్యంలో మన ప్రజావాణి తెలుగు దినపత్రిక నేలకొండపల్లి ప్రతినిధి సమగ్ర ఆధారాలతో వార్తా కథనాలకు స్పందించిన ఫారెస్ట్ అధికారి డానియల్ క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. ఎన్‌ఎస్పి నుండి ప్రతిపాదనలు అందిన తర్వాత ప్రజలకు ఇబ్బంది లేకుండా తొలగిస్తామంటూ బాధితులకు తెలిపారు. ఇప్పటికైనా ఎన్‌ఎస్పి రెవెన్యూ పంచాయతీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి బీసీ కాలనీ వాసుల సమస్యలు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

## పెంబర్తిలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ సమావేశం

- పార్టీ బలోపేతానికి శ్రేణులు కృషి చేయాలి: డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాం రెడ్డి





**హసన్‌పర్తి, ఆగస్టు 11:** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్. అశోక్, ఇన్‌చార్జి ఈర్ల చిన్ని సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాం రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నూతన కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థిపై దాడి ఘటనపై బాలల హక్కుల కమిషన్ సీరియస్

- శ్రీ చైతన్య పాఠ శాల భద్రతా లోపాలపై ఆరా.. సీసీ కెమెరాలు లేకపోవడంపై ఆగ్రహం





**దమ్మాయిగూడ: ఆగస్టు 11. (ప్రజావాణి ప్రతినిధి ):**మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా దమ్మాయిగూడలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఓ విద్యార్థిపై తోటి విద్యార్థులు దాడి చేసిన ఘటనపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తీవ్రస్థాయిలో స్పందించింది. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందా? భద్రతా నిబంధనలు ఎందుకు పాటించలేదు? అనే అంశాలపై కమిషన్ సీరియస్‌గా ఆరా తీసింది. ఈ ఘటనపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అలాగే జవహర్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సైదులుతో మాట్లాడి ఘటనకు సంబంధించిన పరిస్థితులు, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 600 మంది విద్యార్థులు చదువుతున్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల భద్రత కోసం తగిన సీసీ కెమెరాల వ్యవస్థ లేకపోవడంపై కమిషన్ తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్న విద్యాసంస్థలో భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేసింది. విద్యార్థులపై దాడులు, వేధింపులు లేదా ఇతర అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు వాస్తవ పరిస్థితులను గుర్తించేందుకు, బాధ్యులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలకంగా ఉంటాయని పేర్కొంటూ, పాఠశాలలో భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని సూచించింది. ఈ నేపథ్యంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా డీఈవో తక్షణమే ఈ వ్యవహారంపై దృష్టి సారించి, దమ్మాయిగూడ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, పాఠశాల యాజమాన్యం అనుసరిస్తున్న నిబంధనలు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. విచారణలో పాఠశాల యాజమాన్యం నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించింది. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదనే స్పష్టమైన సందేశాన్ని ఈ ఘటన ద్వారా కమిషన్ ఇచ్చినట్లయింది.

# తోటి డ్రైవర్ సోదరుడు చిలగాని బిక్షపతికి ఘన నివాళి

- బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి.. హసన్‌పర్తి ఆటో యూనియన్ సభ్యుల సంతాపం



**హసన్‌పర్తి:** తోటి ఆటో డ్రైవర్ సోదరుడు చిలగాని బిక్షపతి బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆయన మృతికి హసన్‌పర్తి ఆటో యూనియన్ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బిక్షపతి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. బిక్షపతి కుటుంబ సభ్యులకు హసన్‌పర్తి ఆటో యూనియన్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో హసన్‌పర్తి ఆటో యూనియన్ అధ్యక్షుడు తాళ్ల మధు, బోడ రవీందర్, గొర్రె బాబు, బిగుళ్ల రవీందర్, ఇమ్మడి రాజేష్, మట్టెడ శ్రీనాథ్, మేకల కిరణ్, మైస రమేష్, ఆరేపల్లి శ్రీకాంత్, ప్రవీణ్ యాదవ్, ఇసాక్, తాళ్ల సంపత్, బొల్లె రంజిత్, గొర్రె ప్రణయ్ రాజ్ తదితరులు పాల్గొని బిక్షపతి మృతికి నివాళులర్పించారు.

# పోలీసు స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డాగ్‌తో విస్తృత నిఖీలు

- ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు ఎస్ఐ కాంత్రికుమార్




**జమ్మికుంట ఆగస్టు 11 (ప్రజావాణి)**ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కాంత్రికుమార్అన్నారు ఇల్లందకుంట పోలీసు స్టేషన్ పరిధిలోని ఇల్లందకుంట బుజునూర్ సీతంపేట గ్రామంలలో కిరాణా షాపులు హోటల్స్.పాన్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారుఈ సందర్భంగా ఎస్ఐ కాంత్రి కుమార్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయిమత్తు పదార్థాలు విక్రయించినా సేవించినారవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారుయువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారుప్రస్తుత సమాజంలో గాంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారుఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా, సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారువారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - BLR

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 11**మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - BLR నియోజకవర్గంలోని పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...ఈ సందర్భంగా తిప్పర్తి గ్రామంలో నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం
వ్యక్తిగత సహాయకులు ఉగ్గిది శ్రీనివాస్ తండ్రి
ఉగ్గిది పెద్ద మల్లయ్య స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే BLR వారి స్వగ్రామానికి వెళ్లి, పెద్ద మల్లయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించారు...అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు...
అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు ప్రాంతంలో మాజీ కౌన్సిలర్ తూడి అశోక్ రెడ్డి స్వర్గస్తులైన విషయం



తెలుసుకున్న ఎమ్మెల్యే BLR కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు... అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన సానుభూతిని తెలియజేశారు...అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం 43వ వార్డుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు
షేక్ రషీదా బేగం స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న

ఎమ్మెల్యే BLR వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్థివ దేహానికి నివాళులు అర్పించారు... కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.
ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటూ, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి –BLR పేర్కొన్నారు.
వారితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# తరం మారింది... స్ఫూర్తి రగిలింది!

- చెన్నారావుపేట సిద్ధార్థ గురుకులంలో వ్యసన రహిత విప్లవం




**చెన్నారావుపేట ఆగస్టు 11 ప్రజావాణి :**చెన్నారావుపేట మండల కేంద్రంలో మంగళవారం స్థానిక సిద్ధార్థ గురుకుల ప్రాంగణం వేదికగా 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం నవశకానికి బాటలు వేసింది. యువత వ్యామోహాల వలలో చిక్కుకోకుండా మనోబలం, సకారాత్మక శక్తితో మహోన్నత లక్ష్యాలను ముద్దాడాలని వక్తలు యువతకు దిశా నిర్దేశం చేశారు. దురలవాట్లను తుంచేసి ఆచంచలమైన జీవన విలువలతో సమాజంలో వెలుగు దివ్వెలుగా వెలగాలని పిలుపునిచ్చారు. ఈ యజ్ఞం కేవలం అక్షరాల ప్రతిజ్ఞ కాదు.. తరాన్ని మార్చే సామాజిక పరివర్తన మహోద్యమని చాటి చెప్పారు. భావి భారత నిర్మాతలుగా సకారాత్మక జీవనశైలినే శ్వాసిస్తామని విద్యార్థుల ప్రతిధ్వనించిన సంకల్పం సరికొత్త చరిత్రకు స్వీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమార్, నందకిషోర్, దేవీ,లలిత, దామోదర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

- 150 పోస్టులకు వేలాది మంది పోటీ పడటం రాష్ట్రంలో నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం
- డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్

**జమ్మికుంట ఆగస్టు 11 (ప్రజావాణి)**జమ్మికుంట మండల డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం మండల అధ్యక్షులు ఎలుక సాయి కిరణ్ అధ్యక్షతన స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలోనిర్వహించారుఈ సమావేశానికి హాజరైన డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారుకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందనిఆ హామీలను నమ్మి రాష్ట్రంలో మార్పు కోసంకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున కష్టపడ్డారని అన్నారు అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను



నెరవేర్చకుండా ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఆరోపించారుఇటీవల హైడ్రా కేవలం 150 పోస్టుల కోసం నిర్వహించిన నియామక ప్రక్రియకు వేలాది మంది నిరుద్యోగులు పోటీ పడటం రాష్ట్రంలో ఉద్యోగాల కోసం యువత ఎంత తీవ్రంగా ఎదురుచూస్తున్నారో తెలియజేస్తోందన్నారుఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగ యువతపై లాఠీచార్జి చేయడం అత్యంత బాధాకరమైన విషయమని ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసు చర్యలు కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనిఅన్నారుప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని కానీ ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య మాత్రం చాలా తక్కువగా ఉండటంతో యువత తీవ్ర నిరాశకు గురవుతోందన్నారు. ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగులకు ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారునిరుద్యోగ భృతి ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. యువతను కేవలం ఎన్నికల సమయంలో హామీలతో ఆకట్టుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పట్టించుకోకపోవడం సరికాదన్నారురాష్ట్రంలోని నిరుద్యోగ యువత హక్కుల కోసం డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఉద్యోగాల భర్తీ కోసం యువతను సంఘటితం చేసి భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేపడతామని నరేష్ పటేల్ తెలిపారుఈ సమావేశంలో డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు జేస్వంత్,అబ్రార్.మండల నాయకులు బాను,సిద్దార్థ్,రోహిత్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నశంకరం పేటలో హర్ గర్ తిరంగా ర్యాలీ



కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు మంగళవారం రోజున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలో తహశీల్దార్ మాలతి మరియు డిప్యూటీ తహసిల్దార్ ప్రభుదాస్ మరియు ఏఎస్ఐ విట్టల్ హర్ ఘర్ తిరంగా ర్యాలీని ్రపా ర ం బి, ం చ డ ం జరిగింది. జూనియర్ కాలేజ్ మరియు మోడల్ కాలేజ్ మరియు శంకరంపేట హైస్కూల్ విద్యార్థులచే బీజేపీ మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ఉపాధ్యాయ బృందం మరియు మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం ,చిన్నశంకరంపేట హైస్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు మరియు బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మూర్తి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు లు రొండ్ల నరేందర్ రెడ్డి, మండల్ ప్రధాన కార్యదర్శి నైనా బోయిన దశరథం, బీజేవైఎం మండల అధ్యక్షుడు తాటికొండ రవి, బీజేవైఎం నాయకులు సంద్రు మధు, చాకలి మహేందర్ , శివాజీ కిట్టు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కర్రోల స్వామి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల శివశంకర్ , బిజెపి నాయకులు పట్లూరి రామ్ నరేష్, పోతురాజు పోచయ్య, బత్తిని ప్రసాద్, మహేష్, సత్యనారాయణ, బిఖ్య నాయక్, సక్రు నాయక్, మల్గా భూపాల్, విఠల్, శివ, శ్రీకాంత్, గోపాల్ మరియు మండల్ బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ..

- షాద్‌నగర్ 18వ వార్డు పార్కులో షీ టీమ్స్ అవగాహన కార్యక్రమం

**షాద్‌నగర్ ప్రజావాణి ఆగస్టు 11:** మున్సిపాలిటీ 18వ వార్డులో స్థానిక షీ టీమ్స్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్ సహకారం అందించారు. కాలనీ వాసులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి నిమిత్తం వచ్చిన కార్మికులకు కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ షీ టీమ్ ఇన్‌చార్జి సురేష్ గౌడ్, షీ టీమ్ అధికారులు జ్యోతి, శ్రీకాంత్, శేఖర్ మాట్లాడుతూ గుర్తు తెలియని ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు. నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి ఆఫర్లు, డిజిటల్ అరెస్టు, సోషల్ మీడియా మోసాలు వంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని వివరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉంటేనే ఇటువంటి నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులు, మహిళలు, యువత, వృద్ధులకు కూడా ఈ అవగాహనను చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొని షీ టీమ్స్ అందించిన సూచనలను ఆసక్తిగా విన్నారు.



# ఎల్ నినో పరిస్థితుల్లో ఆరుతడి పంటల సాగు మేలు

● వివిధ శాఖల అధికారులు



**ప్రజావాణి,నెల్లికుదురు:** ప్రస్తుత ఎల్ ని నో వర్షాభావ పరిస్థితుల్లో ఆరితడి పంటలు కూరగాయల సాగు చేయడం రైతులకు మేలు చేకూరుతుందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్నతో పాటు వివిధ శాఖల అధికారులు తెలిపారు. నెల్లికుదురు మండలంలోని దరావత్ తండా, (రాజ్య తండా జిపి) బంజర,నెల్లికుదురు గ్రామలలోని పలు వ్యవసాయ క్షేత్రాలను మంగళవారం సందర్శించి కూరగాయలు సాగును,ఆయిల్ పామ్ సాగును పరిశీలించారు. రైతులకు ఎల్ నినో పరిస్తితులలో పంట మార్పిడి చేసి ఆరుతడి పంటలు, కూరగాయల పంటలు సాగు చేయాలని తెలిపారు.మేలైన యాజమాన్య పద్ధతుల పై అవగాహన కల్పించారు. ఉద్యాన శాస్త్రవేత్త డా. ఎ. ప్రశాంత్ రైతులకు ఉద్యాన పంటల సాగులో మెళకువలు తెలియజేశారు. రైతులు ఆధునిక పద్ధతులు (పందిరి సాగు, ట్రెల్లిస్, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫారం పాండు (నీటి కుంటలు – పంట కుంటలు) సేంద్రియ పద్ధతులు, నేచురల్ ఫార్మింగ్, మార్కెటింగ్, తదితర వాటిని రైతులు పాటించాలని తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులకు పరిశ్రమల శాఖ ద్వారా పలు రాయితీలు ఉన్నాయన్నారు. ఇరిగేషన్ అధికారులు, మండల అభివృధి అధికారి సింగారపు కుమార్ మాట్లాడుతూ ఆరుతడి పంటలు,ఆయిల్ పామ్,పసుపు, కూరగాయలు సాగు చేయాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, యం.ఐ. ఇంజనీర్ డి. రాజ కిషోర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పంబళ్ల జ్యోతి






**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు11 (ఎర్దనూర్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఎర్దనూర్ గ్రామంలో సర్పంచ్ పంబళ్ల జ్యోతి దుర్గ ప్రసాద్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పలు గ్రామ సమస్యలలు ప్రజలు సర్పంచ్ దృష్టికి తేవడంతో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ మండల అధికారులు ఏ ఓ ఆసియా బేగం, ఏ ఈ సునీల్ గారు పాల్గొని గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని, అధిక దిగుబడులు వచ్చే పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని, ఏలినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలో వైపు ముగ్గ చూపాలని సూచించడం జరిగింది.

# వైభవంగా పెద్ద పోచమ్మ తల్లి బోనాలు.

● పెద్ద పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్.



**నసురుల్లాబాద్ ఆగస్టు 11 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో మంగళవారము వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వైభవంగా పెద్ద పోచమ్మ తల్లి బోనాల కన్నుల పండుగ జరిగాయి. ఈ వేడుకలలో మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్ స్వయంగా నెత్తిన బోన మెతుకున్నారు. పోతరాజుల విన్యాసాలు యువకులు కేరింతలు డీజే పాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున మహిళలు పసుపు కుంకుమలు వేప మంటలతో అందంగా అలంకరించిన ఒక్క పొద్దులు ఉంటూ బోనాలను తలపై పెట్టుకుని భక్తి శ్రద్ధలతో తరలిరాగా .. వారితో కలిసి ఊరేగింపుగా ఆలయాన్ని చేరుకొని గ్రామంలో నీ గొడ్డు గోదా బాగుంది పాడి పంటల మంచిగా పండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని పెద్ద పోచమ్మ తల్లికి బోనాల నిర్వహించారు అమ్మవారికి భక్తి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హాట్ కామెంట్



బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను సీఎం రేవంత్?రెడ్డి సమక్షంలో కండూవాకప్పుకున్నానని పోచారం తెలిపారు .అయినా నిధులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో పనులు ఆపేశారన్నారు. నిధుల కోసం సీఎం రేవంత్?రెడ్డి (CM Revanth Reddy)ని కలిస్తే.. మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటికి తన ముందే చెప్పారన్నారు. మరుసటి రోజు వారికి ఫోన్? చేస్తే లిఫ్ట్? చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మాటలు మంత్రులు లెక్క చేయడం లేదన్నారు. ఆరు నెలల్లో బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని సీఎం చెబితేనే కండువా కప్పుకున్నానని తెలిపారు. 50 సార్లు ఫోన్ చేశా మంత్రులకు చెప్పినా నిధులు ఇవ్వలేదని మళ్లీ సీఎంను కలిశానని పోచారం చెప్పారు. ఈ సారి వేం నరేందర్?రెడ్డిని పిలిచి నిధులు విడుదల అయ్యేలా చూడాలని ఆయన చెప్పారన్నారు. తర్వాత రోజు వేం నరేందర్? రెడ్డి సైతం ఫోన్? లేపలేదని పేర్కొన్నారు. 50 సార్లు ఫోన్ చేసినా ఫోన్ అటెండ్ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 15.7. కేజీల గంజాయి పట్టివేత...?



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం ప్రాంతానికి రైల్లో గంజాయి వస్తుందనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ సి అండ్ డి టీములు ఖమ్మానికి వెళ్లాయి. మోతి నగర్ సమీపంలో ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో అనుమాన స్పదంగా కనిపించినటువంటి సంచుల్లో ఉన్న గంజాయిని పట్టుకున్నారు.పట్టుకున్న గంజాయిని తూకం వేయగా 15.7 కేజీలుగా ఉందని అంచనా వేశారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 8 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని తీసుకువచ్చిన వ్యక్తులు మాత్రం ఎవరు అనేది తెలియ రాలేదు.దీంతో పట్టుకున్నటువంటి గంజాయిని ఖమ్మం టు ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సి అండ్ డి ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ సి ఐ లు వెంకటేశ్వర్లు నాగరాజులు తెలిపారు.

# సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ వద్దు

- జీవో 641ను వెంటనే రద్దు చేయాలి
- డంపింగ్ యార్డ్‌తో ప్రజారోగ్యం, పర్యావరణానికి తీవ్ర ముప్పు
- జీవో రద్దు చేసే వరకు ప్రజా ఉద్యమం కొనసాగుతుంది
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్ ప్రజావాణి ఆగస్టు 11:** 555కొత్తూర్ మండలం సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో నంబర్ 641ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల భవిష్యత్తులో ప్రజలకు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జేఏసీ ఆధ్వర్యంలో కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే చెత్త నుంచి వెలువడే దుర్వాసన, దుమ్ము, పొగతో పాటు హానికర వాయువుల కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. చెత్తలోని వ్యర్థాలు భూమిలోకి, భూగర్భ జలాల్లోకి చేరితే నీటి కాలుష్యం ఏర్పడి తాగునీరు, వ్యవసాయ భూములు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల ఈగలు, దోమలు, క్రిమి కీటకాలు వంటి వ్యాధి కారకాలు పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించకపోతే భూసారం దెబ్బతినడం, పంటలపై ప్రతికూల ప్రభావం పడటం, పరిసరాల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు. గ్రామాల మధ్య డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో ఆ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సరికాదని అంజయ్య యాదవ్ అన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం కంటే ఏ అభివృద్ధి కార్యక్రమం ముఖ్యమైనది కాదని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో పౌర హక్కుల సంఘాల నాయకులు, జేఏసీ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు, సిద్ధాపూర్ పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. డంపింగ్ యార్డ్ జీవోను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. జీవో నంబర్ 641ను రద్దు చేసే వరకు ప్రజా ఉద్యమం కొనసాగుతుందని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# ఎత్తొండ క్యాంప్‌లో ఉచిత జనరల్ వైద్య శిబిరం.

● గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు,మందుల పంపిణీ.
● స్టార్ హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ సర్పంచ్.




**కోటగిరి/ప్రజావాణి:**–కోటగిరి మండలంలోని ఎత్తొండ క్యాంప్ గ్రామంలో మంగళవారం స్టార్ హాస్పిటల్ కోటగిరి సౌజన్యం తో గ్రామ సర్పంచ్ గైని వీరమణి అర్జున్ అధ్యక్షతన ఉచిత జనరల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంప్లో స్టార్ హాస్పిటల్ డాక్టర్లు గణేష్,మాధురి గ్రామస్తులకు క్షుణ్ణంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.వివిధ ఆరోగ్య సమస్యలపై సూచనలు చేసి చిన్నపాటి అనారోగ్య సమస్య ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అలాగే క్యాంపులో షుగర్,బీపీ పరీక్షలు నిర్వహించి ఫలితాల ఆధారంగా బాధి తులకు తగు జాగ్రత్తలు,ఆహార నియమాలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గైని వీరమణి అర్జున్ మాట్లాడుతూ. గ్రామంలో ఉచితంగా జనరల్ హెల్త్ క్యాంప్ నిర్వహించిన స్టార్ హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్యాంపులు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో అవసరమని అన్నారు.అనంతరం స్టార్ హాస్పిటల్ యాజమాన్యం,సిబ్బం దికి గ్రామ సర్పంచ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉప సర్పంచ్ కోనేరు తరుణ్ సాయి తేజ,వార్డు మెంబర్లు ఇక్బాల్,రాములు,జమీర్, సునీత,రాజేశ్వరి,గ్రామ పెద్దలు,గ్రామస్తులు,స్టార్ హాస్పిటల్ కోటగిరి సిబ్బంది పాల్గొన్నారు.

# భూ వివాదంలో రైతుకు న్యాయం చేయాలి!

● కేసముద్రం తహసీల్దార్ కార్యాలయం వద్ద యువకుడు, వీరేష్ ఆత్మహత్యాయత్నం.. రెవెన్యూ అధికారుల తీరుపై ప్రశ్నలు.







**కేసముద్రం, ఆగస్టు 11, ప్రజావాణి.** భూమి వ్యవహారంలో తలెత్తిన వివాదంతో ఓ యువకుడు కేసముద్రం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. భూమి విక్రయ ఒప్పందం, అడ్వాన్స్ డబ్బుల చెల్లింపు విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.బాధితుల కథనం ప్రకారం.. నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన పరకాల అమృత, చిన్న కొమురయ్యకు సంబంధించిన భూమి విక్రయానికి ఓ వ్యక్తితో ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. రూ.16 లక్షలకు భూమిని విక్రయించేందుకు అంగీకరించి, ముందుగా రూ.లక్ష అడ్వాన్స్‌గా తీసుకున్నట్లు పేర్కొన్నారు.అనంతరం కుటుంబ సభ్యుల అభ్యంతరాలు, ఇతర కారణాలతో భూమిని విక్రయించలేమని చెప్పడంతో తీసుకున్న మొత్తాన్ని తిరిగి ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలిపారు.అయితే అడ్వాన్స్ డబ్బుల విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తిందని బాధితులు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించిన సమయంలో యువకుడు తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వారు తెలిపారు.భూమి యజమానుల అభ్యంతరాలు, భూ విక్రయానికి సంబంధించిన ఒప్పందం, అడ్వాన్స్ డబ్బుల లావాదేవీలు, అందుబాటులో ఉన్న పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. రైతు కుటుంబం తమ భూమి విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ఇరువర్గాలను పిలిచి వాస్తవాలను తెలుసుకుని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ ఘటనకు దారితీసిన అసలు కారణాలపై రెవెన్యూ, పోలీసు అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. భూమికి సంబంధించిన రికార్డులు, ఒప్పంద పత్రాలు, డబ్బుల లావాదేవీలను పరిశీలించి ఎవరి వాదనలో వాస్తవం ఉందో తేల్చాలని స్థానికులు కోరుతున్నారు. రైతుకు అన్యాయం జరగకుండా, చట్టపరమైన ఆధారాల ప్రకారం సమస్యను పరిష్కరించాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేస్తోంది.

# వ్యవసాయ క్షేత్రంలో పాఠశాల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

● రైతు శ్రమ, వ్యవసాయ విధానాలపై విద్యార్థులకు అవగాహన





**షాద్‌నగర్ ప్రజావాణి ఆగస్టు 11:** నియోజకవర్గంలోని కొందరు మండలంలో ఉన్నటువంటి శ్రీరంగాపూర్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో విద్యార్థుల పరిశీలన వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు స్థానిక కృష్ణవేణి పాఠశాలకు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులు శ్రీరంగాపూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో ఈ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.

శ్రీరంగాపూర్ గ్రామ రైతు, సర్పంచ్ రమేశ్, డిప్యూటీ సర్పంచ్ సయ్యద్ ముస్తఫా సహకారంతో విద్యార్థులను వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు పంటల నాట్ల దశ నుంచి దిగుబడి వరకు జరిగే వివిధ వ్యవసాయ ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులు సాగులో ఎదుర్కొంటున్న సమస్యలు,వారి శ్రమ,కష్టనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు నేల రకాలు, వ్యవసాయ పనిముట్లు, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల వినియోగం తదితర అంశాలను వివరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ భారతదేశానికి వ్యవసాయమే ప్రధాన ఆధారమని, దేశ ఆర్థిక వ్యవస్థలో రైతుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించడం కంటే క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా చూపించడం ద్వారా విద్యార్థులు విషయాలను సులభంగా, త్వరగా అర్థం చేసుకోగలరని తెలిపారు. సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో భారతదేశం ప్రథమ స్థానంలో ఉందని పేర్కొన్నారు.డిప్యూటీ సర్పంచ్ సయ్యద్ ముస్తఫా మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు దేశానికి వెన్నెముకలాంటి వారని అన్నారు. వ్యవసాయం ప్రాధాన్యత, రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, వారి శ్రమ విలువను విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కళ్ళు మండుతున్నాయా కౌశిక్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకుల్లారా?



**ప్రజావాణి ఆగస్టు 11** గత పదేళ్ల రాక్షస పాలనలో ఒక పేదోడికి కూడా సొంతింటి కల నెరవేర్చని దద్దమ్మలు మీరు! కానీ ఈరోజు కమలాపురం మండలంలో ఏకంగా 402 మంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మంత్రులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ గార్ల పంపిణీ చేసి పేదోడికి అండగా నిలబడుతున్నారు ప్రజా ప్రభుత్వం పేదలకు ఈ స్థాయిలో న్యాయం చేస్తుంటే అది చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలడానికి కౌశిక్ తో పాటు టిఆర్ఎస్ నాయకుల కు సిగ్గు లేదా!

పదవుల కోసం కక్కుర్తి పడి కేటీఆర్ కు డ్రైవర్గా బౌన్సర్ గా ఊడిగం చేసి చరిత్ర కౌశిక్ రెడ్డి ది! నియోజకవర్గ ప్రజలను గాలికి వదిలేసి ఎన్నికల అప్పుడు ఓట్లు వేయకపోతే మందు తాగి చస్తానని ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి కౌశిక్ రెడ్డి కి గాని ఆయనకు వంత పాడుతున్న టిఆర్ఎస్ నాయకులకు గాని నైతికత గురించి మాట్లాడే అర్హత ఉందా అలాంటి దిగజారుడు రాజకీయాలు చేసే మీరు బల్మూర్ వెంకట్ గారి గురించి మాట్లాడమా బల్మూరు వెంకట్ మీ లాగా పదవుల కోసం అడ్డదారులు తొక్కి పూటకో పార్టీ మార్చిన అవకాశవాది కాదు ఒక విద్యార్థి ఉద్యమ నాయకుడిగా ప్రస్తావం మొదలుపెట్టిన మీ అహంకారపు దొరల అరాచక పాలనపై అలుపెరుగని పోరాటం చేసి అంచలంచలుగా ఎరిగిన నికాసులైన నాయకుడు కోట్లాదిమంది ప్రజలు యువత గొంతుకగా నిలబడి ఈరోజు ఈ స్థాయికి వచ్చాడు

ఖబర్దార్ కౌశిక్ రెడ్డి ఖబర్దార్ వి ఆర్ ఎస్ నాయకుల్లారా

ఇది మీ దొరల గడీల పాలన కాదు పేదలకు పట్టాలిస్తున్న ప్రజా ప్రభుత్వం విమర్శించే ముందు మీ స్థాయి మీ గత చరిత్ర ఏంటిదో గుర్తుంచుకుంటే మంచిది కౌశిక్ రెడ్డి... నీకు నిజంగా ప్రజల మద్దతు ఉంటే దమ్ముంటే నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎలక్షన్లో బరిలోకి రా! మళ్లీ ఎన్నికలకు వచ్చే దమ్ము నీకుందా! ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో అప్పుడు తేల్చుకుందాం!!

# ఇక ఆగేదిలేదు.. రోడ్డు పూర్తయ్యే వరకు పోరాటమే!

- కౌకొండ క్రాస్‌లో కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక
- పూర్తయ్యే వరకు పోరాటం ఆపేది లేదు.. కౌకొండ క్రాస్ వద్ద కాంగ్రెస్ నాయకుల నిరసన

**నడికూడా ఆగస్టు 11ప్రజావాణి** కౌకొండ, ఆగస్టు 11: కౌకొండ డాంబర్ రోడ్డు పనులు గత మూడేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోవడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కౌకొండ క్రాస్ వద్ద నిరసన చేపట్టారు.మూడేళ్లుగా రోడ్డు పనులు సగంలోనే నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. గుంతలు, గతుకులతో నిండిన రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని పేర్కొన్నారు.

రోడ్డు పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే స్వయంగా ఆదేశించినప్పటికీ.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామస్థులు పలుమార్లు కాంట్రాక్టర్‌ను సంప్రదించినా పనులు ప్రారంభించకపోవడం దారుణమన్నారు.



ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కౌకొండ క్రాస్ వద్దకు చేరుకుని రోడ్డు పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ వాహనాలను అడ్డుకుని నిరసన తెలిపారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కేవలం కాంట్రాక్టర్‌కు సంబంధించిన వాహనాలను మాత్రమే నిలిపివేసినట్లు తెలిపారు.



కాంట్రాక్టర్ శ్రీనివాస్ యాదవ్ వెంటనే కౌకొండకు చేరుకుని రోడ్డు పనులు ప్రారంభించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. పనులు ప్రారంభించే వరకు వాహనాలను కదలనిచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజల సమస్య పరిష్కారమయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.నిరసనలో పాల్గొన్నవారు: పేర్వాల భాస్కర్‌రావు, ముక్కెర సురేష్, పేర్వాల లింగయ్య, మోర్తాల రాజు, మేకల చిరంజీవి, మేకల కుమారస్వామి, మహమ్మద్ లాల్, పేర్వాల వినయ్, మహమ్మద్ హైదర్, మేకల స్వామి, మేకల రవి,( నాయకుడు,)కుసుమ రామకృష్ణ, చుక్క కుమారస్వామి, మేకల రఘుపతి, పేర్వాల బాబురావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానానికి వ్యతిరేకంగా ఢిల్లీలో మాల సంఘాల జేఏసీ ధర్నా

- కేంద్ర మంత్రి బండి సంజయ్,
- ఎంపీ మల్లు రవిని కలిసిన నాయకులు

**సిద్దిపేట ఆగస్టు 11 (ప్రజావాణి):**ఎస్సీ వర్గీకరణ, కక్షపూరిత రోస్టర్ విధానం వల్ల మాల కమ్యూనిటీకి జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ, మాల స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహిస్తున్నారు. మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందల భాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన మాల సంఘాల నాయకులు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం అమలుతో మాల కమ్యూనిటీ విద్య, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మాలల జనాభాను తక్కువగా చూపుతూ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. గత 16 నెలల్లో విడుదలైన 14 ఉద్యోగ నోటిఫికేషన్లలో 10 నోటిఫికేషన్లలో మాలలు, ఇతర 25 ఉప కులాలకు ఒక్క ఉద్యోగం కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గంలోని దాదాపు 58 కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రికి వినతి

ధర్నా అనంతరం మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందల భాస్కర్, గౌరవ చైర్మన్ చెరుకు రామచంద్ర ఆధ్వర్యంలో నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిని ఢిల్లీలో కలిశారు. రాష్ట్రంలో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని, రోస్టర్ విధానం కారణంగా ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న పరిస్థితిని వారి దృష్టికి తీసుకెళ్లారు. మాలల జనాభాను రాష్ట్ర ప్రభుత్వం తక్కువగా చూపడాన్ని ఖండించాలని, మాలలకు 7 శాతం రిజర్వేషన్





కల్పించాలని కోరారు.మాల సంఘాల నాయకుల డిమాండ్లపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. మాలల డిమాండ్లు న్యాయమైనవని, వారికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

జాతీయ స్థాయికి ఉద్యమం గత 16 నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని మాల సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. దీంతో సమస్యను జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలిసి తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను వివరించనున్నట్లు వెల్లడించారు.అలాగే ఢిల్లీలోని వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, కేంద్ర మంత్రులను కలిసి మాల కమ్యూనిటీకి జరుగుతున్న అన్యాయాన్ని వివరించనున్నట్లు తెలిపారు.రాజ్యాంగబద్ధంగా





తమకు దక్కాల్సిన హక్కులు, అవకాశాలు సాధించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మాల సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ మంత్రి నర్సింహ, వైస్ చైర్మన్లు తుమ్మ శ్రీనివాస్, సేపూరి ప్రణయ్, మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్, తాలూకా అనిల్, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గోపాజు రమేష్, పామబల సుధాకర్, ఆనంద్, పండుగ భానుతేజ, బత్తుల రమేష్, చీమలదారి నాగేశ్వరరావు, డబ్బా రాములు, కాంచమి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం

- మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్
- రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్

**షాద్ నగర్ ప్రజావాణి ఆగస్టు11:**ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో అమరులైన వారి ఆశయ సాధన కోసం మాల మహానాడు నిరంతరం పోరాడుతుందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహేష్ అన్నారు అన్నారు.మంగళవారం హైదరాబాద్ లోని దేశోద్ధారక భవన్‌లో మాల మాల అమరవీరుల సంస్మరణ సభఈ సందర్భంగా మాల అమలవీరులు 1997 ఆగస్టు 11న ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా శాంతియుత నిరసన చేపట్టిన మాలలపై జరిగిన పోలీసుల దాడిలో పానంగి శేషయ్య, గోపతోటి నారాయణ తదితరులు అమరులయ్యారని గుర్తుగా మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉద్యమంలో అనేక మంది మాల ఉద్యమకారులు ప్రాణత్యాగం చేశారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు విద్యా, ఉద్యోగ



అవకాశాల్లో నష్టం జరుగుతుందని ఆయన ఆరోపించారు. రోస్టర్ పాయింట్లను తక్షణమే సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు న్యాయపరంగానూ, ప్రజాక్షేత్రంలోనూ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.మాల మహానాడు మహేష్ మాట్లాడుతూ ..

దళితులు ఐక్యంగా ఉండకూడదనే ఉద్దేశంతోనే పాలకవర్గాలు వర్గీకరణను ముందుకు తెచ్చాయని ఆరోపించారు. వర్గీకరణ వల్ల దళితుల మధ్య విభేదాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఆర్థిక ప్రాతిపదికన చేపట్టిన వర్గీకరణను పునఃపరిశీలించి తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కార్యదర్శి జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి వర్గీకరణ వల్ల మాల విద్యార్థులకు మాల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే మాల విద్యార్థులు ఉద్యోగులు తమ తమ వంతుగా వర్గీకరణకు వెళ్తే వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఘంటాపదంగా తెలియజేశారు, వర్గీకరణ పోరాట ఉద్యమంలో అసువులు బాసిన మాలవరులకు నివాళులర్పిస్తూ మరల కోసం మాలల ఆశయ సాధన కోసం కృషి చేసిన అమరులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు టౌన్ అధ్యక్షులు కురిమిద్య శీను, శ్రీనివాస్, శివ, తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు

# బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి చిహ్నాం

- ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- వీర్లపల్లి,చెర్ల అంతిరెడ్డి గూడ, మజీద్ మామిడిపల్లి బోనాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్ నగర్ ప్రజావాణి ఆగస్టు 11:**తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది అని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా నందిగామ మండలంలోని వీర్లపల్లి,చెర్ల అంతిరెడ్డి గూడ, మజీద్ మామిడిపల్లి బోనాల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీర్లపల్లి సర్పంచ్ పాండు,మొదలగుడ సర్పంచ్ పెంద్యాల అరుణ రాజు,మామిడిపల్లి మాజీ ఎంపీటీసీ కాట్న రవీందర్,వీర్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,అపరెడ్డి గూడ మాజీ సర్పంచ్ జేకే నరసింహ,మొదలగుడ ఉపసర్పంచ్ విక్రం రెడ్డి, వార్డ్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,వీర్లపల్లి,చెర్ల అంతిరెడ్డి గూడ, మజీద్ మామిడిపల్లి గ్రామాల,పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాలం- జర పైలం..

- విష సర్ఫాలతో పొంచి ఉన్న ప్రమాదం...
- పాముకాటుకు ఆకు పసరును వాడకూడదు...
- అప్రమత్తతే రైతులకు శ్రీరామరక్ష...
- పాము, తేలు కాటు మందులను పిహెచ్ సి, సిహెచ్ సి లలో అందుబాటులో ఉంచాలి...





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగష్టు 11(ప్రజా వాణి )**అసలే వర్షాకాలం, ఆపై ముమ్మరంగా కొనసాగుతున్న వ్యవసాయ పనులు, దీనికి తోడు ఇది పాముల కాలం.వేరసి రైతన్నకు విససర్పాలతో పొంచి ఉన్న ప్రమాదం.వర్షాకాలంలో వ్యవసాయ పనుల్లో తలమునకలైన రైతులు గతంలో పాము కాటుకు గురై తమ నిండు ప్రాణాలు కోల్పోయారు.గిరిజన తండాల్లో,పల్లె ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి. ఇంటి పరిసరాల్లో అపరిశుభ్రత ఉండటంతో విష సర్పాలకు ఆవాసాలుగా మారుతాయి. నీటి నిల్వ గుంతలు, చెట్ల పొదలు ఉండడం వలన, పురుగులు,కప్పలు, ఎలుకలు వస్తుంటాయి. దీంతో అవి ఉన్నచోటికి పాములు వస్తుంటాయి. ఇంటి చుట్టూ వర్షాల కారణంగా పెరిగిన మొక్కలను,గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలి.పాము కాటు ఘటనలు జూన్ నుంచి అక్టోబరు మధ్య అధికంగా జరుగుతున్నాయి.బాధితుల్లో వ్యవసాయ కూలీలే ఎక్కువగా ఉంటున్నారు.సకాలంలో వైద్యం అందక వీరిలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు.భారతదేశంలో కనబడే 300 జాతుల పాములలో విషపూరితమైనవి 50 జాతులు.ఈ పాములలో కొన్ని మాత్రమే మనిషి ప్రాణాన్ని తీయగలవు.కట్లపాము, తాచుపాము,రక్తపింజర, చిన్నపింజర ప్రమాదకరమైన పాములు. కట్లపాము కాటేస్తే బాధితుడికి దోమ కుట్టినట్లు కూడా ఉండదు. నాగుపాము కాటేస్తే భరించలేనంత నొప్పి వస్తుంది. రక్తపింజర కాటేస్తే వాపు,బొబ్బలు వస్తాయి. ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ డబ్లు హెచ్ ఓ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా 50 లక్షల పాముకాట్లకి ప్రజలు గురవుతున్నారు. వీటిలో 27 లక్షలు విషసర్పాలు వేసే కాట్లు. పాము కాటుకు గురైన వ్యక్తి నడవడం,పరిగెత్తడం వంటివి చేయకుండా విశ్రాంతి తీసుకోవాలి.వెంటనే వైద్యులను సంప్రదించాలి. పాము కాటుకు ఆకు పసరును వాడకూడదు. పాము,తేలు కాటుకు మందులను ప్రతి పీహెచ్ సి,సిహెచ్ సి లలో అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ వైద్యులు స్థానికంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రజలు, ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

# మానవత్వానికి చేయూత.

- గాడిపల్లి అనుఫ్
- అనాధ కుటుంబానికి ఆర్థిక సహాయం.
- మాతా శిశు సంరక్షణ కేంద్రంలో రోగుల కుటుంబ సభ్యులకు అల్పాహారం
- చికిత్స పొందుతున్న,బాలింతలకు, పేషెంట్లకు పండ్లు బ్రెడ్ పంపిణీ.





**సిద్దిపేట ఆగస్టు 11 ( ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో గాడిపల్లి భాస్కర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గారి తనయుడు గాడిపల్లి అనూప్ గారి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.. మహంకాళి దేవాలయంలో వేద బ్రాహ్మణుల చేత పూజలు నిర్వహించడం జరిగింది.పద్మశాలి కుల దైవమైన మార్కండేయని దేవాలయంలో ఐదుగురు బ్రాహ్మణోత్తములచేత పూజలు నిర్వహించి, మార్కండేయులు ఆశీస్సులు పొందడం జరిగింది. తదుపరి సీతారామ ఉమామహేశ్వరి దేవాలయంలో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది . తదుపరి మాతా శిశు సంరక్షణ కేంద్రం గజ్వేల్ హాస్పిటల్లో పేషెంట్ కుటుంబీకులకు అల్పాహారం ఏర్పాటు చేయబడింది. తదుపరి చికిత్స పొందుతున్న బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, పేషెంట్లకు, సుమారు 55 మందికి పండ్లు, బ్రెడ్డు , పంపిణీ చేయడం జరిగింది. గత కొన్ని రోజులుగా క్రింద నిరుపేద పద్మశాలి సిరిగాద యాదగిరి (57)గజ్వేల్ అనారోగ్యంతో చనిపోవడం వల్ల కుటుంబానికి అండగా నిలవడానికి మనోధైర్యం ఇచ్చిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సేవా సంఘం అండగా ఉంటుంది అని మాట ఇవ్వడం జరిగింది. అదే మాట ప్రకారం ఈరోజు సిద్దిపేట జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్ గారి జన్మదిన సందర్భంగా వారికి ఇంటికెళ్లి కుటుంబ సభ్యుల మధ్య పుట్టినరోజు జరుపుకొని వారికి నిత్యవసర వస్తువులు, అత్యవసర అవసరాలకు 5000 రూపాయలు ఇచ్చి, భవిష్యత్తులో కూడా ఎటువంటి సహాయ కావాలన్నా మేము అండగా ఉంటామని మనోధైర్యం ఇచ్చి భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షులు బోల్లిబత్తుల దేవదాస్ ,చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం నుండి రాజేశం , పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారాశీ,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు తలకుకుల ప్రేమ్ కుమార్, మార్కండేయ దేవాలయం అధ్యక్షులు గడ్డమీద ఆంజనేయులు, పద్మశాలి కుల పెద్దలు ఆడెపు బాలచంద్రం, స్వర్గం చంద్రం,స్వర్గం రాములు, పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లం రాజు, చేనేత యువజన సంఘం ఉపాధ్యక్షులు వల్లందాసు సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు నర్సింలు ,యువజన సంఘం సహాయ కార్యదర్శి రాచకొండ మహేష్, కార్యవర్గ సభ్యులు చంద్రమౌళి, మంగల్ పల్లి సత్యనారాయణ, షేర్ల భాస్కర్, నల్ల శివకుమార్, దేవసాని పోశెట్టి, పద్మశాలి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# పంచాయతీ తీర్మానం తర్వాతే పనులు చేపడతా సర్పంచ్ గోపాల్

- ఎంపీఓ రవీందర్ రెడ్డి చొరవతో గ్రామస్తుల సమక్షంలో నిర్ణయం
- నరికిన చెట్ల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచన




**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 11 (పోసానిపేట్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** పోసానిపేట గ్రామంలోని పల్లె ప్రగతి వనంలో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా చెట్లను నరికిన అంశంపై మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) రవీందర్ రెడ్డి చొరవతో గ్రామంలో సమావేశం నిర్వహించారు. గ్రామ సెక్రెటరీ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో ఈ అంశంపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ ఇకపై గ్రామంలో చేపట్టే పనుల విషయంలో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటానని, గ్రామపంచాయతీ తీర్మానం చేసిన తర్వాతే పనులు చేపడతానని తెలిపినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. పల్లె ప్రగతి వనంలో నరికిన చెట్ల ద్వారా వచ్చిన డబ్బులను గ్రామపంచాయతీకి అందజేయాలని ఎంపీఓ రవీందర్ రెడ్డి సూచించారు. అలాగే నరికిన చెట్ల స్థానంలో కొత్త మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకు సర్పంచ్ గోపాల్ అంగీకరిస్తూ, నరికిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతి పనిని గ్రామపంచాయతీ తీర్మానం, సభ్యుల సమన్వయంతో చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో గ్రామ సెక్రెటరీ, ఉప సర్పంచ్, వార్డు

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు హుండీ ఆదాయం 1.24 లక్షలు



**పెనుగంచిప్రోలు ఆగష్టు 11 మన ప్రజావాణి** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈరోజు హుండీ లెక్కింపు జరిగినది,73 రోజులకు గాను శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సాధారణ ఖాతా ద్వారా 1,24,23,463/- రాగా మిశ్రమ బంగారం:-34 గ్రాములు,మిశ్రమ వెండి:-520 గ్రాములు వచ్చింది అని,విదేశీ కరెన్సీ USA:-46 డాలర్స్,20 యూనం లు,5 డైర్హామ్స్,5 యూరో లు వచినవి అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ప్రకటన చేశారు, ఈ హుండీ లెక్కింపులో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి లక్ష్మీనారాయణ శెట్టి, డిప్యూటీ కమిషనర్ మరియు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి జి.వి.డి.యన్.లీలా కుమార్, ధర్మకర్తల మండల చైర్మన్ చుంచు రమేష్, ధర్మకర్తల మండల సభ్యులు,దేవస్థాన సిబ్బంది మరియు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# టేకుల బోరు గ్రామంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమం చేయడం జరిగింది




**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 11:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజవర్గ కూనవరం పంచాయతీ టేకులబోరు గ్రామం 11 వార్డు లో బూత్ నంబరు 326 లో గౌరవ ముఖ్య మంత్రి వర్యులు ఆదేశాలు మేరకు ఈ రోజు ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వం రెండు యల పరిపాలనలో విజయవంతం గా అమలు పరుస్తున్న సూపర్ సిక్స్ అమిలను అలాగే అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ రెండు ఎల పాలనలో విజయవంతం గా ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వంకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భూతు.. ఇంచార్జ్ కట్టం రమేష్ .. గ్రామం శాఖ ఉపాధ్యక్షుడు.. ఎడ్ల వెంకటేష్.. టీడీపీ సీనియర్ నాయకులు బండారు శివయ్య..కట్టం వెంకటేష్ ..టీడీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# పలాస జంట పట్టణాల్లోనీ హోటళ్ళు ఫాస్ట్ ఫుడ్ షాపులల్లో

- ఆహార విక్రయాలకు అనుమతి లేకుండా అమ్మకాలు జరుగుతున్నాయి
- జాడ లేని ఆహార నియంత్రణ అధికారులు








**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస మున్సిపాలిటీ పరిధిలో నీ పలాస జంట పట్టణాల్లో నీ కొన్ని హోటల్ తో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు లోని వంటలు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం మార్కెట్లో ఆహార పదార్థాల బిజినెస్ ఊపందుకుంటుంది. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు అనుభవం లేని చెఫ్‌లను పెట్టుకొని పలు రెస్టారెంట్లు, హోటల్ వారు ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. ఆహార పదార్థాల విక్రయించే హోటళ్లు, రెస్టారెంట్లు, పలు దుకాణాలకు, ఆహార భద్రత అధికారుల నుంచి పలు అనుమతులు పొందాలి. అయితే ఈ అనుమతులకు విరుద్ధంగా కొందరు ఇష్టారాజ్యంగా ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని సంపాదనే ధ్యేయంగా నాణ్యతలేని పదార్థాలు విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని పక్కనపెట్టి క్యాష్ చేసుకుంటున్నారు. కర్రీ పాయింట్లు, దాబాలు, రెస్టారెంట్లు, భోజన హోటల్లు, టిఫిన్ హోటళ్లకు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంటే వీటిపై చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తము అవుతున్నాయి. ఇప్పటికైన జిల్లా అధికారులు జోక్యం చేసుకొని న్యాయము చేయాలని బాదితులు కోరుతున్నారు..

# నడికూడలో పూర్తిస్థాయి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయకుంటే సీఎం రేవంత్ రెడ్డి పరకాల పర్యటనను అడ్డుకుంటాం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు





**నడికూడా ఆగస్టు 11ప్రజావాణి** నడికూడ మండల కేంద్రంలో పూర్తిస్థాయి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. 2018లో నడికూడ మండలం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మండల కేంద్రంలో పూర్తిస్థాయి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నడికూడ మండలంపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. నడికూడ మండలంలోని కంటాత్మకూర్, కౌకొండ, రామకృష్ణాపూర్, సర్వాపూర్ గ్రామపంచాయతీలు ఇప్పటికీ ఇతర పోలీస్ స్టేషన్ పరిధిలో కొనసాగుతున్నాయని తెలిపారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు చిన్నచిన్న ఫిర్యాదుల కోసం సైతం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అత్యవసర సమయాల్లో పోలీసు సేవలు సకాలంలో అందక మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మండల ప్రజల భద్రత, మహిళల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నడికూడ మండల కేంద్రంలో వెంటనే పూర్తిస్థాయి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ప్రజల హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ప్రజా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. నడికూడ మండలంలో పూర్తిస్థాయి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాల పర్యటనను అడ్డుకుంటామని డా. పగడాల కాళీ ప్రసాద్ రావు స్పష్టం చేశారు. ధర్నా కొనసాగుతున్న సమయంలో పరకాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డా. పగడాల కాళీ ప్రసాద్ రావుతో ఫోన్‌లో మాట్లాడి, నడికూడ మండలంలో పూర్తిస్థాయి పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో బీజేపీ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. -ఈ కార్యక్రమం లో మండల పతాధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వాహనదారులు ట్రాపిక్ నియమాలు పాటించాలి

- ప్రజల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా వాహన తనిఖీలు
- గార్ల-బయ్యారం సిఐ ఎల్. రవీందర్




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,ఆగష్టు 11(ప్రజా వాణి)**గార్ల మండల పరిధి,సత్యనారాయణపురం క్రాస్ రోడ్డు వద్ద గార్ల-బయ్యారం పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ పత్రాలు,పొల్యూషన్, ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గార్ల బయ్యారం సీఐ ఎల్. రవీందర్ మాట్లాడుతూ,సరైన నెంబర్ ప్లేటు లేని,నకిలీ నెంబర్ ప్లేట్లను కలిగి ఉన్న లేదా వాటిని మడిచి అస్పష్టంగా ఉంచిన వాహనాలను సీజ్ చేస్తామన్నారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు,గంజాయి లేదా ఇతర రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు. రహదారిపై వస్తున్న ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి,వాహనదారుల లైసెన్స్ లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా తనిఖీలు,అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించి హెల్మెట్ ను అలవాటుగా మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్,ఆర్ సి,పొల్యూషన్, ఇన్సూరెన్స్ పత్రాలను కలిగి ఉండాలన్నారు. ఈ వాహనాల తనిఖీలో గార్ల ఎస్సై బి. సాయికుమార్, బయ్యారం ఎస్సై ప్రశాంత్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 70 ఏళ్ల చరిత్ర... జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం... టీయూడబ్ల్యూజే--ఐజేయూదే

- జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పనిచేయాలి: రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ ఫైజల్





**పటాన్చెరువు, ఆగస్టు 11 (ప్రజావాణి):**జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా, సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్--ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ ఫైజల్ అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే--ఐజేయూ విస్తృత స్థాయి సమావేశం రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫైజల్ మాట్లాడుతూ 70 ఏళ్ల చరిత్ర కలిగిన టీయూడబ్ల్యూజే--ఐజేయూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎప్పటికప్పుడు కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు బస్సు పాస్ సౌకర్యం కల్పించడంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ పాత్ర మరువలేనిదన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత, హక్కుల పరిరక్షణకు సంఘం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నియమనిబంధనలకు లోబడి సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఐజేయూ జాతీయ సమావేశంలో సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ సంఘంలో ప్రతి జర్నలిస్టుకు గౌరవం దక్కుతుందన్నారు. జర్నలిస్టుల గౌరవం, భద్రత, హక్కుల విషయంలో అవసరమైనప్పుడు అందరూ సంఘటితంగా గొంతెత్తాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ పటాన్‌చెరు జర్నలిస్టుల సమిష్టి కృషితోనే తాను అంచెలంచెలుగా జిల్లా స్థాయికి ఎదిగానని అన్నారు. ఇక్కడి జర్నలిస్టులకు తాను రుణపడి ఉంటానని, సభా వేదిక ద్వారా పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. సంఘం బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. టీయూడబ్ల్యూజే--ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి చెన్న బసవేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆసీఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా జాయింట్ సెక్రటరీ భూపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్, ఈసీ సభ్యులు మజీద్, శ్రీనివాస్, ఫొటోగ్రాఫర్ జిల్లా అధ్యక్షుడు ఆరీఫ్, చిన్న, మధ్య తరహా పేపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్ధిఖ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు అసెంబ్లీ టీయూడబ్ల్యూజే--ఐజేయూ నూతన కార్యవర్గం అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే--ఐజేయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పత్తి నర్సింహా, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి ఎన్నికయ్యారు. సలహాదారులు: కాశీపతి, సులేమాన్, రామారావుఉపాధ్యక్షులు: విఠల్, నగేష్, శివకుమార్, జెమిని రాజు, రమేష్, జీవరత్నం జాయింట్ సెక్రటరీలు: వేణు, ప్రభాకర్, శ్రీనివాస్, కోటేష్, శివాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు: ఆంజనేయులు, గాండ్ల మహేష్, వివేక్, రాజు కోశాధికారి: శ్రీనివాస్ రెడ్డి ఈసీ సభ్యులు: శ్రీనివాస్, శంకర్, శేఖర్, మహేందర్ గౌడ్, సిద్దు, శ్రీనివాస్ మామా, రాజశేఖర్, ప్రదీప్ రెడ్డి, విజయ్, నాయుడు. నూతన కార్యవర్గానికి రాష్ట్ర, జిల్లా నాయకులు, తోటి జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# చెరువులో అనాథ మృతదేహం

- పోలీసుల చొరవతో అంత్యక్రియలు




**మన ప్రజావాణి చౌడేపల్లి, ఆగస్టు 11:** చౌడేపల్లి మండలంలోని చిట్రెడ్డిపల్లి చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. కొంతకాలంగా మండల కేంద్రంలోని దుకాణాల వద్ద భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్న వ్యక్తిగా స్థానికులు గుర్తించారు. దాహం తీర్చుకునేందుకు లేదా కాలకృత్యాలు తీర్చుకునేందుకు చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెంది ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. చౌడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న చెరువులో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడికి సంబంధించిన కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో అనాథ మృతదేహంగా మారింది. అధికారుల కోసం ఎదురుచూపులు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు సంబంధిత పంచాయతీ అధికారుల కోసం ఎదురుచూసినా వారు అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. దీంతో పోలీసులు చొరవ తీసుకుని మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించారు. పోలీసుల మానవత్వంపై ప్రశంసలు ఎవరూ పట్టించుకోని అనాథ మృతదేహానికి పోలీసులు మానవత్వంతో స్పందించి అంత్యక్రియలు నిర్వహించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. విధి నిర్వహణతో పాటు మానవతా దృక్పథంతో వ్యవహరించిన పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు.

# హైడ్రాకే మస్కా కొట్టి రాత్రికి రాత్రే బోర్డులు మార్చేసి



**హైదరాబాద్ :** భూ కబ్జాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా నే కొందరు కబ్జాదారులు బురిడీ కొట్టిస్తున్నారు. ప్రజా ఫిర్యాదుల మేరకు ప్రజోపయోగ స్థలాల సంరక్షణకు చర్యలు చేపడుతుంటే రాత్రికి రాత్రే బోర్డులను తొలగిస్తూ కబ్జాలు కొనసాగిస్తు న్నారు. బోడుప్పల్ సర్కిల్ చెంగిచర్లలోని వివిధ కాలనీల్లో ఇటీవల ఈ తరహా ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. రూ.15 కోట్ల స్థలం కొట్టేసేందుకు స్కెచ్ : చెంగిచర్ల జయప్రద కాలనీలో రూ.15 కోట్ల విలువ చేసే 4400 చదరపు గజాలను లే-అవుట్‌లో భాగంగా పార్కు, పాఠశాల, ఆసుపత్రి, దేవాలయం, వాణిజ్య అవసరాల కోసం ఖాళీగా వదిలేశారు. ప్రజోపయోగ స్థలాలు కబ్జాల పాలవుతున్నాయ ని కాలనీవాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హైడ్రా యంత్రాంగం వాటి సంరక్షణకు సూచికలను ఏర్పాటు చేసింది. కాగా హైడ్రా ఏర్పాటు చేసిన కంచెను కబ్జాదారులు తొలగించారు. ఆ ప్రాంతంలో నిర్మాణాలకు తెరలేపారు. దీనిపై హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అదే కాలనీకి చెందిన ఇద్దరిపై కేసు నమోదయింది. చిన్నక్రాంతి కాలనీలోనూ : చిన్నక్రాంతి కాలనీలోనూ ఇదే తరహా ఘటన చోటు చేసుకుంది. వాణిజ్య స్థలాలను కాపాడేందుకు హైడ్రా సూచిక బోర్డు ఏర్పాటు చేసింది. అయితే వాటిని తొలగించి మరీ నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవా సులు గగ్గోలు పెడుతున్నారు. సర్వే నంబరు 114, 118, 120, 121లోని 1800 చదరపు గజాల చుట్టూ కబ్జాదారులు వాలిపోతున్నారు. సుద్దకుంట వద్ద : బోడుప్పల్ సుద్దకుంట ప్రాం తంలో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోనూ 1000 చదరపు గజాలకు చుట్టూ ప్రహరీ నిర్మాణం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. వారిపై కఠిన చర్యలు తప్పవు: ప్రభుత్వ భూములు, కాలనీల్లో ప్రజోపయోగ స్థలాలను కబ్జా చేస్తే ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదని హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణకు గురైన పార్కు స్థలానికి హైడ్రా రక్ష : హైదరాబాద్ మహా నగరంలో ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న హైడ్రాకు నగరంలో ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది. హైడ్రా మద్దతుగా నగరంలో పలుచోట్ల ర్యాలీలు చేపడుతున్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ హైడ్రాకు, కమిషనర్ రంగనాథ్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. తమ ప్రాంతంలో గతంలో ఆక్రమణకు గురైన పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించినట్లు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రూ.కోట్ల విలువైన భూమిని కాపాడినందుకు రంగనాథ్‌కు కృతజ్ఞతలు చెబుతున్నారు. హైడ్రాకమిషనర్‌కు మద్దతుగా పెద్దఎత్తున నినాదాలు : హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సంఘీభావంగా మస్కి చెరువు పరిరక్షణ కోసం ఇటీవల స్థానికులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చారు. సాయి గౌతమ్ కాలనీ నుంచి మొదలైన ఆ ర్యాలీ మీదుగా మస్కి చెరువు వరకు ఉత్సాహంగా సాగింది. ఖులీ కుతుబ్‌షా కాలనీ, పెంటయ్య కాలనీలతో పాటు పరిసర ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్ల వాసులు, పర్యావరణప్రేమికులు ఆర్యాలీలో పాల్గొన్నారు. 'సేవ్ అండ్ డెవలప్ మస్కి లేక్' అంటూ ప్లకార్డులు పట్టుకుని హైడ్రాకమిషనర్‌కు మద్దతుగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. మన ప్రాంతం, మన పర్యావరణం, భవిష్యత్ తరాల కోసం చెరువులను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా వెండి పట్టివేత




**హైదరాబాద్:** శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా వెండి నాణేలు పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. ఢిల్లీ వెళ్లేందుకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి లగేజీలో సుమారు 7 కిలోల వెండి నాణేలను సీఐఎస్ఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ వెండి నాణేలకు సంబంధించిన బిల్లులు, రసీదులు లేకపోవడంతో ఆ ప్రయాణికుడిని తమ అదుపులోకి తీసుకున్న అధికారులు.. వాటి గురించి విచారణ చేస్తున్నారుఎయిర్‌పోర్టు చెకింగ్ పాయింట్ వద్ద ప్రయాణికులు, వారి లగేజీని సీఐఎస్ఎఫ్ సిబ్బంది తనిఖీ చేస్తుండగా భారీగా ఈ వెండి నాణేలు బయటపడ్డాయి. వాటిపై అనుమానం రావడంతో సిబ్బంది ప్రయాణికుడి బ్యాగ్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో భారీ మొత్తంలో వెండి నాణేలు ఉన్నట్లు గుర్తించారు. వాటి బరువు సుమారు 7 కిలోలుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ వెండి నాణేలు కొనుగోలు చేసినట్లు బిల్లులు గానీ, రసీదులు గానీ లేదా ఇతర ఆధారాలను ఆ ప్రయాణికుడు అధికారులకు చూపించలేకపోయినట్లు తెలుస్తోంది. దీంతో సీఐఎస్ఎఫ్ అధికారులు ఆ నాణేలు ఎక్కడి నుంచి వచ్చాయి. వాటిని ఢిల్లీకి ఎందుకు తరలిస్తున్నారు.. వాటి కొనుగోలుకు సంబంధించిన పత్రాలు ఎందుకు లేవు అనే అంశాలపై ఆరా తీస్తున్నారు.

# అమీన్పూర్‌లో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

- రత్నాల పవన్ కిట్టు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ
- ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఐలాపూర్ మాణిక్ యాదవ్





**అమీన్పూర్, ఆగస్టు 11 (ప్రజావాణి):** అమీన్పూర్ డివిజన్ పరిధిలో రత్నాల పవన్ కిట్టు ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు. డప్పుల మోతలు, భక్తుల సందడితో పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వారు ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను అందరూ కలిసికట్టుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రత్నాల పవన్ కిట్టు, నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జలాశయాలకు తగ్గిన వరద ప్రవాహాలు ఇక ఎగువ రాష్ట్రాల్లో కురిసే వానలపైనే ఆశలు



**హైదరాబాద్ :** ఎగువన ఉన్న ఆలమట్టి, నారాయణపుర్ రిజర్వాయర్లు పూర్తి స్థాయి నీటి నిల్వలతో కళకళలాడుతున్నా, వచ్చే నీటిలో సగం కూడా దిగువకు వదలట్లేదు. ఈ నెలలో ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకలలో కురిసే వర్షాలపైనే తెలంగాణలోని ఆయకట్టు భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఆలమట్టిలోకి సోమవారం మధ్యాహ్నం 90 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉండగా, ఇందులో సగం కూడా నారాయణ పూర్ ప్రాజెక్టుకు వదలలేదు. 35 వేల క్యూసెక్కులతో జల విద్యుదుత్పత్తి : నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి 35 వేల క్యూసెక్కులు మాత్రమే దిగువకు వదులుతున్నారు. ఆలమట్టిలో 129.72 టీఎంసీలకు గానూ 124.9, నారాయణపూర్‌లో 37.64 టీఎంసీలకు గానూ 37.57 టీఎంసీల నీరు ఉంది. ఈ రెండింటిలో కలిపి ప్రస్తుతం కేవలం ఐదు టీఎంసీలకు లోపే ఖాళీ ఉంది. అయినా 90 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తే 35 వేల క్యూసెక్కులను మాత్రమే బయటకు వదిలారు. ప్రియదర్శిని జూరాలకు 35 వేల క్యూసెక్కులు వస్తే, దిగువకు జల విద్యుదుత్పత్తి ద్వారా 23 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మరో 5 వేల క్యూసెక్కుల నీటిని ఎత్తిపోతల పథకాలు, జూరాల కుడి, ఎడమ కాల్వల నుంచి మళ్లిస్తున్నారు. ప్రవాహం పెరిగితేనే పాజెక్టుల్లో కళ : శ్రీశైలం ప్రాజెక్టులో 215.8 టీఎంసీలకు గానూ 182.6 టీఎంసీల నిల్వ ఉంది. 23,445 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా, ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రం ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ 35,315 క్యూసెక్కులు కిందికి విడుదల చేస్తున్నారు. తుంగభద్రలో 105 టీఎంసీలకు గానూ 80 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 42,450 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ఈ సమయంలో అటు ఆలమట్టి, ఇటు తుంగభద్రలోకి ప్రవాహం పెరిగితేనే శ్రీశైలం నిండటంతో పాటు నాగార్జునసాగర్‌లో కూడా నీటి నిల్వలు పెరుగుతాయి. శ్రీరాసాగర్‌లోకి 16 వేల క్యూసెక్కులే : గోదావరిలో కూడా అన్ని రిజర్వాయర్లలోకి ప్రవాహాలు చాలా మేరకు తగ్గాయి. శ్రీరామసాగర్‌లోకి ప్రస్తుతం 16,417 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. ప్రస్తుతం 42 టీఎంసీలు ఉండగా, మరో 38.5 టీఎంసీలు వస్తే గానీ ఈ ఎస్సారెస్పీ నిండే అవకాసం లేదు. రిజర్వాయర్ నిండితేనే ఆయకట్టుకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. పూడిక కారణంగా ఎస్సారెస్పీ రిజర్వాయర్ సామర్థ్యం 80.5 టీఎంసీలకు పడిపోయింది. ఎగువన మహారాష్ట్రలోని జలవిద్యుత్తు కేంద్రం ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ జైక్వాడిలో నీటి నిల్వ పూర్తిస్థాయిలో ఉండటంతో వచ్చే 10 వేల క్యూసెక్కుల నీటిని మాత్రమే దిగువన ఉన్న శ్రీరామసాగర్? ప్రాజెక్టుకు వదులుతున్నారు. నిజాంసాగర్‌లోకి 4 వేలు, ఎల్లంపల్లిలోకి 5,800 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసులో నలుగురి అరెస్ట్




**హైదరాబాద్, ఆగస్టు11:** హైదర్ షాకోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసులో నలుగురిని అరెస్ట్ చేశామని నార్సింగి ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రమాదానికి కారణమైన కారు ఓనర్ శంషాబాద్‌కు చెందిన క్రాంతి గౌడ్‌గా గుర్తించినట్లు తెలిపారు. మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. హైదర్ షా కోటలోని తన అత్తగారింటికి బోనాల పండుగ సందర్భంగా అతడు వచ్చారని చెప్పారు. తన బావమరిది వికాస్ గౌడ్‌తో కలిసి పార్టీ చేసుకున్నారని అన్నారు. అనంతరం తెల్లవారుజామున టిఫిన్ చేద్దామని లంగర్ హౌస్ వైపు వారంతా కారులో అతి వేగంగా బయలుదేరారని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే రిటైర్డ్ ఆర్మీ జవాన్ రవీందర్‌తోపాటు బైక్‌ను కారుతో ఢీకొట్టారని తెలిపారు. అయితే రవీందర్ అక్కడికక్కడే మరణించగా.. బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు. ఈ కేసులో పట్టుబడిన నలుగురికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశామన్నారు. వీరంతా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయిందన్నారు. అలాగే వీరికి డ్రగ్స్ పరీక్షలు కూడా నిర్వహించగా.. నెగిటివ్ వచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన వీరిపై 204 పార్ట్ 4 ఐపీసీతోపాటు మోటార్ వెహికల్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయొద్దని ప్రజలకు నార్సింగ్ ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు. సోమవారంతెల్లవారు జామున హైదర్ షాకోట్ ఎస్ఎంపీ స్కూల్ సమీపంలో మహేంద్ర ఎస్‌యూవీ 350 కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన వెళ్తున్న పాదచారులపైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి రవీందర్ గాలిలోకి ఎగిరిపడి అక్కడికక్కడే మరణించారు. అనంతరం బైక్ మీదకు కారు వెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ తర్వాత కారులో వారంతా పరారీ అవుదామనుకున్నారు. కానీ కారు ముందుకు కదల్లేదు. దీంతో కారు వదిలి వారంతా అక్కడి నుంచి పరారైయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రవీంద్ర మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోని సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు.. నిందితులను అరెస్ట్ చేశారు. కారు రాంగ్ రూట్‌లో రావడంతోపాటు వారంతా మద్యం తాగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# ఖమ్మం రూరల్ ఓటర్లు 84,855

## -- సర్ తో 9,963 ఓట్లు గల్లంతు




**ఖమ్మం రూరల్, ఆగస్టు 11 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ అనంతరం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీతో కలిపి మొత్తం 84,855 మంది ఓటర్లు ఉన్నట్లుగా తేలింది. మంగళవారం ఉదయం 10 గంటల వరకు సంబంధిత ఎన్నికల అధికారుల గణాంకాల ప్రకారం ఈ వివరాలు తెలిసింది. పాలేరు నియోజక వర్గంలో సర్ ప్రక్రియకు సంబంధించి జిల్లాలోనే అగ్రస్థానంలో ఉంది. మొత్తం ఓటర్లలో 92.19 % ఓట్ల నమోదు పూర్తి అయింది. గతంలో ఉన్న ఖమ్మం రూరల్ మండల పరిధిలో మొత్తం ఓటర్లు 94,818 మంది ఓటర్లు ఉండగా ఓటర్ జాబితా సవరణ సర్ ప్రక్రియ అనంతరం 84,855 మంది ఓటర్లుగా నిర్ధారణ అయింది. ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంతో కలిపి మొత్తం పోలింగ్ స్టేషన్‌లో 101 గా ఉన్నాయి. సర్ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. తాజా గుణాంకాల ప్రకారం 9,963 ఓట్లు గల్లంతు అయ్యాయి. వీటిలో 2,057 మంది ఓటర్లు చనిపోయినట్లుగా నిర్ధారణ కాగా మరో 7,203 ఓట్లు తమ సొంత ప్రాంతాలకు పర్మినెంట్ షిఫ్ట్‌గా నమోదైనట్లు తెలుస్తుంది. మరికొందరు ఎనిమిరేషన్ ఫారాలను అధికారులకు ఇవ్వకపోవడంతో మొత్తంగా సుమారు 10 వేల ఓట్లు తొలగించబడ్డట్లు తెలుస్తుంది. పూర్తి ప్రక్రియ అనంతరం ఈ గణాంకాలలో స్వల్ప మార్పులు చోటుచేసుకునే అవకాశం కనబడుతుంది.

# పచ్చని అడవుల్లో సరికొత్త అధ్యాయం.. 50ఏళ్లలో తొలిసారి అక్కడ రెపరెపలాడిన త్రివర్ణం!





**ములుగు జిల్లా :** కర్రెగుట్టల్లో చరిత్రాత్మక అడుగు పడింది. ప్రకృతి అందాలకు ఆలవాలం.. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన కొండలు కలిగి న కర్రెగుట్టలపైకి చేరుకున్న రాష్ట్ర డీజీపీ జు ఆనంద్ ఈ గుట్టలకు ప్రశాంతత లభించి ందని పరవశించి పోయారు. నిత్యం రక్తం పారిన చోట.. తుపాకులు గర్జించిన బాటలో శాంతి కపోతాలను గాలిలోకి ఎగురవేసి ఇది చరిత్రలో నిలిచిపోయే రోజని ప్రకటించారు తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దు అడవుల్లో మావోయిస్టు కార్యకలాపాలకు ఒకప్పుడు కీలక స్థావరంగా, అత్యంత సున్నితమైన ప్రాంతంగా పేరొందిన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రెగుట్టల్లో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ పర్యటించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొట్ట మొదటిసారి ప్రభుత్వ అధికారుల బృందం అధికారికంగా కర్రెగుట్టలపైకి రావడం ఇదే తొలిసారి అని డీజీపీ పేర్కొన్నారు. కర్రెగుట్టల్లో డీజీపీ పర్యటన సాహస యాత్రల సాగింది. పర్వతారోహణంలో తెలంగాణలో ఎత్తైన కొండ డోలిగుట్ట.. 964 మీటర్ల ఎత్తులో ఉన్న డోలిగుట్ట కర్రెగుట్టలో ఒక భాగం. ఎత్తైన కొండలు.. మారుమూల ప్రాంతం కావడంతో గతంలో కర్రెగుట్టలు మావోయిస్టులకు సురక్షిత ప్రాంతంగా ఉండేవి. మావోయిస్టులు ఈ ప్రాంతాన్ని షెల్టర్ జోన్‌గా ఉపయోగించు కోవడంతో పాటు డెన్‌లను ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు సాగించే వారుగతంలో గ్రేహౌ ండ్స్, కోబ్రా, దళాలు కర్రెగుట్టల్లో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహించి తిరిగి వెళ్లేవి తప్ప ప్రభుత్వ అధికారుల బృందం గుట్టల పైకి రావడం ఇదే ప్రథమం అని డీజీపీ సీవీ ఆనంద్ గుర్తుచేశారు. అయితే గత రెండేళ్లలో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బలగాలు, కేంద్ర భద్రతా బలగాల సమన్వయంతో నిర్వహించిన ఖగార్ ఆపరేషన్లతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిందని ఆయన తెలిపారు. మావోయిస్టు నాయకత్వంలోని కీలక నేతలు, దళ సభ్యులు లొంగిపోవడం, కొందరు ఆపరేషన్లలో మృతి చెందడం, మరికొందరు ఆయుధాలు వదిలి ప్రభుత్వానికి లొంగిపోవ డంతో ఈ ప్రాంతంలో ప్రశాంత వాతావరణం ఏర్పడిందని డీజీపీ అన్నారు. కర్రెగుట్టల్లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొంది.. ఇంతకాలం భద్రతా కారణాలతో దూరంగా ఉన్న ప్రాంతంలో ఇప్పుడు అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి.. "కర్రెగుట్టలపైకి ములుగు జిల్లా కలెక్టర్ ఇతర అధికార బృందంతో కలిసి చేరుకున్న డిజిపి శాంతి కపోతాలు పావురాలను ఎగురవేశారు.. జాతీయ జెండాను ఆవిష్కరించి ఆనందంతో మురిసిపోయారు. అధికారులతో కలిసి జాతీయ జెండా ఎగురవేయడం ఎంతో గర్వంగా ఉందని. ఇది చరిత్రలో నిలిచిపోయే రోజని డీజీపీ తెలిపారు. కర్రెగుట్టల ప్రాంతానికి రాకపోకలు సులభతరం చేసేందుకు గత ఆరు నెలలుగా అధికారులు తీవ్రంగా శ్రమించారు. వెంకటాపురం మండలంలోని పామునూరు, మురుమూరు, జల్లా, డోలి, తడపాల వరకు సుమారు 33 కిలోమీటర్ల తెలంగాణ సరిహద్దులో వబీటీ రోడ్డు నిర్మించే దిశగా చర్యలు తీసుకుంటామని డీజీపీ వెల్లడించారు. రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ సేవలు కూడా సులభంగా చేరే అవకాశం ఉందన్నారు.

# బాలికలు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలి

- విద్యతోనే బాలికలకు ఉజ్వల భవిష్యత్
- కష్టాలను అధిగమి ంచి ఉన్నత శిఖరాలకు చేరాలి
- బేటీ బచావో--బేటీ పడావో" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత






**అనంత పురం బ్యూరో ఆగస్టు 11 మన ప్రజా వాణి** బాలికలు విద్యను ఆయుధంగా చేసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని, వాటిని సాధించే దిశగా పట్టుదలతో ముందుకు సాగాలని బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. పుట్టపర్తిలో మంగళవారం "బేటీ బచావో--బేటీ పడావో"లో భాగంగా నిర్వహించిన "బాలికే భవిష్యత్" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం బాలికలు, విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన భవిష్యత్తుకు సంబంధించి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పోరాడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిరుత్సాహపడకూడదని బాలికలకు సూచించారు. నేడు దేశంలో మహిళలు అత్యున్నత స్థానాల్లో కొనసాగుతున్నారని తెలిపారు. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మహిళగా ఉండటం, దేశ ఆర్థిక శాఖకు మహిళ అయిన నిర్మలా సీతారామన్ నాయకత్వం వహించడం మహిళల సామర్థ్యానికి నిదర్శనమన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లతో పాటు మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. బాలికలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని మంత్రి సవిత పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించుకోవాలని మంత్రి సూచించారు. సెల్‌ఫోన్‌ను అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, ఎక్కువ సమయం సోషల్ మీడియాలో గడపకుండా చదువు, నైపుణ్యాభివృద్ధి, క్రీడలపై దృష్టి సారించాలని తెలిపారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే అది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఎన్నో కష్టాలు పడుతున్నారని, వారి కష్టాన్ని విద్యార్థులు గుర్తించుకోవాలని మంత్రి సూచించారు. తల్లిదండ్రులు, గురువుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. బాలికల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి విద్య, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బాలికలు, చిన్నారులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లికి వందనం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మంత్రి సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. సత్యసాయి జిల్లాలో "షైనింగ్ స్టార్స్" కార్యక్రమంలో కూడా బాలికలు పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు.. బాలికల విద్య, భద్రత, సాధికారత, భవిష్యత్తు లక్ష్యాలపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, , ఎస్టీ కమిషన్ సభ్యులు సోంలా నాయక్, సైకియాట్రిస్ట్ సుధీర్ చంద్ర, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత మాలతీ ,నగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గౌతు శివాజీ, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషలను మర్యాద పూర్వకంగా కలుసుకున్న సినీ నటుడు సుమన్ ..



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ప్రఖ్యాత సినిమా నటుడు సుమన్ బాబు సీనియర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గౌతు శివాజీ అలాగే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ను మర్యాద పూర్వకంగా మంగళ వారం కలిసారు. సీనియర్ నటుడు సుమన్ రావడము తో ఇక్కడ రాజకీయ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది. కూటమి సర్కారు అధికారము లోకి వచ్చి రెండేళ్ల దాటక ప్రముఖ సినీ నటుడు సుమన్ పలాస రావడము ఇదే మొదటి సారి అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గతములో సుమన్ తెలుగు దేశము లో కోసము ప్రచారము చేశారని సమాచారము .సినిమా నటుడు సుమన్ వచ్చిన కార్యక్రమంలో ఎపిటిపి సి చైర్మన్ వజ్జ బాబురావు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్, బీసీ సెల్ స్టేట్ నేత లొడగల కామేశ్వరర రావు, తదితరులు పాల్గొన్నారు..

# మాజీ సీఎం వైయస్ జగన్ ను కలిసిన దాసరి వాసంతి సాహిత్య





**అనంత పురం బ్యూరో ఆగస్టు 11 మన ప్రజా వాణి** మాజీ సీఎం వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో దాసరి వాసంతి సాహిత్య కుటుంబ సభ్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా వాసంతి సాహిత్య, బండి శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులను వైయస్ జగన్మోహన్ రెడ్డి కాసేపు మాట్లాడారు. అనంతపురం జిల్లాలో రాజకీయ పరిస్థితులు ఎలాగ ఉన్నాయని ఆరా తీశారు. వైసిపి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని వారికి ఆయన సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి విజయ డంక మోగాలని సూచించారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేయాలని తెలిపారు.

# లోకేశ్ అంటే జగన్ కు భయం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- మెగా డీఎస్సీలో అక్రమాలు అంటూ గొడ్డలి పార్టీ డ్రామాలు
- రుజువులు ఉంటే అసెంబ్లీకి రావాలి
- జగన్ వి చిల్లర రాజకీయాలు
- ప్రజలు అసహ్యించుకుంటున్నారు
- బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం : మంత్రి సవిత





**అనంతపురం బ్యూరో 11 మన ప్రజా వాణి** జగన్ కు మంత్రి నారా లోకేశ్ అంటే భయం... అందుకే, ఎప్పుడో ఏడాది కిందట జరిగిన మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు... నీ దగ్గర ఆధారాలు ఉంటే చర్చకు రా అని మంత్రి లోకేశ్ సవాల్ చేసినా జగన్ భయపడి రావడం లేదు... మళ్లీ మరోసారి సవాల్ చేస్తున్నా... మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని రుజువులు ఉంటే... అసెంబ్లీకి రా చర్చిద్దాం... మంత్రి నారా లోకేశ్ పేరు ఎత్తే అర్హత కూడా జగన్ కు, వైసీపీ నేతలకు లేదు... గొడ్డలి పార్టీ చిల్లర రాజకీయాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు...'అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. అనంతపురం జిల్లా గుంతకల్లులో రూ.18 కోట్లతో నిర్మించిన మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో కలిసి మంత్రి సవిత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తగా పది ఎంజేపీ గురుకుల పాఠశాలలను ప్రారంభించినట్లు తెలిపారు. రాయలసీమలో 5, ఉత్తరాంధ్రలో 5 ఎంజేపీ గురుకులాలను ప్రారంభించామన్నారు. వాటిలో గుంతకల్లులో అధికంగా ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకుని ఇక్కడ ఎంజేపీ గురుకుల పాఠశాలను ప్రారంభించామన్నారు.

**బీసీల విద్యను గాలికొదిలేసిన జగన్**

అయిదేళ్ల వైసీపీ పాలనలో బీసీల విద్యను జగన్ గాలి కొదిలేశారని మంత్రి సవిత మండిపడ్డారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన ఎంజేపీ గురుకులాల భవనాలు 70 నుంచి 80 శాతం పూర్తయినా జగన్ పట్టించుకోలేదన్నారు. చివరికి పులివెందులలోని ఎంజేపీ గురుకులానికి సైతం నిధులు మంజూరు చేయలేదన్నారు. తరవాత వచ్చిన కూటమి ప్రభుత్వం అర్థాంతరం నిలిచిపోయిన ఎంజేపీలకు నిధులు మంజూరు చేసి, ఆయా భవనాలను పూర్తి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా గుంతకల్లులో రూ.18 కోట్లతో నిర్మించిన విశాలమైన భవనాలను నిర్మించి, బీసీ బిడ్డలకు అంకితం చేశామని మంత్రి సవిత తెలిపారు.

**లోకేశ్ పేరెత్తే అర్హత జగన్ కు లేదు**

సీఎం చంద్రబాబునాయుడుకు డీఎస్సీలు నిర్వహిచడం కొత్త కాదని మంత్రి సవిత తెలిపారు. లక్షలాది టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత ఆయన సొంతమన్నారు. అయిదేళ్ల పాటు జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను, వారి తల్లిదండ్రులను ఊసూరు మనిపించారని జగన్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనివల్ల నిరుద్యోగులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారన్నారు. 2025 మెగా డీఎస్సీని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ దిగ్విజయంగా నిర్వహించారన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఏడాది కిందట జరిగిన మెగా డీఎస్సీలో ఇప్పుడు అక్రమాలు జరిగాయంటూ జగన్, గొడ్డలి పార్టీ డ్రామాలు ఆడుతోందన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అంటే జగన్ కు భయమని, అందుకే ఆయన రాజీనామా చేయాలంటూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ దేనికి రాజీనామా చేయాలి... తల్లికివందనం నిధులు అందజేసినందుకా... సంస్కరణలు తీసుకొచ్చి విద్యా శాఖను గాడిలో పెట్టినందుకా.. సన్నబియ్యంతో విద్యార్థుల కడపునింపుతున్నందుకా...16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసినందుకా..? అని నిలదీశారు. ఆధారాలు ఉంటే చర్చకు రావాలని మంత్రి లోకేశ్ సవాల్ చేసినా జగన్ భయపడి రావడం లేదన్నారు. మరోసారి సవాల్ చేస్తున్నామని, మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని రుజువులు ఉంటే... అసెంబ్లీలో చర్చకు రావాలని అన్నారు. మంత్రి నారా లోకేశ్ పేరు ఎత్తే అర్హత కూడా జగన్ కు, వైసీపీ నేతలకు లేదని మంత్రి సవిత అన్నారు.

## వత్సవాయి విఆర్వో కుక్కల సురేష్‌ను పరామర్శించిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన ప్రతినిధి వేల్పుల రవికుమార్





**వత్సవాయి ఆగస్టు 11 మన ప్రజావాణి** వత్సవాయి గ్రామానికి చెందిన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (విఆర్వో) కుక్కల సురేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన ప్రతినిధి వేల్పుల రవికుమార్ మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. సురేష్ ఆరోగ్య పరిస్థితిని పరామర్శించిన రవికుమార్ , ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు ధైర్యం చెబుతూ,పార్టీ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వేల్పుల రవికుమార్ తో పాటు జగ్గయ్యపేట మాజీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, మారెళ్ళ సూరారెడ్డి, ఎస్టీ సెల్ నాయకుడు బద్ధూ నాయక్, బెజవాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల శ్రీధర్, మాజీ నాలుగో వార్డు మెంబర్ రాయల పుల్లయ్య, కొలికపోగు సందీప్, రాయల ప్రశాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలాస సెగ్మెట్ లో రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసము ఐక్యమంగా పనిచేయాలి

- స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి సర్కారు దే పై చేయిగా నిలవాలి ..
- అబివృద్ధి ఫలాలను పై ఇంటింట ప్రచారము చేయాలి.
- తెలుగు దేశ పార్టీ నేత పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష







**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ లో రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధించి పలాస నియోజకవర్గం లో గెలుపే లక్ష్యంగా రాజకీయ వ్యూహాలు మొదలయ్యాయి. ఈ మేరకు పలాస ఎమ్మెల్యే శిరీష తన దైన రాజకీయ వ్యూహాలు తో ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా మంగళ వారం నాడు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తన కార్యాలయ ము లో ముఖ్య నేతలు తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత మున్సిపాలిటీ లో ఎన్నికలు జరిగేందుకు ఎన్నికల సంఘం ఆదేశాలు వచ్చాయి. పలాస మున్సిపాలిటీ లో కూటమి సర్కారు అధికారము లో వచ్చేందుకు వీలుగా తెలుగుదేశం కూటమి సర్కారు భాగస్వాములు కలిసి పని చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమన్వయంతో సన్నద్ధం కావాలని పలాస శాసనసభ్యులు శ్రీమతి గౌతు శిరీష పిలుపునిచ్చారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ క్యాడర్‌తో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణుల సన్నద్ధత, క్షేత్రస్థాయిలో సమన్వయం, ప్రజలతో మరింత మమేకమై పనిచేయాల్సిన అంశాలపై ఎమ్మెల్యే,నాయకులు, చర్చించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో, సమన్వయంతో పనిచేస్తూ కూటమి ప్రభుత్వ పాలన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని గౌతు శిరీష అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఓపెన్ విద్యా విధానం నమోదు శాతం జిల్లాలో మొదటి స్థానంలో నిలుపుదాం.

- జిల్లా సమన్వయకర్త మరియు అసిస్టెంట్ కమిషనర్ డా. వి జయప్రకాష్ నాయుడు విన్నపం.



**బైరెడ్డిపల్లి ఆగస్టు 12 ప్రజావాణి:** బైరెడ్డిపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏపీ ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ మరియు అసిస్టెంట్ కమిషనర్ జయప్రకాష్ నాయుడు ఓపెన్ స్కూల్ 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ కోర్సులపైన అవగాహన కలగజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని ఓపెన్ స్కూల్ వాటి నియమ నిబంధనలు మరియు ప్రవేశాలకు సంబంధించి మండల స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉద్యోగులను భాగస్వామ్యం చేస్తూ అడ్మిషన్ల నమోదు శాతం జిల్లా మొదటి దశలో ఉండాలని విస్తృతంగా ఆయన పర్యటిస్తూ ఓపెన్ విద్యా విధానాన్ని నివృత్తి చేస్తూ పలు శాఖలతో కలిసి అవగాహన కలిజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేటు అధ్యయన కేంద్రాలు నడుస్తున్నాయని అడ్మిషన్ పొందువారు ఓపెన్ అధ్యయన కేంద్రాలను సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ విద్యా విధానంలో, బడి మానేసిన వారు, తిరిగే విద్యను కొనసాగించుటకు, పై ఉద్యోగాలకు వెళ్ళుటకు, ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నదని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడింది?



**విశాఖపట్నం, ఆగస్టు 11:** జార్ఖండ్‌లో గ్రూప్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు. జీజీవీ, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ పరీక్షలో లీక్ తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అన్నారు. జార్ఖండ్‌లో ఈ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ తెలిపారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట్ చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్ రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌పై చర్చించడానికి సిద్ధం ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందు రావాలన్నారు. వైసీపీ దిక్కుతోచని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. డీఎస్సీ పూర్తి పారదర్శకంగా జరిగిందని.. ఏం చేయాలో తెలియక కావాలని వైసీపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. క్రీడా కోటాలో ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందన్నారు. వైసీపీ చేస్తున్న నిరస ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని తెలిపారు.

## బ్యాంకాక్‌లో చిక్కుకున్న తెలుగు విద్యార్థులు – సురక్షితంగా తీసుకురావడానికి మంత్రి లోకేశ్ కృషి

: ఉద్యోగాల పేరిట మోసపోయి బ్యాంకాక్‌లో చిక్కుకున్న తెలుగు విద్యార్థులను క్షేమంగా స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. మంత్రి లోకేశ్ ఆదేశాలతో ఏపీ భవన్ అధికారులు విద్యార్థులతో సమన్వయం చేసుకుంటున్నారు. థాయ్‌లాండ్‌లో ఇబ్బంది పడుతున్న విద్యార్థులతో ఏపీ భవన్ అధికారులు మాట్లాడారు. ఈ సమాచారాన్ని థాయ్‌లాండ్‌లోని భారత రాయబారికి పంపారు. విద్యార్థులను వెనక్కి పంపేలా : స్థానిక కరెన్సీ లేక ఇబ్బంది పడుతున్నారని భారత రాయబారికి ఏపీ భవన్ కమిషనర్ తెలిపారు. తక్ ఇమ్మిగ్రేషన్ అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన అన్ని డాక్యుమెంట్స్ ఏపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు సురక్షితంగా స్వదేశానికి చేరేలా సహకారం అందించాలని తగిన భద్రత



కల్పించాలని కోరారు. వీలైనంత త్వరగా విద్యార్థులను వెనక్కి పంపేలా చర్యలు చేపట్టాలని ఏపీ భవన్ కమిషనర్ కోరారు. మంచి భవిష్యత్తు కోసం : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు యువకులు మంచి భవిష్యత్తు కోసం ఉద్యోగాల వేటలో పడ్డారు. ఇదే అదనుగా భావించిన కొందరు కేటుగాళ్లు వారికి వల వేశారు. థాయ్‌లాండ్‌లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికారు. వారి మాటలు నిజమేనని నమ్మిన యువకులు బ్యాంకాక్ వెళ్లారు. తీరా అక్కడికి వెళ్లాక అసలు వాస్తవం తెలుసుకున్నారు. ఏజెంట్లు చెప్పిందంతా అబద్ధమని, తాము మోసపోయామని గ్రహించారు. యువకుల పరిస్థితి దారుణంగా : బ్యాంకాక్‌లో చిక్కుకుపోయిన యువకుల పరిస్థితి దారుణంగా మారింది. అక్కడి ఏజెంట్లు వారిని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. బ్యాంకాక్ నుంచి వారిని అక్రమంగా మయన్మార్ దేశానికి తరలించేందుకు కుట్ర పన్నారు. ఈ విషయం తెలుసుకున్న యువకు లు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఏ క్షణాన తమకు ఎలాంటి ముప్పు వాటిల్లుతుం దోనని ప్రాణ భయంతో గడుపుతున్నారు. ఉద్యోగం పేరుతో మోసం : ఆపదలో ఉన్న యువకులు తమను తాము రక్షించుకునేందుకు సోషల్ మీడియాను ఆశ్రయించారు. బ్యాంకాక్‌లో తాము పడుతున్న కష్టాలను, నరకాన్ని వివరిస్తూ ఓ వీడియోను రూపొందిం చారు. ఉద్యోగం పేరుతో తమను మోసం చేశారని అందులో ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా తమను రక్షించి, స్వదేశానికి సురక్షితంగా తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి కన్నీటిపర్యంతమవుతూ విజ్ఞప్తి చేశారు. యువకులకు లోకేశ్ అభయం : బాధితుల వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ దృష్టికి వచ్చింది. ఆయన వెంటనే బాధితుల ఆర్తనాదాలపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. బ్యాంకాక్‌లో చిక్కుకున్న యువకులకు అభయం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉందన్న భరోసాను కల్పించారు.

## ఏపీ ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు సమీక్ష.. అధికారులకు కీలక సూచనలు

**అమరావతి, ఆగస్టు 11:** ఏపీ స్థూల దేశీయోత్పత్తి, నెలవారీ ఆర్థిక నివేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలకు సంబంధించిన ఆర్థిక నివేదికను ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి అందజేశారు. ఎల్‌నినో సంక్షోభంలోనూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సానుకూల వృద్ధిని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాష్ట్రం 10.7 శాతం వృద్ధిరేటు నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 13.5 శాతం, పారిశ్రామిక రంగంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ ఎగుమతుల్లో రూ.16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి రికార్డైనట్లు వెల్లడించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కారణంగా 21 శాతం వృద్ధితో జీఎస్టీ పన్ను




వసూళ్లు రూ.13,282 కోట్లకు చేరిందన్నారు. రూ.2.88 లక్షల కోట్ల భారీ, మెగా ప్రాజెక్టుల గ్రౌండింగ్, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులతో 73.6 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ఈ సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 51.8 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. 2023–24లో రియల్ జీఎస్డీపీ 6.5 శాతంగా ఉంటే 2025–26 ఏడాదికి 9.9 శాతానికి పెరిగినట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా అందుబాటులో ఉన్న వనరుల నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. అలాగే, సామాన్య ప్రజలపై అదనపు ధరల భారం పడకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ వృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఎల్‌నినో సంక్షోభం నేపథ్యంలో నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా ప్రణాళికల విడుదల ద్వారా లక్ష్య సాధన సులువవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిపై కేసు నమోదు

**నెల్లూరు, ఆగస్టు 11:** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విక్రమ్‌తోపాటు మరో 13 మంది వైసీపీ నేతలపైనా కేసులు నమోదయ్యాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఏడాది ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో అవకతవకలు జరిగాయంటూ, వీటిపై సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నేతలతో కలిసి విక్రమ్‌రెడ్డి గత నాలుగు రోజులుగా



ఆత్మకూరులో రిలే నిరాహార దీక్షలు చేశారు. మున్సిపల్ బస్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించేందుకు యత్నించారు. అయితే ర్యాలీకి ముందస్తు అనుమతి లేదంటూ జేఆర్‌పేట వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో వైసీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ర్యాలీకి సంబంధించి అనుమతి లేదంటూ విక్రమ్ రెడ్డితో పాటు 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## శ్రీకాళహస్తి హత్య కేసును ఛేదించిన పోలీసులు.. నలుగురి అరెస్ట్



**తిరుపతి, ఆగస్టు 11:** శ్రీకాళహస్తిలో సంచలనంగా మారిన హత్య కేసును తిరుపతి జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి అంతర్రాష్ట్ర నేరచరిత్ర కలిగిన నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఆగస్టు 2న రాత్రి 7:30 గంటల సమయంలో శ్రీకాళహస్తి పీఆర్ గేట్ ప్రాంతంలో స్వర్ణముఖి నది కట్టపై శివ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. టెక్నికల్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. వారిని అరెస్ట్ చేసి.. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడుకు చెందిన ముగ్గురు, పుత్తూరుకు చెందిన ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై తమిళనాడు రాష్ట్రంలో గతంలో పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చెన్నైకి చెందిన థొప్పై గణేశన్ గ్యాంగ్(ఠష్ట్రశీజూజూఖఱ +ఖఅవయఖఅ +ఖఅస్త్ర)తో నిందితులకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. హత్యకు ఉపయోగించిన బైక్, రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.

## వైసీపీ పట్ల భవిష్యత్‌లో జాగ్రతగా ఉండకపోతే.. తీవ్ర ఇబ్బందులు: మంత్రి అచ్చెన్న

**భీమవరం, ఆగస్టు 11:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి 'అక్వా రంగం' మానస పుత్రిక అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం పాలకొల్లులో అక్వా సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి, మన రాష్ట్రం పేరు చెబితే అందరూ అసహ్యించుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని వివరించారు. ప్రస్తుతం మన రాష్ట్రం వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇవ్వని హామీలను కూడా అమలు



చేస్తుందని చెప్పారు. 2019లో ఆవేశానికి లోనై ఓ దొంగను, ఓ దోపిడీదారుడిని, ఓ గొడ్డలి పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. గొడ్డలి పార్టీకి స్వేచ్ఛ ఇస్తే.. రాజ్యాంగాన్ని గౌరవించి అధికారం ఇస్తే సర్వ నాశనం చేశాడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇటువంటి పార్టీ పట్ల భవిష్యత్‌లో జాగ్రతగా ఉండకపోతే.. తీవ్ర ఇబ్బందులు పడతామని ప్రజలను ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు హెచ్చరించారు. అక్వా రంగాన్ని నాశనం చేసిన వ్యక్తి, పరామంగొడ్డలి పార్టీకి స్వేచ్ఛ ఇస్తే.. రాజ్యాంగాన్నిస్ఠ పేరుతో రైతుల దగ్గరకు వస్తే, ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా? అని ప్రజలను ఆయన సూటిగా ప్రశ్నించారు. జగన్ హయాంలో అక్వా ఫీడ్‌కు అవసరమైన వస్తువుల ధరలు పెరగక పోయినా.. వాటి ధరలు ఆరు సార్లు పెంచారని చెప్పారు. త్వరలో ఫిష్ మీల్, ఫిష్ ఆయిల్ ధరలను 50 శాతం తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అదే జరిగితే అక్వా ఫీడ్ ధరలు తగ్గుతాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## ఆగని వైఎస్సార్సీపీ శ్రేణుల అరాచకం – మహిళా ఏఎస్ఐను తోసుకుంటూ ముందుకు

**శ్రీకాకుళం జిల్లా :** వైఎస్సార్సీపీ శ్రేణులు రెచ్చిపోతున్నారు. అనుమతులు లేకుండా ర్యాలీలు చేయడమే కాకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. అంతటితో ఆగకుండా అడ్డుకుంటున్న పోలీసులపై విరుచుకుపడుతున్నారు. ఇటీవల వైఎస్ జగన్ శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా నడిరోడ్డు మీద మహిళా ఎస్సైపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. అది మరవకముందే తాజాగా చిత్తూరు జిల్లాలో మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ చేపట్టిన ర్యాలీలోనూ మహిళా ఏఎస్?ఐపై దాడికి పాల్పడ్డారు. చిత్తూరు జిల్లా పూతలపట్టులో మహిళా ఏఎస్ఐ జ్యోతిపై వైఎస్సార్సీపీ నేతలు దౌర్జన్యానికి దిగారు. మెగా డీఎస్సీ నిరసన ర్యాలీకి గుంపులు గుంపులుగా రావద్దని శాంతియుతంగా ఆందోళనలు చేయాలని ఆమె కోరుతుండగానే వైఎస్సార్సీపీ నాయకులు మహిళ అని కూడా చూడకుండా తోసేసి ముందుకెళ్లారు. పోలీసుల విధులకు ఆటకం : ఆమె కింద పడడంతో తలకు గాయమైంది. పోలీసు సిబ్బంది ఆమెను గమనించి పైకి లేపారు. ఏఎస్?ఐ రోడ్డుపై పడ్డ సమయంలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ



ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సునీల్ కుమార్ కనీసం ఆమెను పక్కకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు చెప్పకోకుండా ముందుకు వెళ్లారు. ప్రస్తుతం ఏఎస్?ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసుల విధులకు ఆటకం కలిగించడం, గాయపడిన మహిళ ఏఎస్?ఐ ఫిర్యాదు మేరకు సునీల్ కుమార్‌తో సహా 24 మందిపై కేసు నమోదైంది. పోలీసులు చెప్పినా వినకుండా : నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ శ్రేణులు పూతలపట్టుకు భారీగా తరలివచ్చాయి. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు ముందుగానే చెప్పినా వినకుండా పెద్ద ఎత్తున కార్యకర్తలను సమీకరించారు. వాహనాల రాకపోకలకు విఘాతం కలిగించారు. వీరిని అడ్డుకోవడానికి పోలీసులు బారికేడ్లు ఉంచారు. ఈ క్రమంలోనే బారికేడ్ల వద్ద ఏఎస్సై జ్యోతి ఉన్నారు. బారికేడ్లు తొలగించుకుంటూ కొందరు, రోప్లను తీసేస్తూ మరికొందరు రావడంపై ఆమె అభ్యంతరం చెబుతున్న సమయంలోనే ఈ ఘటన జరిగింది. ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేసు నమోదు: ఇక నెల్లూరు జిల్లా మనుబోలులో వైఎస్సార్సీపీ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ సోమవారం వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డితో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదైనట్లు ఎస్ఐ మహ్మద్ హనీఫ్ తెలిపారు. ముందస్తు ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా ర్యాలీ చేపట్టారన్న ఆరోపణలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## పోలీసుల వైఫల్యంపై సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తా

**కర్నూలు జిల్లా:** కర్నూలు జిల్లాలో వైఎస్సార్సీపీ నాయకులు రౌడీషీటర్లతో కలిసి తమ పార్టీ కార్యకర్తలను హత్య చేస్తున్నా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మంత్రి టీజీ భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం కార్యకర్త ఇంతియాజ్‌ను పథకం ప్రకారం హత్య చేసినా ఎస్పీ తేలిగ్గా తీసుకున్నారని మండిప డ్డారు. జిల్లాలో దారి తప్పుతున్న శాంతి భద్ర తలపై రెండ్రోజుల్లో సీఎం చంద్రబాబును కలిసి ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. మరోవైపు ఇంతియాజ్‌ను అత్యంత దారుణంగా చంపిన విజువల్స్ తాజాగా వెలుగులోకి వచ్చాయి. కర్నూలులో పాతబస్తీకి చెందిన టీడీపీ కార్యకర్త ఇంతియాజ్‌ను వైఎస్సార్సీపీ గూండాలు, రౌడీషీటర్లు పక్కా పథకం ప్రకారం హత్య చేశారని మంత్రి టీజీ భరత్ ఆరోపించారు. వారం రోజుల ముందే వైఎస్సార్సీపీ రౌడీలు సోషల్ మీడియాలో ఇంతియాజ్ ఫొటో పెట్టి రిప్ అని రాశారంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. టీడీపీ కార్యకర్త



హత్యకేసులో ఏ1గా ఉన్న ఉస్తాద్ మహబూబ్ ఖాన్ అనే వ్యక్తి జైలు నుంచి బయటికి వచ్చేటపుడే మళ్లీ జైలుకు వస్తానని చెప్పాడనే సమాచారం తనకు ఉందని పోలీసులు ఈ విషయాన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదని ప్రశ్నించారు. హంద్రీనదిలో వైఎస్సార్సీపీ ఆక్రమణలపై తరచూ ప్రశ్నిస్తున్నందునే ఇంతియాజ్‌ను పథకం ప్రకారం హత్య చేశారని తెలిపారు. దీనిపై ఎస్పీకి ఫోన్ చేసినా తేలిగ్గా మాట్లాడరని మంత్రి అన్నారు.

బుధవారం, ఆగస్టు 12, 2026 | దిన పత్రిక ప్రజావాణి తెలుగు డైలీ



# జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించాలి

## టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్

రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో జరిగే తొలి మ్యాచ్‌లో ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించాలని టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సూచించాడు. ధ్రువ్ జురెల్ కంటే కూడా సర్ఫరాజ్ ఖాన్‌కు స్పిన్ బౌలింగ్‌ను అలవోకగా ఆడుతాడని అభిప్రాయపడ్డాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా శ్రీలంక పర్యటన వెళ్లిన సంగతి తెలిసిందే. శనివారం(ఆగస్ట్ 15) గాలే వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే శ్రీలంకకు చేరి వామప్ మ్యాచ్ ఆడిన టీమిండియా ఈ సిరీస్ కోసం అన్ని విధాల సిద్ధమైంది. తొలి టెస్ట్ నేపథ్యంలో తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన కైఫ్.. తన తుది జట్టు అంచనాను వెల్లడించాడు. ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. 'సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ధ్రువ్ జురెల్‌కు తుది జట్టులో అవకాశం కల్పిస్తారేమో. అతను నిలకడగా రాణించనప్పటికీ.. జట్టులో భాగమని భావిస్తే మాత్రం సర్ఫరాజ్ ఖాన్‌కు నిరాశే ఎదురవుతుంది. అతను అవకాశం కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. కానీ నా అభిప్రాయం ప్రకారం ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌ను ఆడించాలి. ఎందుకంటే.. ధ్రువ్ జురెల్ కంటే సర్ఫరాజ్ ఖాన్ స్పిన్ బాగా ఆడుతాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో పిచ్ కండిషన్స్ అర్థమయ్యే కొద్దీ సర్ఫరాజ్ ఖాన్ రకరకాల షాట్స్ ఆడుతూ తనదైన శైలిలో బ్యాటింగ్‌ను కొనసాగించగలడు. ముఖ్యంగా ఉపఖండపు పిచ్‌ల్లో ఆట నాలుగో లేదా ఐదో రోజు వచ్చేసరికి పరిస్థితులు పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా మారిపోతాయి. ఇలాంటి కండిషన్స్‌లో బ్యాటింగ్ చేయడం కష్టంగా మారుతుంది. అప్పుడు సర్ఫరాజ్ ఖాన్ జట్టుకు బాగా ఉపయోగపడగలడు. అతను స్వీప్, రివర్స్ స్వీప్, ఎక్స్‌ట్రా కవర్స్, బ్యాక్‌ఫుట్ ఇలా ఏ షాటైనా స్పిన్ బౌలింగ్‌లో ఆడగలడు. మరోవైపు



జురెల్ ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. వామప్ మ్యాచ్‌లోనూ అతను రెండు ఇన్నింగ్స్‌ల్లో 18 పరుగులు మాత్రమే చేశాడు.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. తన జట్టులో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్‌లను ఓపెనర్‌గా ఎంపిక చేసిన కైఫ్.. దేవదత్ పడిక్కల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్‌లతో పాటు సర్ఫరాజ్ ఖాన్, రవీంద్ర జడేజాలను మిడిలార్డర్ బ్యాటర్లుగా ఎంచుకున్నాడు. మానవ్ సుతార్, సారాన్ష్ జైన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుందని, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ స్పెషలిస్ట్ బౌలర్లుగా బరిలోకి దిగుతాడని అంచనా వేసాడు.

# కోహ్లీపై మాజీ ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ జట్టులో ఉంటే ఆటగాళ్లందరికీ పునకాలేనని చెప్పాడు. సహచర ఆటగాళ్లపై కోహ్లీ ప్రభావం తీవ్రంగా ఉంటుందని చెప్పాడు. అతని కారణంగా చుట్టూ ఉన్న ఆటగాళ్లు కూడా మైదానంలో మరింత ఎఫెర్ట్ పెడుతారని తెలిపాడు. బ్యాటింగ్‌లోనే కాకుండా ఫీల్డింగ్‌లోనూ కోహ్లీ తోపేనని చెప్పాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి టీ దిలీప్ ఇటీవలే తప్పుకున్న సంగతి తెలిసిందే. విరాట్ కోహ్లీ సారథ్యంలోనే 2021లో ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన టీ దిలీప్ ఐదేళ్లు సేవలందించాడు. ఇంగ్లండ్ టూర్ అనంతరం అతని కాంట్రాక్ట్‌ను పొడిగించేందుకు బీసీసీఐ నిరాకరించింది. దాంతో టీ దిలీప్‌కు ఉద్వాసన తప్పలేదు. తాజాగా జియోస్టార్ షోలో మాట్లాడిన టీ దిలీప్.. కోహ్లీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మ్యాచ్ ఆడుతున్నా.. ట్రైనింగ్ సెషన్స్‌లో పాల్గొన్నా ఒకే ఇంటెంట్ చూపిస్తాడని తెలిపాడు. ట్రైనింగ్ సెషన్స్‌లో కూడా డైవ్ చేస్తూ బంతులను అడ్డుకుంటాడని దిలీప్ వెల్లడించాడు. 'విరాట్ కోహ్లీ.. ఇంటెన్సిటీ విషయంలో ఏ మాత్రం రాజీపడడు. పవర్‌ప్లేలో అతని ఆట తీరును మీరు చూసే ఉంటారు. బ్యాటర్‌గా అతను ఎలా ఉంటాడో.. కవర్ లేదా షార్ట్ మిడ్ వికెట్‌లో అతను ఫీల్డింగ్ చేసే తీరు కూడా అద్భుతంగా ఉంటుంది. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనూ విరాట్ కోహ్లీ చాలా చురుకుగా డైవ్స్ చేస్తూ ఫీల్డింగ్ చేశాడు. తన ఆటతీరుతో ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకొస్తాడు. కెరీర్ చివరి దశలో ఉన్నా కూడా డెత్ ఓవర్లలో మైదానం చుట్టూ పరుగెడుతాడు. సర్కిల్ బయటకు ఫీల్డింగ్ విస్తరించినప్పుడు పరుగెత్తే తొలి ఆటగాడు అతనే. జట్టు కోసం అతను చూపించే ఇంటెంట్ అమోఘం. మైదానంలో అతని ప్రవర్తన నన్ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. బంతి దగ్గరగా ఉన్నప్పుడే కాకుండా దూరంగా ఉన్నప్పుడు కూడా రియాక్ట్ అవుతుంటాడు. బంతి ఎప్పుడూ తన చేతుల్లోనే ఉండాలని కోరుకుంటాడు. విరాట్ కోహ్లీ ఆట తీరు.. ప్రాక్టీస్ సెషన్స్, మ్యాచ్‌ల్లోనూ ఒకేలా ఉంటుంది. అతనితో కలిసి ఆడుతున్నప్పుడు ఇతర ఆటగాళ్లు కూడా ప్రభావితమవుతారు. మైదానంలో మరింత ఎఫెర్ట్ పెట్టే ప్రయత్నం చేస్తారు. జట్టులో విరాట్ కోహ్లీ తీసుకువ్చే ప్రభావం అలాంటిది.'అని దిలీప్ కొనియాడాడు.





# పంత్‌కు అండగా మహమ్మద్ కైఫ్

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అండగా నిలిచాడు. ప్రస్తుతం రిషభ్ పంత్ గడ్డు కాలం ఎదుర్కొంటున్నాడని, భారత టీ20, వన్డే జట్లలో చోటు కోల్పోయాడని తెలిపాడు. కానీ టెస్ట్‌ల్లో రిషభ్ పంత్‌కు తిరుగులేదని, శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో పంత్ రాణిస్తాడని కైఫ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. రెండేళ్ల క్రితం భారత్ తరఫున చివరి అంతర్జాతీయ వైట్ బాల్ మ్యాచ్ ఆడిన రిషభ్ పంత్.. వరుసగా రెండు ఐపీఎల్ సీజన్లలో దారుణంగా విఫలమయ్యాడు. రూ.27 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్ ట్యాగ్ రిషభ్ పంత్‌పై అనవసర ఒత్తిడిని తీసుకొచ్చింది. రిషభ్ పంత్ వైఫల్యంతో లక్నో సూపర్ జెయింట్స్ రెండు సీజన్లలో పేలవ ప్రదర్శన కనబర్చింది. దాంతో ఆ జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి రిషభ్ పంత్ తప్పుకున్నాడు. వైట్ బాల్ క్రికెట్‌లో విఫలమైనా రెడ్ బాల్ క్రికెట్‌లో పర్వాలేదనిపించాడు. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు రిషభ్ పంత్ గురించి మాట్లాడిన కైఫ్.. ఇప్పటికీ సుదీర్ఘ ఫార్మాట్‌లో అతను గొప్ప ఆటగాడేనని అభిప్రాయపడ్డాడు. అయితే తనపై నిరంతరం ప్రతికూల వార్తలు వస్తుండటం వల్ల 28 ఏళ్ల రిషభ్ పంత్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడని తెలిపాడు. అతనికి జట్టు మద్దతుగా నిలవాలని కోరాడు.'రిషభ్ పంత్‌ను ఇతర ఫార్మాట్లకు పరిగణనలోకి తీసుకోవడం లేదు. అతను వన్డేలు ఆడి చాలా రోజులు అయ్యింది. టీ20ల్లో అతని పేరును కూడా పరిశీలించడం లేదు. ఐపీఎల్‌లో కూడా అతను గడ్డు కాలం ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం అతని గాశారం ఏ మాత్రం బాలేదు. కానీ టెస్ట్ క్రికెట్‌లో నేను అతన్ని కొంచెం భిన్నంగా చూస్తాను. టెస్ట్ మ్యాచ్‌ల్లో అతను ఏం చేయగలడో పరిగణనలోకి తీసుకొని మద్దతు ఇస్తాను. భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయమైన విజయాలు అందించిన పంత్.. అప్‌కమింగ్ రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ఎలా రాణిస్తాడో చూడాలనుకుంటున్నా. అతనిపై చాలా ఒత్తిడి ఉందని తెలుసు. మీడియాలో అతని పేరును సాకూలంగా ప్రస్తావించడం లేదు. అతని గురించి ప్రతికూల చర్చలే జరుగుతున్నాయి. అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డ్ సాధించిన విషయాన్ని పక్కన పెడితే.. అతని జట్టు దారుణంగా విఫలమై పాయింట్ల పట్టికలో వెనుకంజలో నిలిచింది. దాంతో జనాలు పంత్ గురించి ప్రతికూల చర్చలు చేశారు. కానీ టెస్ట్ క్రికెట్‌లో అతను ఎప్పటికీ గొప్ప ఆటగాడే.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. భారత్ తరఫున ఇప్పటి వరకు 50 టెస్ట్‌లు ఆడిన రిషభ్ పంత్ 43.37 సగటుతో 3557 పరుగులు చేశాడు. ఇందులో 19 హాఫ్ సెంచరీలతో పాటు 8 శతకాలు ఉన్నాయి.

# బంగాల్ క్రికెటర్ అభిషేక్ పోరెల్ అరెస్ట్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న బంగాల్ క్రికెటర్ అభిషేక్ పోరెల్‌ను కోల్‌కతా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఓ వైద్య విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన అత్యాచారం, బెదిరింపులు, దాడి తదితర ఆరోపణల కేసులో అభిషేక్ పోరెల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుగ్లీ జిల్లా పరిధిలో నమోదైన ఆ కేసులో అభిషేక్ పోరెల్‌ను అరెస్ట్ చేయాలని ఇటీవల కలకత్తా హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో పోలీసులు చర్యలు చేపట్టారు. అయితే హుగ్లీ రూరల్ ఎస్పీ కున్వర్ భూషణ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, దమ్‌దమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎమామి సిటీలో అభిషేక్ పోరెల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరిచారు. ఆ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటకకు చెందిన ఓ వైద్య విద్యార్థిని గత జూన్‌లో హుగ్లీలోని మోగ్రా పోలీస్ స్టేషన్‌లో అభిషేక్ పోరెల్‌పై ఫిర్యాదు చేసింది. తనకు, అభిషేక్ పోరెల్‌కు సుమారు మూడు సంవత్సరాలుగా సంబంధం ఉందని ఆమె పేర్కొంది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఆరోపించింది. ఇద్దరం కలిసి విదేశాలకు కూడా వెళ్లినట్లు ఫిర్యాదులో తెలిపింది. అయితే గత ఏడాది నుంచి తమ మధ్య విభేదాలు మొదలయ్యాయని ఆమె పేర్కొంది. ఆ తర్వాత పోరెల్ తనకు దూరంగా



ఉండటం ప్రారంభించాడని ఆరోపించింది. పెళ్లి చేసుకుంటానని గతంలో చెప్పినప్పటికీ ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవడానికి నిరాకరిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. అభిషేక్ పోరెల్ తనపై దాడి చేశాడని, బెదిరింపులకు పాల్పడ్డాడని వైద్య విద్యార్థిని ఆరోపించింది. అంతేకాకుండా తనను కొంతకాలం నిర్బంధించి, ఆహారం కూడా ఇవ్వకుండా ఒంటరిగా ఉంచాడని ఫిర్యాదులో పేర్కొంది. ఆ కారణంగా తాను శారీరకంగా బలహీనపడటంతో పాటు సరిగ్గా నడవలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపింది. తనకు గాయాలు కావడంతో అత్యవసరంగా వైద్య చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని ఆమె ఆరోపించింది. ప్రయాణానికి సంబంధించిన ఏర్పాట్లు ఉన్నప్పటికీ గాయాల కారణంగా వైద్య సహాయం పొందాల్సి వచ్చిందని ఫిర్యాదులో పేర్కొంది. వైద్య విద్యార్థిని ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే అభిషేక్ పోరెల్ ఆచూకీ కోసం ప్రయత్నించినప్పటికీ వెంటనే అతడిని అదుపులోకి తీసుకోలేకపోయారు. దీంతో బాధితురాలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. ఇటీవల కేసును పరిశీలించిన కలకత్తా హైకోర్టు, ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రికెటర్‌ను అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించింది. దీంతో పోలీసులు అభిషేక్ పోరెల్ కోసం గాలింపు చేపట్టారు. చివరకు దమ్‌దమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎమామి సిటీలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ కేసులో అత్యాచారం, క్రిమినల్ బెదిరింపులు, దాడి, నిర్బంధం తదితర ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోంది. తనపై వచ్చిన ఆరోపణలను అభిషేక్ పోరెల్ గతంలో ఖండించినట్లు సమాచారం.

# భువనేశ్వర్‌లో కాంటినెంటల్ టూర్

## ఈ నెల 22న 18 క్రీడాంశాల్లో పోటీలు

న్యూఢిల్లీ : భారత అథ్లెటిక్స్‌కు చిరునామాగా మారేందుకు భువనేశ్వర్ మరో అడుగు ముందుకేసింది. గత ఏడాది కళింగ స్టేడియంలో ఇండియన్ ఓపెన్ వరల్డ్ అథ్లెటిక్స్ బ్రాంజ్ లెవల్ టోర్నమెంట్ నిర్వహించగా.. తాజాగా వరల్డ్ అథ్లెటిక్స్ ఈ టోర్నమెంట్ స్థాయిని పెంచింది. దీంతో ఈ ఏడాది ఇక్కడ కాంటినెంటల్ సిల్వర్ లెవల్ టోర్నమెంట్ జరుగనుంది. స్థాయి పెరగటంతో ఇక్కడ పోటీపడిన అథ్లెట్లకు కేటగిరీ బీ పాయింట్లు దక్కనుండగా, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ప్రభావం చూపుతుంది. ఈ నెల 22న జరుగనున్న కాంటినెంటల్ సిల్వర్ లెవల్ టోర్నమెంట్‌లో 18 క్రీడాంశాలకు వరల్డ్ అథ్లెటిక్స్ అనుమతి ఇచ్చింది. పురుషుల విభాగంలో 100మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 5000మీటర్లు, 110మీటర్ల హార్డిల్స్, హై జంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్ త్రో ఉండనుండగా.. మహిళల విభాగంలో 100 మీటర్లు, 400 మీటర్లు, 1500 మీటర్లు, 5000మీటర్లు, 100 మీటర్ల హార్డిల్స్, హై జంప్, లాంగ్ జంప్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో ఉండనున్నాయి. గత ఏడాది బ్రాంజ్ లెవల్



టోర్నమెంట్లో ప్రైజ్‌మనీ రూ.25 లక్షలు కాగా.. తాజాగా సిల్వర్ లెవల్ టోర్నమెంట్‌కు ప్రైజ్‌మనీ రూ.75 లక్షలు ఇవ్వనున్నారు. 2028 ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌తో పాటు అదే ఏడాది ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌కు సైతం భువనేశ్వర్ వేదికగా నిలువనున్న సంగతి తెలిసిందే.

**బరిలో స్టార్ అథ్లెట్లు**

భువనేశ్వర్ కాంటినెంటల్ సిల్వర్ లెవల్ టోర్నమెంట్‌లో భారత అగ్రశ్రేణి అథ్లెట్లు పోటీపడనున్నారు. స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా డైమండ్ లీగ్‌లో ఆ నెల 21న పోటీపడనున్నాడు.

దీంతో అతడు ఈ ఈవెంట్‌లో పోటీపడటం లేదు. కామన్‌వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించిన మురళీ శ్రీశంకర్, యశ్ వీర్ సింగ్, గుల్వీర్ సింగ్, సీమా కలిరామా, సర్వేశ్‌లు ఇక్కడ పోటీపడనున్నారు. ప్రస్తుతం భారత అథ్లెటిక్స్ బృందం పోలాండ్‌లో శిక్షణ పొందుతుంది. అక్కడ్నుంచి నేరుగా భువనేశ్వర్‌కు చేరుకుని పోటీల్లో పాల్గొంటా రు.

బుధవారం ,
ఆగస్టు 12, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు దైలీ



# పళ్ల బురుసు సందేశాత్మక చిత్రం



'పళ్ళ బురుసు' లాంటి మంచి సందేశాత్మక చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు నిర్మాత సుప్రియ యార్లగడ్డ. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్, గోమతి రెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని ఉదయ్ చౌహాన్ తెరకెక్కించారు. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రియ మాట్లాడుతూ.. ఏఎన్నార్ ఉండిఉంటే మంచి చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ప్రశంసించేవారని అన్నారు. 'అందరూ ఎంతో ప్రేమించి తీసిన సినిమా 'పళ్ళ బురుసు'. దీన్ని చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. అదే సమయంలో కన్నీళ్లొచ్చాయి. మనసు బరువెక్కింది. ఇంత మంచి సినిమా చేసినందుకు చాలా తృప్తిగా అనిపించిందని నాగార్జున అన్నారు. . ఆయన అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై మరో నిర్మాత వివేక్ కృష్ణపాణితో కలిసి నిర్మించిన చిత్రమే 'పళ్ళ బురుసు'. అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్లు పూర్తి చేసుకుంది. నాన్న ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో చక్కటి సినిమాలు చేశాం. ఈ 50వ సంవత్సరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. అన్నపూర్ణ డిస్ట్రిబ్యూషన్‌ని విస్తరించాం. ఇక ఈ చిత్ర విషయానికొస్తే.. తల్లిదండ్రుల్ని మనం చూసుకున్న దానికన్నా అదృష్టం ఇంకేదీ ఉండదు. అది చాలా ముఖ్యం. అలా నా తల్లిదండ్రుల్ని నేను చూసుకున్నా. ఇప్పటికీ అమల కూడా వాళ్ల అమ్మానాన్నల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో శంభు తాతగా సుధాకర్ అద్భుతంగా చేశారు. తన కొడుకు పాత్రలో మురళీధర్ చక్కగా నటించారు. ఈ నెల 14న మా అమ్మ పుట్టినరోజు. అమ్మానాన్నల ఆశీస్సులు ఈ చిత్రంపై ఉంటాయని నా నమ్మకం అన్నారు. కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రమిది. అందరి మనసుల్ని హత్తుకుంటుంది' అన్నారు దర్శకుడు ఉదయ్. ఈ కార్యక్రమంలో సుప్రియ యార్లగడ్డ, మురళీధర్ గౌడ్, సుధాకర్, గోమతి, పవన్ సీహెచ్, ప్రసాద్, సురేశ్ గంగుల, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

----



# మోహన్ లాల్ కుమార్తె విస్మయ

## తుడక్కం మూవీతో అరంగేట్రం

మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.6.8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్‌లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ.2.55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ.6.63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# శబరిమలకు సంబంధం లేని ఇరుముడి

## దర్శకుడు శివ నిర్వాణ స్పష్టీకరణ




రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదని ఆయన పేర్కొన్నారు ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది

-------

# రుక్మిణీ వసంత్ మలయాళ ఎంట్రీ..



ఒక్క సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నారు అంటే అది హీరోకైనా, హీరోయిన్ కైనా వరుసగా అవకాశాలు వచ్చి పడతాయి. అందులో భాగంగానే మరీ ముఖ్యంగా ఈ మధ్యకాలంలో యంగ్ హీరోయిన్స్ తమ అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. అలాంటి వారిలో రుక్మిణి వసంత్ కూడా ఒకరు. సప్త సాగరాలు దాచేయెల్లో అనే సినిమాతో వెండితెరకు పరిచయమైన రుక్మిణీ వసంత్.. తెలుగులో తొలిసారి నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే చిత్రంతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. అయితే ఈ సినిమా పెద్దగా విజయాన్ని అందుకోలేదు. ఆ తర్వాత తమిళ్ లో శివ కార్తికేయన్ సరసన మదరాసి అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా సక్సెస్ కాలేదు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలో డైరెక్టర్ ఈమెకు ఇచ్చిన ఎలివేషన్ కారణంగా ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది రుక్మిణి వసంత్. సరైన క్యారెక్టర్ పడితే తనను తాను నిరూపించుకోవడానికి ఎప్పుడూ సిద్ధమే అని కాంతారా చాప్టర్ వన్ చిత్రంతో నిరూపించింది. ఇందులో కీలకపాత్ర పోషించిన రుక్మిణి వసంత్.. సినిమా మొత్తం సాఫ్ట్ క్యారెక్టర్ తో ఆకట్టుకొని.. క్లైమాక్స్లో ఒక్కసారిగా విలనిజం కనబరిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. పైగా కొన్ని కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టి నే డామినేట్ చేసింది అంటే.. తన నటనతో ఏ విధంగా మెప్పించిందో అర్థం చేసుకోవచ్చు.అలాంటి ఈమె ప్రస్తుతం ప్రముఖ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న డ్రాగన్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉండగా ఇప్పుడు మరో క్రేజీ ఆఫర్ లభించింది .ఈ విషయాన్ని తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకుంది. నివిన్ పౌలీ సరసన హీరోయిన్ గా ఛాన్స్ కొట్టేసి.. మాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యింది. అందులో భాగంగానే ఈమె ఆన్ సెట్ కి వెళ్లిన సందర్భంగా క్లాప్ బోర్డు పట్టుకొని ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. మొత్తానికి అయితే రుక్మిణి వసంత్ మాలీవుడ్ లోకి అడుగుపెట్టడంతో అభిమానులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే తాను ఎంతో కాలంగా అభిమానిస్తున్న మాలీవుడ్ సినీ పరిశ్రమలో అవకాశం లభించడంతో తనకు చాలా ప్రత్యేకంగా అనిపిస్తుంది అంటూ రుక్మిణి చెప్పుకొచ్చింది. ఆ ప్రపంచంలో ఒక చిన్న స్థానం సంపాదించడం తనకు ఒక ముఖ్యమైన తొలి అడుగు అని , ఈ ప్రాజెక్టులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలిపింది. ఈ సినిమాలో నివిన్ పౌలీ హీరోగా నటించడమే కాకుండా తన సొంత బ్యానర్ అయిన పౌలీ జూనియర్ పిక్చర్స్ బ్యానర్ పై మార్టిన్ ప్రాక్కాట్ ఫిలిమ్స్ తో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో మలయాళ నటుడు అజు వర్గీస్ కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో తమలయాల సూపర్ హిట్ కామెడీ మూవీ జయ జయ జయ జయ హే అనే చిత్రానికి సహా రచయితగా పనిచేసిన నషీద్ ఫామీ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు.




# టాక్సిక్ రన్‌టైమ్ పై ఆసక్తికర ప్రచారం

ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో



'టాక్సిక్ ఒకటి. యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'టాక్సిక్' రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. గీతూమోహన్ దాస్ తన కథపై నమ్మకంతోనే ఈ నిడివితో సెన్సార్‌కు పంపారని సమాచారం. ఈ సినిమాను ప్రైమ్ బిగ్ స్క్రీన్ ఫార్మాట్ అయిన ఐమాక్స్‌లో కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. కన్నడ ఇండస్ట్రీ నుంచి ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదలవుతోన్న రెండో సినిమా ఇది కాగా.. రెండు ఐమాక్స్ చిత్రాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) తన ఖాతాలో వేసుకున్న ఏకైక కన్నడ స్టార్‌గా యశ్ రికార్డు సృష్టించారు. త్వరలోనే దేశవ్యాప్తంగా ఐమాక్స్ బుకింగ్స్ కూడా ప్రారంభం కానున్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

---------------




# కలెక్షన్లలో కనకరాజు దూకుడు

మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com